

అమ్మ
రూ॥ 350/-
పేజీలు: 400
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★


భూ–గగనతల దాడుల్లో గాజా సిటీ ధ్వంసం

'న్యూయార్క్ టైమ్స్'పై ట్రంప్ పరువునష్టం దావా

02


సంపుటి 08, సంచిక: 287 | బుధవారం | 17-09-2025 | ఖమ్మం | Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar** | పేజీలు: 12+8 | వెల రూ. 5.00




నేడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట

## ముగింపు వారోత్సవాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

సిపిఐ ఆధ్వర్యంలో 77వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు వారోత్సవ వేడుకలను బుధవారం(నేడు) ఘనంగా నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముఖ్ధూంభవన్‌లో ఉదయం 10.30గంటలకు సిపిఐ జాతీయ నాయకులు జాతీయ పతాకంతో పాటు అరుణ పతాకాలను ఎగురవేస్తారన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు బంజారాహిల్స్ లోటస్‌పాండ్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ ఎం. కోదండరాం ప్రొఫెసర్ డాక్టర్ కే నాగేశ్వర్‌తో పాటు సిపిఐ అగ్ర నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధులను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు.

ఇంకా 2 లక్షల మెట్రిక్ టన్నుల

# యూరియా రాలే

- ఈనెలలోనే సరఫరా చేయండి
- రాష్ట్రంలో కొత్తగా 16 కృషి కేంద్రాలను ఏర్పాటు చేయండి
- కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహన్, అనుప్రియ పటేల్‌లకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి






ప్రజాపక్షం/హైదరాబాద్

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలో రెండవ రోజు బిజీ బిజీగా గడిపారు. మంత్రి తుమ్మల మంగళవారం కేంద్ర కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తోపాటు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి కొత్త కృషి విజ్ఞాన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని శాఖ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఖరీఫ్ సీజన్‌లో ప్రణాళిక ప్రకారం ఇప్పటీ వరకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా రాలేదని, దానిని ఈనెలలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అత్యధికంగా చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని, వీరికి అధునిక సాంకేతిక కూడిన వ్యవసాయ మద్దతు అవసరమని ఇందుకు కృషి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ భౌగోళిక విస్తీర్ణం112.08 లక్షల హెక్టార్లు కాగా, ఇందులో 49.64 శాతం భూమి సాగుభూమిగా ఉందని, రాష్ట్రంలో 70.60 లక్షల రైతులు 67.14 లక్షల హెక్టార్ల భూమిలో సాగు చేస్తుండగా, సగటు సాగు భూముల పరిమాణం కేవలం 0.89 హెక్టార్లు మాత్రమే అని మంత్రి వివరించారు. ప్రస్తుతం తెలంగాణలో తరువాయి 2లో


## జిఎస్‌టి సవరణతో ఏటా రూ.5వేల కోట్లు నష్టం

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆందోళన
- అయినా పేదలు, మధ్యతరగతి కుటుంబాల మేలుకోసం జిఎస్‌టి రేషనలైజేషన్ జరగాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది
- అడ్డదారులు తొక్కేవారి వల్ల రాష్ట్రాదాయానికి నష్టం చేకూరుతోందని వ్యాఖ్య
- వ్యాపారవర్గాలతో ముఖాముఖి



ప్రజాపక్షం/హైదరాబాద్

జిఎస్‌టి రేట్ల సవరణతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రూ 5వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోతుందని డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ పేద, మధ్యతరగతి రైతాంగ కుటుంబాల మేలు కోసం జిఎస్‌టి రేషనేలైజేషన్ జరగాలని సిఎం రేవంత్‌రెడ్డి, మొత్తం మంత్రివర్గం ఒక విధాన నిర్ణయం తీసుకుందన్నారు. ఐటిసి తరువాయి 2లో



రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గుండేటి రాహుల్, ఆయన కుటుంబసభ్యులు




అంధ విద్యార్థులకు వాయిద్య పరికరాలు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, విద్యార్థులు పాడిన పాటల సిడి ఆవిష్కరణ

03



## భారీగా అక్రమాస్తులు

ఎసిబికి చిక్కిన విద్యుత్‌శాఖ ఎడిఇ అంబేద్కర్ అరెస్టు, రిమాండ్

**హైదరాబాద్ :** అవినీతి నిరోధక శాఖ వలకు మంగళవారం భారీ తిమింగళం చిక్కింది. హైదరాబాద్‌లో విద్యుత్‌శాఖ ఎడిఇ అంబేద్కర్‌ను ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎసిబి అరెస్టు చేసింది. వైద్య పరీక్షల అనంతరం రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. శేరిలింగంపల్లిలో ఇళ్లు, గచ్చిబౌలిలో 5 అంతస్తుల భవనం, హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో 6 ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు, 2 కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లు, వ్యవసాయ భూములను గుర్తించారు. తెలంగాణ విద్యుత్ శాఖలో ఎడిఇ అంబేద్కర్ బంధువు సతీష్ నివాసంలో ఇంట్లో ఎసిబి అధికారులు రూ.2 కోట్ల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఎడిఇగా పనిచేస్తున్న అంబేద్కర్‌పై ఫిర్యాదులు రావడంతో ఎసిబి అధికారులు సోదాలు చేశారు. అంబేద్కర్ కొండాపూర్‌లోని మేఘన లేక్ వ్యూ అపార్ట్‌మెంట్‌లోని మూడో అంతస్తులో ఉంటున్నాడు. ఈయనపై అనేక అవినీతి ఆరోపణలున్నట్టు తరువాయి 2లో

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని

## హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరణ

- మతతత్వవాదులు చరిత్రను వక్రీకరిస్తున్నారు
- 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం - పునః సమీక్ష' పై జరిగిన సెమినార్‌లో పలువురు వక్తలు విమర్శ
- కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తూ హైజాక్ చేసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం




ప్రజాపక్షం/హైదరాబాద్

నిరంకుశ నిజాంకు, భూస్వామ్యదారులకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతతత్వవాదులు హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరించి చరిత్రను వక్రీకరిస్తున్నారని పలువురు వక్తలు విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీని అంతం చేయడమే లక్ష్యంగా నాటి కేంద్ర ప్రభుత్వం ఆర్మీని ప్రయోగిస్తే నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తూ హైజాక్ చేసే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహంవ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ లోని న్యూ సెమినార్ హాల్ లో సెప్టెంబర్ 17 వక్రీకరణ సందర్భంగా 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పునః సమీక్ష' అనే అంశంపై అఖిలభారత విద్యార్థి సమాఖ్య( ఎఐఎస్ఎఫ్) ఉస్మానియా విశ్వవిద్యాలయం సమితి ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్‌లో ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ప్రొఫెసర్ కందుకూరి రమేష్, వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, కాలమిస్ట్ డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, యాక్టివిస్ట్ అచ్యుత సునీత తదితరులు ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు ఉన్నంత కాలం తిరుగుబాటు ఆగదన్నారు. భూస్వామ్య రూపం మారిందని, సారం మాత్రం తరువాయి 12లో



వయనాడ్ బాధితులకు

## జనవరి నాటికి ఇళ్లు

అసెంబ్లీలో కేరళ సిఎం పినరయి విజయన్ ప్రకటన

**తిరువనంతపురం :** కేరళలోని వయనాడ్‌లో కొండచరియ బాధితుల కోసం టౌన్‌షిప్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, వచ్చే ఏడాది జనవరి నాటికి ఇళ్లను అప్పగించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ ఇప్పటికే మూడు దశల్లో పునరావాసంలో భాగంగా 402 మంది లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి ప్రచురించిందని ఆయన రాష్ట్ర అసెంబ్లీకి తెలిపారు. అందులో రానున్న టౌన్‌షిప్ వెలుపల నివసించడానికి ఎంచుకున్న 104 మందికి ఒక్కొక్కరికి రూ.15 లక్షలు లభించాయి. మొత్తం 295 మంది లబ్ధిదారులు టౌన్‌షిప్‌లో కొత్త ఇళ్లలోకి మారడానికి సమ్మతి లేఖలు ఇచ్చారని, అవసరమైన పరిశీలన తర్వాత అప్పీల్ దరఖాస్తుల ఆధారంగా మరో 49 మందిని పునరావాస జాబితాలో చేర్చామని విజయన్ తెలిపారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఎల్‌స్టన్ ఎస్టేట్‌లోని తరువాయి 12లో

మానవీయ కోణంలో

## ఆలోచించండి

- చిన్న సమస్యను సాకుగా చూపి జఠిలం చేయొద్దు
- పేదలకు భూ హక్కుల విషయంలో అధికారులకు మంత్రి పొంగులేటి సూచన
- గిరిజనులకు భూ హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వ్యాఖ్య
- నాగార్జున సాగర్ నియోజకవర్గం పరిధిలోని భూ సమస్యలపై సమీక్ష

ప్రజాపక్షం/హైదరాబాద్

దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపైన పేదలకు హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులకు సూచించారు. పేదలకు చెందిన భూ సమస్యలకు పరిష్కారాన్ని చూపాలన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పరిధిలోని భూ సమస్యలపైన హైదరాబాద్‌లోని డాక్టర్ బి. ఆర్,అంబేద్కర్ సచివాలయంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానారెడ్డి, నాగార్జున సాగర్ ఎంఎల్ఎ కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ ఎంఎల్ఎ బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40, 50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వివిధ తరువాయి 12లో




హిమాలయ రాష్ట్రాల్లో

# కుంభవృష్టి

ఉత్తరాఖండ్, హిమాచల్‌లో భారీ వర్షాలు

ఉత్తరాఖండ్‌లో ముగ్గురు మృతి, హిమాచల్‌లో ఐదుగురు గల్లంతు



**డెహ్రాడూన్/సిమ్లా/ముంబయి :** గత రెండు నెలలుగా వరుస ప్రకృతి వైపరీత్యాలతో హిమాలయ రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లు అతలాకుతలమవుతున్నాయి. తాజాగా సోమవారం రాత్రిపూట కురిసిన భారీ వర్షాలు మరోసారి ముంచెత్తాయి. హిమాచల్ ప్రదేశ్‌లో మంగళవారం కురిసిన వర్షాలకు భారీ కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు తరువాయి 2లో

## గాజాలో 'సామూహిక హత్యాకాండ'

- అంతర్జాతీయ నిబంధనల ఉల్లంఘన
- ఐక్యరాజ్యసమితి విచారణ కమిషన్ నివేదిక
- నివేదిక నిపుణులు హమాస్ తొత్తులు : కట్జ్ విమర్శ



**న్యూయార్క్:** గాజాలో ఇజ్రాయెల్ దారుణమారణకాండ సృష్టించిందని, పాలస్తినా ప్రజలకు నిలువనీడ లేకుండా, ఎక్కడా సురక్షిత ప్రదేశం లేకుండా చేసి 'సామూహిక హత్యాకాండ' కు నిర్వచించిన నిబంధనలన్నింటినీ అధిగమించిందని ఐక్యరాజ్యసమితి విచారణా కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదిక రూపొందించిన కమిషన్‌కు అధ్యక్షత వహించిన నవీ పిళ్ళై ఈ విషయం ప్రకటించారు. ఈ యుద్ధంలో 7.50 లక్షలమంది పాలస్తీనియన్లు ఇళ్ళు కోల్పోయి నిరాశ్రయులయ్యారనీ, ఆ ప్రాంతమంతా ఇజ్రాయెల్ వశమైందని చెప్పారు. వెస్ట్‌బ్యాంక్, జెరూసలెం, గాజాలలో దాడుల సందర్భంగా యావత్ పాలస్తినా జాతినీ నిర్మూలించాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుందని నవీ పిళ్ళై తన నివేదికలో స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ దేశ నాయకులు చేస్తున్న వివిధ రకాల ప్రకటనలు, వారి ప్రవర్తన, దాడుల తీరు తెన్నులే గాజాలో సామూహిక విధ్వంసకాండకు, అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనకు, మానవతా విధ్వంసానికి సజీవసాక్ష్యాలుగా విచారణా కమిషన్ తన నివేదికలో చూపించింది. నాజీ జర్మనీలో హిట్లర్ 60 లక్షలమంది యూదులను గ్యాస్ ఛాంబర్స్‌లోపెట్టి, తరువాయి 2లో

## పేదల పక్షాన అవిశ్రాంత పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే

జాతీయ స్థాయికి ఎదిగిన మహానాయకుడు సురవరం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

03


చలో చండీఘడ్




భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
25వ కాంగ్రెస్
21-25 సెప్టెంబర్, 2025
చండీఘడ్ (పంజాబ్)


20వ కాంగ్రెస్ – 6వ పేజీలో



# ప్రపంచం
WORLD NEWS

## ట్రంప్ ప్రపంచవ్యాప్త దుష్ప్రచారం : మదురో

**కారకస్:** కరేబియన్ ప్రాంతంలో డోనాల్డ్ ట్రంప్ సృష్టించిన వెనిజులా వ్యతిరేక దురాక్రమణ ఉద్రిక్తలు దాదాపు ఇరవై రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. మాదకద్రవ్యాలను ఎగుమతిచేసే దేశంగా వెనిజులాపై ముద్రవేసిన ట్రంప్ ఆ దేశం చుట్టుపక్కల అనేక యుద్ధనౌకలను, విమానాలను మోహరించారు. అంతర్జాతీయ జలాలలో రెండోసారి కూడా మరో పడవపై దాడిచేసి మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నామని, సముద్రమార్గంలో అమెరికాకు మాదక ద్రవ్యాలను రవాణాచేస్తున్న ముగ్గురు ఉగ్రవాదులను తమ సైన్యం హతమార్చిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈనెల రెండో తేదీన కూడా ఇదేవిధమైన పడవపై దాడిచేసి మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నామని ట్రంప్ ప్రకటించారు. అమెరికా తప్పుడు ప్రచారంతో వెనిజులా దురాక్రమణ చర్యలకు పాల్పడు తోందని ఆ దేశ అధ్యక్షుడు నికొలస్ మదురో విమర్శించారు. కొద్దిగొప్పో ఇప్పటివరకూ అమెరికాతో వెనిజులాకు ఉన్న కమ్యూనికేషన్స్ బంధం పూర్తిగా తెగిపోయిందని ఆయన ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా వెనిజులాకు వ్యతిరేకంగా ట్రంప్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

# భూ–గగనతల దాడుల్లో గాజా సిటీ దగ్ధం

### ఇజ్రాయెల్ రక్షణమంత్రి కట్జ్ ప్రకటన
### 52 మంది మృతి





**గాజా :** గడచిన పదిరోజులుగా గాజా సిటీలో పాలస్తీనా ప్రజలను ఖాళీచేసి వెళ్ళిపోవాలని హెచ్చరికలు చేస్తూ, పథకం ప్రకారం హై రైజ్ భవంతులను క్షిపణులతో కూల్చివేస్తున్న ఇజ్రాయెల్ సైనిక దళాలు మంగళవారం తాజాగా పూర్తిస్థాయిలో భూతల,గగనతల యుద్ధాన్ని విస్తరించడం ప్రారంభించింది. గాజాసిటీ మంటల్లో దగ్ధమైపోతోందని ఇజ్రాయెల్ సైనిక అధికార ప్రతినిధి అవిఛా అద్రాయీ, రక్షణమంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. బందీలను వెంటనే విడుదల చేయాలని, హమాస్ ఆయుధాలు వదిలిపెట్టాలని, లేకపోతే గాజాను సర్వనాశనం చేస్తామని రక్షణమంత్రి కట్జ్ హెచ్చరిక చేశారు. గాజాసిటీలో హమాస్ శాశ్వత ప్రాతిపదికపై సమకూర్చుకున్న మౌలిక సదుపాయాలను సంపూర్ణంగా ధ్వంసం చేయడం ప్రారంభించడంతో తెల్లవారు.జాము నుండే బాంబుమోతలు, వైమానిక దాడులతో గాజా సిటీ దద్దరిల్లిపోతోంది. ఉదయం నుండి జరిగిన దాడుల్లో 52 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఐడిఎఫ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. గాజా సిటీ నుండి ఇప్పటికే 3,00,000 మందికిపైగా పాలస్తీనియన్లు దక్షిణ ప్రాంతానికి, ఖాన్ యూనుస్‌లకు సామాన్లు సర్దుకుని వెళ్ళిపోయారు. గాజాసిటీలో ఐడిఎఫ్ హమాస్‌తో బాహాబాహీకి దిగింది. గాజాసిటీలో ఇంకా 48 మంది బందీలు హమాస్ వద్ద చెరలో ఉండగా, చివరకు 18 మంది మాత్రమే సజీవులుగా ఉండి ఉంటారని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో వారి ప్రాణాలను కూడా ఐడిఎఫ్ పణంగా పెట్టి యుద్ధాన్ని విస్తరించిందని బందీల బంధువులు, గల్లంతైనవారి కుటుంబాల ఐక్యవేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. గడచిన మూడునెలలుగా టెల్అవీవ్‌లో, జెరూసలెంలో ఇజ్రాయెల్ ప్రజలు, బాధిత కుటుంబాలు వేలాదిమంది నిత్యం పగలూ, రాత్రి అనే తేడాలేకుండా వీధుల్లోకి వచ్చి నెతన్యాహూకు తమ నిరసన తెలియజేస్తున్నప్పటికీ ఆ దేశాధినేత పట్టించుకోవడంలేదు. దీంతో నెతన్యాహూ ఒక్కడే బందీల విడుదలకు అతిపెద్ద ఆటంకంగా మారాడని ఇజ్రాయెల్ ప్రజలు బాహాటంగా వీధుల్లో నినాదాలు చేస్తున్న తరుణంలో ఐడిఎఫ్ భూ–గగనతల మార్గాల్లో గాజాసిటీలో వికటాల యుద్ధాన్ని విస్తరించింది. ఇప్పటికే 40 శాతం గాజా ఇజ్రాయెల్ ఆధీనంలోకి వచ్చింది. 2023 అక్టోబరు 7వ తేదీన ఇజ్రాయెల్‌లో జరుగుతున్న సంగీత ఉత్సవంపై హమాస్ ఉగ్రవాదులు సామూహికంగా దాడిచేసి విచక్షణారహితంగా కాల్పులు జరిపి 1200 మందిని బలి తీసుకున్నారు. మరో 250 మందిని బందీలుగా తీసుకుపోయారు. వీరిలో విడుదలైనవారు విడుదలకాగా మరికొంతమంది యుద్ధంలోనూ, నిర్బంధ సమయంలో ఆకలి,చిత్రహింసలకారణంగానూ మరణించగా ఇంకా 48 మంది బందీలు ఉండిపోయారు. వీరిలో కేవలం 18 మంది మాత్రమే సజీవులుగా ఉన్నారన్నది ప్రస్తుత అంచనా. 24 నెలల యుద్ధంలో 1,64,610 మంది గాయపడగా, ఆహార కేంద్రాలవద్ద సహాయం కోసం ఎదురుచూస్తున్న వారిలో మరో 20000 మందిపైగా పాలస్తీనియన్లు గడచిన మే నెల నుండి ఇప్పటివరకూ ఐడిఎఫ్ కాల్పుల్లో మరణించారు. 150 మంది బాలలు సహా వందలమంది ఆకలి దప్పులతో, అంటువ్యాధులతో మరణించారు.



## 17 కోట్ల మంది అమెరికన్ టిక్‌టాక్ యూజర్లు హ్యాపీ

### శుక్రవారం ట్రంప్–జిన్‌పింగ్ హలో..హలో

**వాషింగ్టన్ :** టిక్‌టాక్ వినియోగంపై ఏర్పడిన వాణిజ్య వివాదం పరిష్కరించుకోవడానికి అమెరికా–చైనా ప్రతినిధులమధ్య మాడ్రిడ్‌లో జరిగిన చర్చలు దాదాపు ఫలవంతమయ్యాయి. ఈ చర్చలను పూర్తిస్థాయిలో ఫలవంతం చేయడానికి రాబోయే శుక్రవారం(సెప్టెంబరు 19) అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మధ్య తుది విడత టెలిఫోన్ ద్వారా సంభాషణలు జరుగుతాయి. అమెరికాలో 170 మిలియన్లమంది టిక్‌టాక్ యూజర్లు (17 కోట్లమంది యూజర్లు) ఉన్నారు. ఈ ఒప్పందం నేపథ్యంలో అమెరికాలో ఉన్న టిక్‌టాక్ యూజర్లు అందరూ ఇప్పుడు ఎంతో సంతోషంతో ఉన్నారు. నిర్ణీత ప్రకారం టిక్‌టాక్‌ను అమెరికాలోని స్వదేశీ కంపెనీకి విక్రయించాలని లేదా దేశంలో టిక్‌టాక్‌ను నిషేధిస్తామని ట్రంప్ షరతు విధించారు. దీనిపై విధించిన నిషేధాన్ని ఇప్పటికే పలుసార్లు పొడిగిస్తూ వచ్చారు. టిక్‌టాక్‌పై నిషేధానికి విధించిన తుదిగడువు బుధవారం (సెప్టెంబరు 17వతేదీ)తో ముగియనున్న తరుణంలో రెండు రోజులు ముందుగా రెండు దేశాలమధ్య ఈ ఒప్పందం దాదాపు ఖరారైంది. టిక్‌టాక్ ద్వారా అమెరికాలో కోట్లమంది వినియోగదారుల సమాచారాన్ని చైనా తన స్వప్రయోజనాలకు దుర్వినియోగం చేస్తోందన్నది అమెరికా ఆరోపణ. గత ఏడాది ఏప్రిల్‌లో అమెరికా బైడెన్ ప్రభుత్వం ఒక తీర్మానం చేస్తూ, టిక్‌టాక్ యజమాని బైట్‌డాన్స్ తన కంపెనీని అమెరికాలో వేరే ప్రైవేటు పెట్టుబడిదారుడికి విక్రయించాలని, లేకపోతే నిషేధాన్ని ఎదుర్కోవాలని స్పష్టం చేసింది. దీనిని ఆ దేశ న్యాయస్థానం కూడా సమర్థించింది.

## ‘న్యూయార్క్ టైమ్స్’పై ట్రంప్ పరువునష్టం దావా



**వాషింగ్టన్ :** ‘న్యూయార్క్ టైమ్స్’ దినపత్రికపై 15 బిలియన్ డాలర్ల మేరకు పరువునష్టం దావా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మంగళవారం తెల్లారకముందే ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ఈ ప్రకటన చేశారు. ట్రంప్ తరచుగా బసచేసే మార్ ఎ లాగో నివాసం ఉన్న ఫ్లోరిడా కోర్టులో ఈ పరువునష్టం దావా వేస్తున్నారు. ‘‘మనదేశ చరిత్రలో ఉన్న అతి చెత్త పత్రిక, దిగజారుడు పత్రిక న్యూయార్క్ టైమ్స్’’ అని ఆయన పేర్కొన్నారు. రాడికల్ లెఫ్ట్ డెమోక్రటిక్ పార్టీకి న్యూయార్క్ టైమ్స్ ఒక సొంత బాకా పత్రికలా మారిందని విమర్శించారు. పత్రికపై దావా వేయడాన్ని ఎంతో గౌరవంగా తాను భావిస్తున్నానన్నారు.‘న్యూయార్క్ టైమ్స్ పత్రిక తన దృష్టిలో ఎప్పటికీ అక్రమ దుష్ప్రచారాలకు ఉపయోగపడే అతిపెద్ద సర్క్యులేషన్ ఉన్న పత్రికగా మిగిలిపోతుందని విమర్శించారు. దశాబ్దాల క్రితంనాటి అసత్య ప్రచార పద్ధతులనే తనలాంటి ప్రియమైన అధ్యక్షుడి విషయంలో కూడా అనుసరిస్తోందని, తనపైన, తన కుటుంబంపైన, తన వ్యాపారాలపైన, ‘‘మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) ఉద్యమంపైనా, మొత్తంగా మన దేశంమీద న్యూయార్క్ టైమ్స్ పత్రిక అసత్య ప్రచారాలు చేస్తోందని ట్రంప్ విమర్శించారు. తనపై స్వేచ్ఛగా బురద జల్లడానికి, తన ప్రతిష్ఠను దిగజార్చడానికి ఈ పత్రిక అవకాశం ఇస్తోందన్నారు.

## మలావీలో ఎన్నికలు.. 30న ఫలితాలు

**లినోంగ్వే:** ఆగ్నేయ ఆఫ్రికాలో జింబాబ్వే, టాంజానియా సరిహద్దుల్లోని దేశం మలావీలో మంగళవారం సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 2.16 కోట్లమంది జనాభాగల ఈ చిన్న దేశంలో 72 లక్షలమంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. కొత్త అధ్యక్షుణ్ణి, పార్లమెంటు సభ్యులను ఎన్నుకుంటారు. పోటీలో పదవి గెలుచుకోవాలంటే 50 శాతం ఓట్లు సంపాదించుకోవాలి. లేకపోతే ఎక్కువ ఓట్లు పొందిన మొదటి ఇద్దరు అభ్యర్థుల మధ్యా రన్నాఫ్ ఎన్నికలు రెండో విడత జరుగుతాయి.ఎన్నికల తుది ఫలితాలు సెప్టెంబరు 30వ తేదీన వెలువడతాయి. 299 పార్లమెంటు నియోజకవర్గాలు, మరో 509 కౌన్సిల్ నియోజకవర్గాలకు సభ్యులను ఎన్నుకుంటారు. పొగాకు, టీపొడెం వంటి వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే మలావీ దేశానికి భారీగా విదేశీ రుణభారంతోపాటు ఆర్థిక సంక్షోభం, ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణ సమస్యలున్నాయి. అధ్యక్ష పదవికి 17 మంది పోటీ పడుతుండగా, ప్రస్తుతం పదవిలో ఉన్న మలావీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు (ఎంసిపి) అధ్యక్షుడు లాజరస్ ఛెక్వేరా (70) రెండోసారి కూడా పదవిని నిలబెట్టుకుంటాననే విశ్వాసంతో ఉన్నారు. మరో వైపు ప్రతిపక్ష డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (డిపిపి) నాయకుడు పీటర్ ముథారికా (85) గట్టిపోటీ ఇస్తున్నారు.

## ఖతార్‌పై ఇజ్రాయెల్ మళ్ళీ దాడి చేయదు

### భరోసా ఇచ్చిన ట్రంప్

**వాషింగ్టన్:** దోహాపై ఇజ్రాయెల్ ఇక మరోసారి దాడి చేయదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భరోసా ఇచ్చారు. ఓవల్ ఆఫీసులో ట్రంప్ మంగళవారం పాత్రికేయులతో మాట్లాడారు. నెతన్యాహూ మీకు ఏదైనా హామీ ఇచ్చారా? అని పాత్రికేయులు ప్రశ్నించినప్పుడు, ఇజ్రాయెల్ మరోసారిఇ ఖతార్‌పై దాడి చేయదు అని మాత్రమే సమాధానం చెప్పారు. ఖతార్ తమకు చాలా గొప్ప మిత్రదేశమని, ఈ విషయం చాలామందికి తెలియదని అన్నారు. తమ ప్రియమిత్రదేశమైన ఖతార్‌తో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ట్రంప్ మూడురోజులక్రితం నెతన్యాహూకు హెచ్చరిక చేశారు. సోమవారం నాడు దోహాలో అరబ్‌దేశాల నాయకులు సమావేశమై ఇజ్రాయెల్‌తో సంబంధాలను సమీక్షించారు.

## భారీగా అక్రమాస్తులు
(మొదటి పేజీ తరువాయి)

ఎసిబి అధికారులు తెలిపారు. తమకు అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన ఎసిబి కేసు నమోదు చేసి సోదాలు చేపట్టింది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాల్లోని ఆయన బంధువులు, కుటుంబసభ్యులు, స్నేహితుల నివాసాల్లో మొత్తం 12 చోట్ల సోదాలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రధాన ప్రాంతాల్లో 6 ఇళ్లు, 3 ప్లాట్లు, గచ్చిబౌలిలో ఖరీదైన భవనం, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమి, 2 కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లు, హైదరాబాద్ శివారులో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం (ఫార్మ్‌హౌస్) గుర్తించినట్లు ఎసిబి డిఎస్‌పి ఆనంద్ మీడియాకు తెలిపారు. ఈ సోదాల్లో మరిన్ని ఆస్తులకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు. అయితే విద్యుత్ శాఖలో అవినీతి అధికారి వ్యవహారం బట్టబయలు కావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిసిన అనంతరం ఆయనను అరెస్టు చేసింది. కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించింది.

## 5వేల కోట్లు నష్టం
(మొదటి పేజీ తరువాయి)

(ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్) వాస్తవంగా వ్యాపారం చేసే వారికి ఉపయోగకరమని, అడ్డదారులు తొక్కే వారి వల్ల రాష్ట్ర ఆదాయానికి నష్టమన్నారు. నిబద్ధతతో స్వచ్ఛంగా వ్యాపారం చేసేవారు అడ్డదారులు తొక్కే వ్యాపారుల సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని వ్యాపారులను భట్టి విక్రమార్క కోరారు. జిఎస్‌టి రేట్ల సవరణ నేపథ్యంలో వ్యాపార వర్గాలతో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో మంగళవారం ‘ముఖాముఖి’ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆదాయాన్ని కోల్పోతుందని, ప్రజలకు ఆ ఫలాలు చేరాలంటే వ్యాపారులు భాగస్వాములు కావాలని సూచించారు. సామాన్యులు, మధ్యతరగతి ప్రజల ఎదుగుదల కోసం ప్రజా ప్రభుత్వం రూ. 5వేల కోట్ల ఆదాయం కోల్పోతున్నప్పటికీ జిఎస్‌టి రేట్ల సవరణ విధాన నిర్ణయంలో ప్రధాన భూమికను పోషించిందని గుర్తు చేశారు. జిఎస్‌టి కౌన్సిల్ సభ్యునిగా ప్రజల తరపున నిర్ణయాలు తీసుకోవడంలో తాను ప్రముఖ పాత్రను వహించానని అన్నారు. సవరించిన రేట్లతో పెద్ద సంఖ్యలో వస్తువులు తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తున్నాయని, ఆ ఫలాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం, వ్యాపారులపైన ఉందన్నారు. జిఎస్‌టిలో సులభమైన విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ఢిల్లీలో సుదీర్ఘ చర్చలు జరిగాయని, భేషజాలకు పోకుండా తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడతాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం, వ్యాపారులు కలిసి నడిస్తేనే ప్రగతి సాధ్యమన్నారు. పనుల విధానం సరళంగా, సక్రమంగా ఉండాలన్నారు. వ్యాపారులు మనసు కష్ట పెట్టుకోకుండా రేట్ల సవరణ ద్వారా తగ్గిన వస్తువుల ధరల వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని భట్టి కోరారు. జిఎస్‌టి రేట్ల సవరణతో వ్యవసాయ రంగానికి అవసరమైన పరికరాల ధరలు,ఆహార ఉత్పత్తుల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయని వివరించారు. సిమెంట్ పైన 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారని, ఫలితంగా సిమెంటు ధరలు తగ్గుతాయని, సిమెంటు ధరలు తగ్గడంతో నిర్మాణ రంగం భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, తగ్గుతున్న సిమెంటు ధరల వివరాలను దుకాణాల ముందు ప్రదర్శించాలని కోరారు. హైదరాబాద్ ఒక నగర రాజ్యాంగ మారుతుంది, రాష్ట్ర వ్యాప్తంగా అర్బనైజేషన్ పెరుగుతుందని, తద్వారా ఇన్‌ఫ్రా రంగం వ్యాపారాన్ని వ్యవస్థీకృతం చేసుకునేందుకు ఉపయోగపడుతుందని డిప్యూటీ సిఎం తెలిపారు.

**వ్యాపారుల సమస్యల చర్చకు ప్రభుత్వ ద్వారాలు తెరిచే ఉన్నాయి....**

వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులున్నా, చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, అందుకు రాష్ట్ర ప్రభుత్వ ద్వారాలు నిరంతరం తెరిచే ఉంటాయని భట్టి విక్రమార్క భరోసనిచ్చారు. సమస్యలను పరిష్కరించి రాష్ట్ర వ్యాప్తంగా సులభతరమైన వ్యాపారం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తామని తెలిపారు. జిఎస్‌టి రేట్ల రేషనలైజేషన్ తర్వాత, అంతకుముందు వివిధ వస్తువుల ధరలు ఏ విధంగా మార్పు జరిగిందో వ్యాపారులు తమ దుకాణాల ముందు సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా విధంగా ప్రదర్శించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వాణిజ్యపన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ, కమిషనర్ హరిత తదితరులు పాల్గొన్నారు. కాగా ముఖాముఖిలో బీమా, డెయిరీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు చెందిన వ్యాపారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## గాజాలో ‘సామూహిక హత్యాకాండ’
(మొదటి పేజీ తరువాయి)

ఊచకోత కోసి చంపాడు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత 1948లో ఐక్యరాజ్యసమితి మొదటిసారి హిట్లర్ ఊచకోతలను ప్రామాణికంగా తీసుకుని ‘సామూహిక హత్యాకాండ’ అనే పదానికి ఒక నిర్వచనం ఇచ్చి కొన్ని నిబంధనలు రూపొందించి ఆమోదించింది. ఈ నిబంధనల పరిధిలోకి వచ్చే చర్యలన్నింటినీ సామూహిక హత్యాకాండగా పరిగణించి అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా పరిగణిస్తారని ఆనాడు ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఈ తీర్మానానికి అనుగుణంగా గాజాలో నివేదికను రూపొందించి ఇజ్రాయెల్ ఈ తీర్మాన నిబంధనలన్నింటినీ ఉల్లంఘించిందని, సామూహిక హత్యాకాండకు పాల్పడిందని విచారణ కమిషన్ నిర్ధారించింది. కానీ ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయెలీ కట్జ్ ఈ నివేదికను తప్పుల తడకగా, అబద్ధాల నివేదికగా కొట్టిపారేశారు. ఈ విచారణా కమిషన్ లో ఉన్న ముగ్గురు నిపుణులు హమాస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, వారి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు.

ఇజ్రాయెల్ సైన్యం భారీ ఎత్తున భూతల, గగనతల దాడులు ప్రారంభించిన మంగళవారంనాడు ఐక్యరాజ్యసమితి విచారణా కమిషన్ ఈ నివేదిక విడుదల చేసింది. అంతర్జాతీయ చట్టాలకింద నిర్వచనం చెప్పడానికి వీలుగా గాజాలో ఇజ్రాయెల్ నాలుగు లేదా ఐదు సామూహిక దారుణ హత్యాకాండ ఘటనలకు పాల్పడిందని నివేదిక తెలియజేసింది. హమాస్ గ్రూపు సభ్యులను నిర్దాక్షిణ్యంగా వేటాడి చంపడం, ఈ బృందాన్ని సంపూర్ణంగా నిర్మూలించేందుకు కావాల్సిన ఉద్దేశపూర్వక పరిస్థితులు సృష్టించడం, పాలస్తీనియన్లకు సామూహిక మానసిక,శారీక నష్టం కలిగించడం, జననాలు సంభవించకుండా అడ్డుకోవడం వంటి అనేక చర్యలకు పాల్పడి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని నివేదిక తెలియజేసింది.

**23 నుండి జనరల్ అసెంబ్లీ**
**వార్షికోత్సవసభల్లో పాలస్తీనాకు గుర్తింపు**

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ వార్షికోత్సవ వేడుకల రెండో విడత ఉన్నత స్థాయీ సమావేశాలు సెప్టెంబరు 23వ తేదీ నుండీ న్యూయార్క్‌లో ప్రారంభం అవుతాయి. ఈ సమావేశాలలో పాలస్తీనాకు అనేక దేశాలు గుర్తింపును ప్రసాదించనున్నాయి. ముఖ్యంగా యూరప్ దేశాలు పాలస్తీనాను ఒక సర్వస్వంత్ర, సార్వభౌమాధికార దేశంగా గుర్తించనున్నాయి. దీంతో దాదాపు 100 కంటే ముందుగా ప్రారంభమైన పాలస్తీనా–యూదు జాతుల సమస్య భవితవ్యం కొత్త మలుపు తీసుకోబోతున్నది. వందేళ్ళకంటే ముందే యూదు జాతి ప్రజలు యూరప్ నుండి మధ్యప్రాచ్యానికి వెళ్ళి స్థిరపడటంతో పాలస్తినా సమస్య ప్రారంభమైంది. పాలస్తినాను ఒక దేశంగా గుర్తించడాన్ని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జోర్డాన్ నదికి, మెడిటేరియన్ సముద్ర జలాలకు మధ్య ఉన్న ప్రాంతానికి గనుక పాలస్తినా దేశంగా గుర్తింపు ఇస్తే ఆ గుర్తింపు ఇజ్రాయెల్ దేశాన్ని ఇరకాటంలో పడేస్తుందని, తమ దేశానికి అత్యంత ప్రమాదకారిగా మారుతుందని వాదిస్తున్నారు. ఈనెల 12వ తేదీన జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం 142–10 మెజారిటీ ఓటుతో పాలస్తినా–ఇజ్రాయెల్ రెండు ఇరుగు పొరుగు దేశాలుగా సహజీవనం చేసేందుకు (రెండు దేశాల పరిష్కారం) మద్దతు ఇస్తూ తీర్మానించింది. మొదటిసారి హమాస్‌ను ఐక్యరాజ్యసమితి తీవ్రంగా విమర్శించింది. హమాస్‌లేని పాలస్తినా ఆవిర్భవించాలని పేర్కొంది. అదేవిధంగా ఇజ్రాయెల్ చేస్తున్న సామూహిక హత్యాకాండను ఖండించింది. మరోవైపు తాజా పరిణామాల నేపథ్యంలో స్పెయిన్ కూడా ఇజ్రాయెల్ పట్ల తన వైఖరిని పునఃసమీక్షించింది. ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేసేందుకు కుదుర్చుకున్న 700 మిలియన్ పౌండ్ల ఒప్పందాన్ని స్పెయిన్ రద్దుచేసుకుంటున్నట్లు ప్రకటించింది.

## యూరియా రాలే
(మొదటి పేజీ తరువాయి)

ఉద్యానపంటల సాగు (హార్టికల్చర్) వేగంగా విస్తరిస్తోంది. సుమారు 12.40 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయని, వార్షిక ఉత్పత్తి 71.52 లక్షల మెట్రిక్ టన్నులు దాటిందని, అయినప్పటికీ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కేవలం 16 జిల్లాల్లో మాత్రమే కెవికెలు పనిచేస్తున్నాయి. మిగిలిన జిల్లాలకు ఈ సౌకర్యం లేకపోవడం పెద్ద లోటు అని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో, ప్రతి జిల్లాలో ఒక కృషి విజ్ఞాన్ కేంద్రం ఉండేలా మరో 16 కొత్త కెవికెలనులు రాష్ట్రానికి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తెలంగాణ వ్యవసాయ అభివృద్ధిలో పెద్ద అడుగు వేసి, రైతుల ఆదాయాలు పెంపొందించి, గ్రామీణ జీవనోపాధి మెరుగుపరచి, దేశవ్యాప్తంగా వ్యవసాయ వృద్ధికి విశేషంగా తోడ్పడగలదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి అదనంగా 25వేల పోర్టబుల్ స్ప్రింక్లర్ల సిస్టమ్స్ కేటాయించాలని కోరారు.

2025–26 సంవత్సరంలో 16,510 పోర్టబుల్ స్ప్రింక్లర్ యూనిట్లు కేటాయించగా, ఇప్పటివరకు 11 వేల యూనిట్లకు పరిపాలనా అనుమతులు జారీ చేసి, 9,346 యూనిట్లు ఖరీఫ్ సీజన్‌లో రైతుల అవసరానికి అనుగుణంగా ఇప్పటికే పంపిణీ చేసినట్లు తెలిపారు.

**ఈ నెలలో 2లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటును భర్తీ చేయండి :**

ఖరీప్ సీజన్‌కు గాను రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన యూరియాలో ఇప్పటీ వరకు 2లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా కాలేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌కు వివరించారు. ఈ లోట్‌ను ఈ నెలలో భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా రబీ సీజన్‌లో రైతాంగానికి ఇబ్బంది లేకుండా ముందుగానే రైతులకు ప్రతి నెలా రెండు లక్షల టన్నుల యూరియా సరఫరా చెయ్యాలని విన్నవించారు.జియోపొలిటికల్ కారణాల వల్లనే సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యాయని, వీలైనంత త్వరగా తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరా చేస్తామని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## కుంభవృష్టి
(మొదటి పేజీ తరువాయి)

మరణించారు. పొరుగున ఉన్న ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ జిల్లాలోనూ ఐదుగురు వ్యక్తులు కొట్టుకుపోయారు. మేఘా విస్ఫోటన, భారీ భారీ వర్షాలకు వరదు పోటెత్తిన వరదల్లో చిక్కుకున్నారు. కొండ వాలుల గుండా ప్రవహించే కుండపోత నీటిలో ఇళ్లు పూర్తిగా తిన్నాయి. కార్లు, వాణిజ్య సముదాయాలు కొట్టుకుపోయాయి. ఉత్తరాఖండ్‌లో ఒక వంతెన కూడా కొట్టుకుపోయింది. ఈ రెండు రాష్ట్రాల్లో మంచుతో నిండిన నదులు, వాగులు చాలా వరకు ఉప్పొంగిపోయాయి. ఉత్తరాఖండ్‌లో, గంగా, యమున మరోసారి ప్రమాదస్థాయికి దగ్గరగా ప్రవహిస్తున్నాయి. అయితే తాంసా నది నీటి మట్టం ప్రమాద స్థాయికి చేరింది. తాంసా నది ఉదయం వేగంగా ఉప్పొంగి, దాని ఒడ్డున ఉన్న ప్రసిద్ధ తపకేశ్వర్ ఆలయాన్ని ముంచెత్తింది. దాని ప్రవేశ ద్వారం వద్ద ఉన్న భారీ హనుమాన్ విగ్రహాన్ని భుజాల వరకు ముంచెత్తింది. ఆలయ పూజారి బిపిన్ జోషి మాట్లాడుతూ, గత 25 నుండి 30 సంవత్సరాలలో నదిలో నీరు ఇంత ఎక్కువగా పెరగడం తాను చూడలేదని అన్నారు. అదృష్టవశాత్తూ, వరదలు సంభవించినప్పుడు తెల్లవారుజామున ఆలయ ప్రాంగణంలో భక్తులు తక్కువగా ఉన్నారని, ఆలయంలో ఉన్న పూజారులు సురక్షితంగా ఉన్నారని ఆయన అన్నారు. సాంగ్ నది ఉప్పొంగి ప్రవహిస్తూ ఉత్తరాఖండ్‌లోని సమీప ప్రాంతాలను ముంచెత్తింది. డెహ్రాడూన్‌లోని జిల్లా విపత్తు నిర్వహణ కార్యాలయం ప్రకారం, ఉత్తరాఖండ్‌లోని సహస్త్రధార, మాల్దేవ్తా, సంట్ల దేవి, దలాన్‌వాలా ఈ విపత్తులో అత్యంత దెబ్బతిన్నాయి. సహస్త్రధారలో 192 మి.మీ వర్షం కురిసింది. ఆ తరువాత కొన్ని గంటల్లోనే మాల్దేవ్తాలో 141.5 మి.మీ, హాతి బర్కల, జాలీ గ్రాంట్‌లో 92.5 మి.మీ చొప్పున, కల్సిలో 83.5 మి.మీ వర్షపాతం నమోదైంది. రాష్ట్ర విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ మాట్లాడుతూ, ప్రభావిత ప్రాంతాల్లో బృందాలు సహాయ చర్యలలో నిమగ్నమై ఉన్నాయని, ఇప్పటికే 300 నుండి 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని చెప్పారు. డెహ్రాడూన్‌లోని పొంధా ప్రాంతంలోని దేవ్‌భూమి ఇన్‌స్టిట్యూట్ క్యాంపస్‌లో నీటి ఎద్దడిలో చిక్కుకున్న దాదాపు 200 మంది పిల్లలను ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం రక్షించిందని సమాచార డైరెక్టర్ జనరల్ బన్సిధర్ తివారీ తెలిపారు. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి డెహ్రాడూన్ జిల్లాలోని వర్ష ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. స్థానిక ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు ఆయనతో పాటు వెళ్లారు.

వర్షాలతో దెబ్బతిన్న మాల్దేవ్తా ప్రాంతంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా అన్ని నదులు పొంగిపొర్లుతున్నాయన్నారు. 25 నుండి 30 చోట్ల రోడ్లు తెగిపోయాయని, ఇళ్ళు, ప్రభుత్వ ఆస్తులు దెబ్బతిన్నాయని చెప్పారు. భారీ వర్షాల తర్వాత ఉత్తరాఖండ్‌లో పరిస్థితి గురించి ధామి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించారని ముఖ్యమంత్రి కార్యాలయం హిందీలో సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది. వారు రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారని, ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఉత్తరాఖండ్ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపినట్లు సిఎంఒ వెల్లడించింది.

**హిమాచల్‌లోనూ దారుణ పరిస్థితి**

పొరుగున ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో కూడా పరిస్థితి దారుణంగా ఉంది. సోమవారం సాయంత్రం నుండి 12 గంటల్లో రాష్ట్ర రాజధాని సిమ్లాలో 141 మి.మీ వర్షం కురిసింది, ఆ తర్వాత నగ్రోతా సూర్యన్ 135.2, భట్టియాట్ 80 మి.మీ, సుందర్‌నగర్ 60.5 మి.మీ, బ్రాహ్మణి 54.4 మి.మీ, గులేర్ 54.2 మి.మీ, మండి 52.6 మి.మీ, మరియు కాంగ్రా 50.5 మి.మీ. వర్షం పడింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు రాష్ట్రంలో 46 మేఘావిస్ఫోటనాలు, 97 ఆకస్మిక, మరియు 140 కొండచరియలు విరిగిపడ్డాయి. మూడు జాతీయ రహదారుల విస్తరణతో సహా 650 రోడ్లు మూసివేయబడ్డాయి. 1,250 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 160 నీటి సరఫరా పథకాలు ఇప్పటికే దెబ్బతిన్నాయి. తాజా వర్షాలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేశాయి. కుండపోత వర్షం కారణంగా ఏర్పడిన ఆకస్మిక వరదలు మండి జిల్లాలోని ధరంపూర్ ప్రాంతంలోని ప్రధాన బస్ స్టాండ్‌ను ముంచెత్తాయి. అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. జిల్లాలోని బ్రాగ్తా గ్రామంలో కొండచరియలు విరిగిపడి ఇల్లు కూలి ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి మరణించారు. వరదలు దుకాణాల్లోకి చొచ్చుకు రావడంతో దుకాణదారులు, నివాసితులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. దీనివల్ల వస్తువులు, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఈ వర్షాల కారణంగా ధరంపూర్‌లోని సోన్, భరండ్ వాగులు వరదలకు గురయ్యాయని అధికారులు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, రవాణా శాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖేష్ అగ్నిహోత్రి ఫేస్‌బుక్‌లో ధరంపూర్ ప్రాంతంలో, చుట్టుపక్కల రెండు డజన్ల రాష్ట్ర రవాణా బస్సులు, దుకాణాలు, పంప్ హౌస్, ఒక వర్క్‌షాప్ దెబ్బతిన్నాయని పోస్టు చేశారు. సిమ్లా నగరం నడిబొడ్డున ఉన్న హిమ్‌ల్యాండ సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో అనేక వాహనాలు నేలమట్టమయ్యాయి.

**మహారాష్ట్రనూ ముంచెత్తిన భారీ వర్షాలు**

మరోవైపు గత 24 గంటల్లో మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముగ్గురు మరణించారు. 120 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారని రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ మంగళవారం తెలిపింది. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), ఇతర సహాయక బృందాలు ప్రభావిత జిల్లాల్లో సహాయ చర్యలలో పాల్గొన్నాయని ఆ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మరాఠ్వాడలోగల ఎనిమిది జిల్లాల్లోని ఐదు జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు కురిశాయి. బీడ్‌లో అత్యధికంగా 143.7 మి.మీ వర్షం కురిసింది. ఆ తర్వాత మంగళవారం ఉదయం నాటికి గడిచిన 24 గంటల్లో నాందేడ్‌లో 131.6 మి.మీ, జల్నాలో 121.4 మి.మీ వర్షపాతం నమోదైంది. నదులు ఉప్పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలు వరదల్లో మునిగిపోయాయి, సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. బీడ్, అహల్యానగర్ అత్యంత ప్రభావితమయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ ప్రాంతాల్లో రక్షణ, సహాయ చర్యలు నిర్వహిస్తూ 120 మందికి పైగా ప్రజలను సురక్షితంగా తరలించారు. గత 24 గంటల్లో బీడ్ జిల్లాలో వర్ష సంబంధిత ఘటనలలో ఇద్దరు మరణించగా, నాగ్‌పూర్‌లో ఒకరు మరణించినట్లు సమాచారం. ఛత్రపతి సంభాజీనగర్, జల్నా, బీడ్, నాందేడ్‌లోని కనీసం 41 రెవెన్యూ సర్కిళ్లలో సోమవారం 65 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని ఒక అధికారి తెలిపారు. మరాఠ్వాడలోని 11 ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల నుండి 3.42 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అధికారులు ఆనకట్టలు, నదులు, వరద ప్రభావిత గ్రామాలను పర్యవేక్షిస్తున్నారు. రుతుపవనాలు చురుగ్గా ఉన్నందున మరాఠ్వాడ, విదర్భలోని కొన్ని ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## రాష్ట్రంలో మరో రెండు రోజులు భారీ వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు. గడిచిన 24గంటల్లో ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని చెప్పారు.

## విముక్తి కోసమే పుట్టిందే
# ''తెలంగాణ సాయుధ పోరాటం''

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి




ప్రజాపక్షం/కరీంనగర్ : భూమి కోసం, భుక్తి కోసం, దాస్య శుంకలాల విముక్తి కోసం పుట్టిందే తెలంగాణ సాయుధ పోరాటమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొనగంటి కేదారి, తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతిలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడారు. పోలంపల్లి పులిబిడ్డ పోరు తల్లి ముద్దుబిడ్డ కామ్రేడ్ అనభేరి ప్రభాకర్ రావు సొంత గ్రామం పోలంపల్లిలో సిపిఐ పక్షాన భారీ ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం గర్వకారణంగా ఉందన్నారు. వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిసత్వానికి వ్యతిరేకంగా అణిచివేతకు వ్యతిరేకంగా దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేసిని వీరుడు అనభేరి అని కొనియాడారు. పాఠ్యపుస్తకాల్లో వారి చరిత్రను ముద్రించాలని , హైదరాబాదు ట్యాంక్ బండ్‌పై అనభేరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, మండల సహాయ కార్యదర్శి సూరం మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టల శ్రీనివాస్, పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన అవిశ్రాంత పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే

జాతీయస్థాయికి ఎదిగిన మహానాయకుడు కామ్రేడ్ సురవరం
పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి




ప్రజాపక్షం/కోదాడ : పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులేనని భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. వీరి పోరాటాల ఫలితంగానే అనేక సంస్కరణలు, అనేక పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మహానాయకుడని కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనలో ఆయన పాత్ర సముచితమని పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట, నష్టాలను ఓర్చి ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా వారసులేనని నిరూపించిన నేత అన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల అభివృద్ధికి వారి సూచనలు, సలహాలు తీసుకున్నట్లు చెప్పారు. నల్లగొండ జిల్లా సమస్యల తోపాటు దేశ సమస్యలపై పార్లమెంట్ సమావేశాలలో తన వాణిని గట్టిగా వినిపించి చరిత్ర ఆయనది అన్నారు. తన జీవిత ఆసాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అనుసరించి ముందుకు సాగిన నికార్సైన నేతని స్పష్టం చేశారు. రూ.18వందల కోట్లతో ఆయన కలలు గన్న డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగానికి సాగునీరు అందిస్తామని బరోసా ఇచ్చారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఎంతో ఆదర్శప్రాయుడని అన్నారు. ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్‌లు మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నిబద్ధత కలిగిన నేత అని కొనియాడారు. రాష్ట్ర సమస్యల తోపాటు దేశ సమస్యలపై పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపించిన నేత అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు మనమందరం ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి : పల్లా**

సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు, మునుగోడు మాజీ శాసనసభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. అఖిల భారత విద్యార్థి సంఘం నాయకుడిగా, యువజన నాయకుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా, అనుబంధ సంఘాల బాధ్యుడిగా నిబద్ధతతో పనిచేసి అంచెలంచెలుగా ఎదిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన మహా నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికై జైలు జీవితాన్ని కూడా గడిపారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాతో ఆయనకు సుదీర్ఘ అనుబంధం ఉందని చెప్పారు. రెండు పర్యాయాలు నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసి ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపించారన్నారు. జిల్లాలో సాగునీరు, ఫ్లోరోసిస్ నివారణకు డిండి నుండి నల్లగొండ వరకు ఆనాడు పాదయాత్ర చేసి నాటి కేంద్ర పాలకులకు కనువిప్పు కలిగించారని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికి ఈ ప్రాంత ప్రజలపై ఉన్న ప్రేమతో నల్లగొండలో నిర్వహించిన పార్టీ రజితోత్సవ సభకు హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించారన్నారు. వామపక్ష పార్టీల కలయికను ఆయన ఆకాంక్షించారని, ఆయన స్ఫూర్తిని కొనసాగించడమే మనమిచ్చే నివాళు అని పేర్కొన్నారు. దీనికి ముందు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, నాయకులు మేకల శ్రీనివాసరావు, బద్దం కృష్ణారెడ్డి, హన్మంతరావు, ఉస్తెల సృజన, ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు, సాయిబెల్లి, ఎల్లావుల రాములు, ఉస్తెల నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రాయోజిత పథకాలలో
# రాష్ట్రాలకు మరింత స్వేచ్ఛ కల్పించాలి

కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి .




ప్రజాపక్షం/హైదరాబాద్ : కేంద్ర ప్రాయోజిత పథకాలలో రాష్ట్రాలకు మరింత స్వేచ్ఛ కల్పించడంతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా పాలసీలలో మార్పులు, రూపకల్పన జరగాల్సిన అవసరముందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రబీ అభియాన్ – 2025 వ్యవసాయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సదస్సుకు పలు రాష్ట్రాల నుండి వ్యవసాయ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంవత్సరం కాలంలో తెలంగాణ సాధించిన విజయాలను సదస్సుకు వివరించారు. తెలంగాణ రాష్ట్రం సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిందని, దేశానికి అవసరమయ్యే విత్తనాల్లో దాదాపు 60 శాతం తెలంగాణ నుండే సరఫరా కావడంతో పాటు 20కుపైగా దేశాలకు విత్తనాల ఎగుమతి జరుగుతోందని తెలిపారు. తెలంగాణ విత్తన రంగానికి జాతీయ గుర్తింపు ఇవ్వడంతో పాటు ఎగుమతులకు ప్రోత్సాహకాలు అందించాలని, విత్తన చట్టాన్ని పున:సమీక్షించి, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలని కోరారు. అలాగే ఆయిల్ పామ్ సాగులో కూడా రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధించిందని, ప్రస్తుతం 1.5 లక్షల హెక్టార్లలో సాగు జరుగుతుండగా, దీన్ని త్వరలో 8 లక్షల హెక్టార్లకు విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కజొన్న, కంది, సోయాబీన్, వేరుశెనగ, మిరప, పసుపు, సిరిధాన్యాలు వంటి పంటలు విస్తృతంగా పండుతున్నాయని, అందులో తాండూరు కంది, చాపట మిరప జిఐ గుర్తింపు పొందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా, పంట రుణ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీలు వంటి పథకాలతో రైతులకు భద్రత, నమ్మకం కల్పించామని చెప్పారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 2,601 రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తూ దాదాపు 13 లక్షల మంది రైతులు, అందులో 3 లక్షల మహిళా రైతులు నేరుగా శాస్త్రవేత్తలు, అధికారులతో సంప్రదింపులు జరిపేలా అవకాశాలు కల్పించామని అన్నారు.రైతు ఆదాయం పెరిగేలా పాలసీలలో మార్పులు తీసుకురావాలని,ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ మాదిరిగానే రైతుల ఆదాయం పెరుగుతోందా లేదా అన్న దానిపై తరచుగా సర్వేలు చేయాలని చెప్పారు.ప్రస్తుతమున్న సబ్సిడీలతో నైట్రోజన్ ఎరువుల వాడకం పెరిగి భూమిలోని పోషకాల అసమతుల్యత పెరుగుతోందని, కాబట్టి ఎరువుల ధరలను సవ్యంగా ఉంచి సమతుల్య పోషకాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు.కేంద్రం సమయానుకూల సహకారం అందించడంతో పాటు జాతీయ స్థాయి సంస్కరణలతో భారత వ్యవసాయాన్ని మరింత సురక్షితంగా మార్చి అందరికీ ఆహార, పోషక భద్రతను అందించవచ్చని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి
# ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలి

వాణిజ్య పన్నుల శాఖ అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం



ప్రజాపక్షం/హైదరాబాద్: వాణిజ్య పన్నులకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంచుకునేందుకు లోతుగా అధ్యయనం చేసి, 15 రోజుల్లో నివేదికను తెప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును భట్టి విక్రమార్క ఆదేశించారు. వాణిజ్య పన్ను శాఖలో ఆదాయం పెంచేందుకు సర్కిళ్ల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సమావేశం సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. వివిధ రకాల వస్తువుల వారీగా సమీక్ష చేయాలని ఆదేశించారు. స్టాంప్స్, రెవెన్యూ శాఖలో ఆదాయం పెంపునకు గత సంవత్సరం వేసిన కమిటీ, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు పరిస్థితిపై డిప్యూటీ సీఎం సమీక్షించారు. స్టాంప్స్,రిజిస్ట్రేషన్ శాఖతో ముడిపడిన హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, హౌసింగ్ బోర్డు వంటి ఇతర శాఖలను సమన్వయం చేసుకుని ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఆదాయం పెంచేందుకు అన్ని శాఖలను సమన్వయం చేసుకునే అంశాన్ని ప్రభుత్వప్రధాన కార్యదర్శి సీరియస్‌గా తీసుకోవాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. రవాణా శాఖలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రత్యేక పాలసీ రూపొందిస్తామని మంత్రులు తెలిపారు. ఆదాయ వనరుల సమీక్ష సమావేశానికి వచ్చే ముందు అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలో ఆదాయం పెంపుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఒక స్పష్టమైన నివేదికతో సమావేశానికి హాజరుకావాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎ రిజ్వీ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రవాణ శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ హరిత, డిప్యూటీ సిఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా
# దుర్బల వర్గాలపై తీవ్ర ప్రభావం




- పేదలను లక్ష్యంగా చేసుకొని వెట్టి చాకిరీ చేయిస్తున్న ముఠాలు
- వీటిపట్ల అవగాహన కలిగించేలా మీడియా కథనాలు రాయాలి
- 'హ్యూమన్ ట్రాఫికింగ్ – బాండెడ్ లేబర్'పై వర్క్‌షాప్‌లో మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

భారతదేశంలో మానవ అక్రమ రవాణ సమాజంలోని అత్యంత దుర్బల వర్గాల వారి పట్ల తీవ్ర ప్రభావం చూపుతోందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదరికంలో జీవిస్తున్న, బలమైన కుటుంబ నిర్మాణం లేని, తక్కువ విద్య, దిగువ సామాజిక వర్గాలకు చెందిన వారిని లక్ష్యంగా చేసుకుని కొన్ని ముఠాలు మానవ అక్రమ రవాణా చేసి, వారితో వెట్టి చాకిరి చేయిస్తున్నారని తెలిపారు. వెట్టి చాకిరి పట్ల అవగాహన కల్పించే విధంగా మీడియా ప్రతినిధులు కథనాలు రాయాలని సూచించారు. 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' అంశాలపై వర్క్‌షాప్ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ, ఇంటర్‌నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజెఎం) సంయుక్తంగా హైదరాబాద్, నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బాధితుల్లో సగానికి పైగా బలవంతపు లేదా బాండెడ్ లేబర్ ఉన్నారన్నారు. వీరంతా ఇటుక బట్టీలు, గృహ నిర్మాణం, ప్రాజెక్టు పనులు, బహుళ అంతస్తులలో పనులు, వస్త్ర కర్మాగారాలు, వ్యవసాయం లేదా రాతి గనులలో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పాటు పనిచేస్తున్నారని, ఇలాంటి వారిని మీడియా ప్రతినిధులు గుర్తించి, తమ వార్తల ద్వారా అవగాహన కలిగించాలని సూచించారు. ఇలాంటి వారు దళారుల చేతిలో మోసానికి గురైనవారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులను కల్పిస్తామని వారికి దళారులు ముందుగానే అత్యధిక డబ్బుల ఆశ చూపి, వడ్డీ ద్వారా అప్పులను సమకూర్చి, వారి జీవితాలను, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారని ఆయన చెప్పారు. వీరిని సంబంధిత యజమానులు మనుషులుగా కాకుండా కేవలం వస్తువులుగా చూస్తూ, ఈసడించుకుని తక్కువ స్థాయి వ్యక్తులుగా ముద్రవేసి, వారి జీవితాలను చెరిపేస్తున్నారన్నారు. దశాబ్ద కాలంగా కొన్ని కుటుంబాలు తరతరాలుగా బంధించబడిన శ్రమను అనుభవిస్తాయని, అలాంటి వారిని విముక్తి కలిగేలా చూడాల్సిన బాధ్యత మీడియాపై ఉన్నదన్నారు. వెట్టి చేస్తున్న కార్మికులు మరణించినప్పటికీ వారి పిల్లలు, తోబుట్టువులు, తల్లిదండ్రులకు వెట్టిని బదిలీ చేసి ఇంకా వేధిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయని శ్రీనివాస రెడ్డి తెలిపారు. గృహపని, నిర్మాణం వంటి తక్కువ నైపుణ్యం కలిగిన రంగాలలో పని కోరుకునే భారతీయ వలసదారులు, వివిధ దేశాలకు వలసల పేరుతో వెళ్లిన కార్మికులు అక్రమ రవాణాలో చిక్కుకుంటున్నారన్నారు. కాగా ఇంటర్‌నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజెఎం) స్వచ్ఛంద సంస్థ బృందం మానవ అక్రమ రవాణా నేరాలకు సంబంధించిన దర్యాప్తు ఆధారాలను సేకరించి, ప్రాణాలతో బయటపడిన వారిని విడిపించి, అక్రమ రవాణాదారులను అరెస్టు చేయడంలో పోలీసులకు సహకారం అందించి బాధితులకు తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తోందని ఆ బృందం సభ్యులు శిక్షణలో వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, ఐజెఎం మీడియా కమ్యూనికేషన్స్ అధిపతి ప్రియా అబ్రహాంతో పాటు పలువురు ప్రతినిధులు హాజరయ్యారు. ఇటీవల వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందిన వారు తాము పడిన బాధలను, స్వచ్ఛంద సంస్థ, ప్రభుత్వం నుంచి అందిన సహకారాన్ని వారు వివరించారు.

# రాహుల్‌కు ముఖ్యమంత్రి చేయూత



ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రమాద ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు కృత్రిమ కాళ్లు అమర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించినందుకుగాను ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి జూబ్లీహిల్స్, సిఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా రాహుల్ తన కుటుంబంతో కలిసి సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటిరాహుల్ నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తుండగా కొందరు దుండగులు ఆయనను రైలులో నుంచి తోసేశారు. ఈ ఘటనలో రాహుల్ తన రెండు కాళ్లను కోల్పోయారు. దీంతో రాహుల్‌కు సిఎం సహాయనిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లను అమర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాయం చేసింది. తాను మళ్లీ నడిచే విధంగా సహకారం అందించిన ముఖ్యమంత్రికి రాహుల్ తన కుటుంబంతో కలిసి ధన్యవాదాలు తెలిపారు.

**అంధ విద్యార్థులకు 'సంగీత వాయిద్య పరికరాల' పంపిణీ**

అంధ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో 'సంగీత వాయిద్య పరికరాలను'మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ఎంపి అనిల్ కుమార్‌యాదవ్, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి , సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగీతంలో శిక్షణ పొందిన అంధ విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సిడిని సిఎం ఆవిష్కరించారు.

# ట్రాన్స్‌జెండర్ల భవిష్యత్తుకు ప్రభుత్వం అండ : మంత్రి అడ్లూరి




ప్రజాపక్షం/హైదరాబాద్ : ట్రాన్స్‌జెండర్లు ఆత్మగౌరవంతో తల ఎత్తుకుని జీవించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన అవకాశాలను కల్పిస్తుందని రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీ, దివ్యాంగుల, ట్రాన్స్‌జెండర్ల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ట్రాన్స్‌జెండర్ల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే సిఎం సంకల్పమన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌లో 20 మంది ట్రాన్స్‌జెండర్లకు సెక్యూరిటీ గార్డులుగా మంత్రి లక్ష్మణ్ కుమార్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంగళవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300ల నుంచి 400ల మంది దరఖాస్తు చేసుకోగా, ఇందులో నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేశామన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆలోచనల ఫలితంగా ఇప్పటికే ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద భిక్షాటన చేసిన వారికి ట్రాఫిక్ నియంత్రణలో అవకాశాలు కల్పించగా, ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌లో సెక్యూరిటీ గార్డులుగా నియమించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ట్రాన్స్‌జెండర్లు కష్టపడి పనిచేసి ఎవరికీ తాము ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలి సూచించారు. మహిళా, శిశు సంక్షేమ, ఎస్‌సి డెవలప్‌మెంట్ కార్యదర్శి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ ఒక చిన్న అడుగుతోనే గొప్ప మార్పునకు సాధ్యమని, నిజాయితీగా పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందని ట్రాన్స్‌జెండర్లకు సూచించారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు ట్రాన్స్‌జెండర్ల సేవలకు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్ వెల్ఫేర్ డైరెక్టర్ శైలజ, ఎస్ఐఎస్ ఇండియా లిమిటెడ్ నిర్వాహకులు గిరిజష్ పాండే, ట్రాన్స్‌జెండర్లకు యూనిఫాములను అందజేసిన దీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ ఫౌండర్ ముకుంద మాల, మౌంట్ ఫాంట్ సోషల్ ఇన్‌స్టిట్యూషన్ డైరెక్టర్ వర్గీస్ తెక్కనాథ్, ట్రాన్స్ వెల్ఫేర్ ఫౌండర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ ముసలమ్మ జాతర**
గ్రా॥ గుంజేడు, మం॥ కొత్తగూడ, జి॥ మహబూబాబాద్.
లేఖ నెం. SMJ/ప్రకటన/2025 నోటిఫికేషన్ తేది: 15.09.2025
మెమో నెం. ఎఫ్5/8896/2025, తేది:09-09-2025, శ్రీయుత కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్, తెలంగాణ వారి ప్రకారము ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ ముసలమ్మ జాతర, గుంజేడు, మండలం కొత్తగూడ, జిల్లా మహబూబాబాద్‌కు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 20 రోజుల అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టము 30/87 (సవరణ చట్టం 33/2007, తెలంగాణ ఆర్డినెన్స్ నెం. 3/2016 ననుసరించి) సెక్షన్ 15, ఉపసెక్షన్-1 కి లోబడి రెనోవేషన్ కమిటీ నియమింపబడును. కావున ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్తగా నియామకము కొరకు వారి దరఖాస్తులను సెక్షన్-17 నందలి ఉపసెక్షన్ 3ను అనుసరించి నిర్ణీత ప్రొఫార్మా (ఫారం-II)లో ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 20 రోజుల లోపు శ్రీయుత సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ గారికి తమ దరఖాస్తులను పంపవచ్చును.
సం/- శైలజ రామయ్యర్, కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్.
DIPR R.O. No. : 8103-PP/CL/ADVT/1/2025-26, Date: 16-09-2025

**GREATER HYDERABAD MUNICIPAL CORPORATION**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
టెండర్ ప్రకటన
**NIT No. 31, పని పేరు:** 01 పని కొరకు జిహెచ్ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్-11లో సిసి రోడ్ వేయడం, **అంచనా విలువ / ఇసివి:** రూ.13.25 లక్షలు, **డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది & సమయం:** 16.09.2025న మ.2.30గం.ల నుండి, **బిడ్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 19.09.2025న మ.2.45గం.ల వరకు. **ఇఇ/ఎస్ఇ పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ డివిజన్ నెం.11, జిహెచ్ఎంసి. సెల్ నెం. 9989930608, ఇ-మెయిల్ ఐడి: eec11.ghmc2@gmail.com.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-XI,(ఆర్‌జెఎన్‌ఆర్), జిహెచ్ఎంసి
DIPR R.O. No. : 8157-PP/CL/ADVT/1/2025-26, Date: 16-09-2025

## కారు ఢీకొని మహిళ మృతి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కారు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారులోని డాబా వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రానికి చెందిన సంకు లింగారెడ్డి ఆయన అక్క పాశం విజయ(52) ఇద్దరు టివిఎస్ ఎక్స్ఎల్ మోటార్ సైకిల్‌పై పిఏపల్లి నుండి కొండమల్లేపల్లికి మంగళవారం సాయంత్రం వస్తుండగా చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారుకు రాగానే వీరి మోటార్ సైకిల్‌ను సాగర్ నుండి హైదరాబాద్‌కు వెళుతున్న కారు టిఎస్ 07 జెఎన్ 5505 డ్రైవర్ అతివేగంగా ఢీ కొనడంతో మోటార్ సైకిల్‌పై ఉన్న వారిద్దరు కింద పడడంతో తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పాశం విజయ మృతి చెందింది. లింగారెడ్డి చికిత్స పొందుతున్నాడు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.



## మోను ప్రకారం విద్యార్థులకు భోజనం

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ ఆర్డివో రమణారెడ్డి మంగళవారం తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డితో కలిసి పట్టణంలోని ఎస్టీ సంక్షేమ బాలికల వసతి గృహంను సందర్శించారు. వసతి గృహంలోని స్టోర్‌రూం, వంటగదిని పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. మోను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, వసతి గృహ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వార్డెన్‌కు సూచించారు.పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి స్టాక్ వివరాలను పరిశీలించారు.







## కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలి

రాష్ట్రపర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో 2025/26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థినీలు చాలా మంది పేదరికం నుండి, గిరిజన ప్రాంతాల నుండి, వ్యవసాయ కూలీల కుటుంబాల నుండి వచ్చి ఇక్కడ విద్యనభ్యసించడం ఆనందంగా ఉందన్నారు. కుటుంబ పరిస్థితులను అధిగమించి డిగ్రీ వరకు చదివేందుకు రావడం అభినందనీయమన్నారు. డిగ్రీతోనే ఆపకుండా మరోక అడుగు ముందుకు వేయగలిగితే జీవితంలో అద్భుతమైన అవకాశాలు దక్కుతాయన్నారు. మీరు కూడా కష్టపడి చదివితే గ్రూప్ 1, 2, సివిల్స్ వంటి పోటీ పరీక్షల్లో విజయాలు సాధించడం పెద్ద విషయం కాదన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. అనారోగ్యం పాలైన విద్యార్థినిల కోసం హాస్టల్లో గీజర్లు, 15 ఫ్యాన్లు, 15 ట్యూబ్‌లైట్లు నాలుగు, ఐదు రోజుల్లో ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు పట్టణ పురప్రముఖులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/మోటకొండూరు :** క్రీడాకారులకు ప్రభుత్వంతో పాటు బీర్ల ఫౌండేషన్ అండగా ఉంటుందని, క్రీడాకారులు తమలోని నైపుణ్యాలను వెలికి తీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత పథకాలు సాధించి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి జీవితంలో స్థిరపడాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి కోకో క్రీడలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి ఇవ్వడం వల్ల ముగ్గురు ఎస్ఐలు అయినట్లు తెలిపారు. భవిష్యత్తు కాలంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు దుస్తులు క్రీడా సామాగ్రి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ సత్యానారాయణ, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ రంగయ్య గౌడ్, ఎంపీడీవో ఇందిర, తాసిల్దార్ నాగ దివ్య, ఎంఈఓ రఘురాం రెడ్డి, ఎస్సై అశోక్, మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు మార్కెట్ రేటు చెల్లించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** గౌరెల్లి నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి 930 కోసం భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ రేటు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భూములు కోల్పోతున్న పోచంపల్లి వలిగొండ మండలాలకు చెందిన రైతులు యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం సమర్పించారు. పోచంపల్లి వలిగొండ మండలాలకు సంబంధించి 15 గ్రామాలలో 455 ఎకరాలు భూసేకరణ చేసి 42 కిలోమీటర్ల పొడవున మన జిల్లా గుండా రహదారి నిర్మాణం కానున్నదని ఆయన అన్నారు. బహిరంగ మార్కెట్లో ఎకరం ఒక్కటికి ఒక కోటి నుండి మూడు కోట్ల వరకు ధర పలుకుతుంటే రెవెన్యూ అధికారులు మాత్రం ఎకరాకు 24 లక్షలు మాత్రమే ఇస్తామని చెప్పడం సమంజసం కాదని దీన్ని పున పరిశీలన చేయాలని కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, రైతులు గూడూరు బుచ్చి రెడ్డి, భూపాల్ రెడ్డి, బాణాల ఎల్లారెడ్డి, వారల శేఖర్ రెడ్డి, వారల సుదర్శన్ రెడ్డి, రవీందర్, కంటే లింగ స్వామి, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/చండూరు:** ప్రభుత్వ పాఠశాలలో భవనాలు శిథిలావస్థలో చేరి కూలిపోతున్నాయని, వెంటనే సొంత భవనాలు నిర్మించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చండూరు ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపడా లేవని నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్టల్స్ లలో అద్దె భవనాలలో ఉంటున్నటువంటి వాటికి సొంత భవనాలు నిర్మించాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం తలుపులు,కిటికీలు రిపేరు చేయాలని, పెండింగ్‌లో ఉన్నటువంటి మెస్ చార్జీలు,కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సంఘం మండల నాయకులు పల్లె రాజు, చరణ్, మహేష్, కిరణ్, మనీషా, సరిత, కల్పనా పాల్గొన్నారు.

# శివన్నగూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తి

రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలి

రిజర్వాయర్ పనుల సమీక్షలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మునుగోడు నియోజకవర్గం లోని మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాద్‌లోని తన నివాసంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శివన్నగూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పనులు మొదలుకాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు.శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు. తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి, నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడ రిజర్వాయర్‌కు నీటిని తరలించేలా రూ.1800 కోట్లతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నారు. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండల సాగునీటి అవసరాల కోసం వాడుకోవడానికి చిన్న మూసి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కోసం సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. చిన్న మూసి వాగు నుండి మూసి నదిలోకి వృధాగా వెళ్తున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలం లోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు ఎమ్మెల్యేకు తెలపడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో మాల్ ఎస్ఈ. శ్రీనివాసరెడ్డి, మర్రిగూడ ఈఈ రాములు, చండూరు డిఈ కాశీం లతో పాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి, సత్తిరెడ్డి,ఇంద్రసేనారెడ్డిలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితుడికి 23 ఏళ్ల జైలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**10 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితునికి 23 ఏళ్ల జైలు శిక్షతోపాటు జరిమాన జరినామా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నల్లగొండ మండలం అన్నపర్తి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య నాల్గవ తరగతి చదువుతున్న 10 ఏళ్ల మైనర్ అమ్మాయిపై ఇంట్లో ఎవరు లేని సమయంలో బాలికపై అత్యాచారనికి పాల్పడి, ఎవరికైనా చెప్పితే చంపుతానని బెదిరించగా బాధిత బాలిక జరిగిన విషయంపై తన తల్లికి చెప్పడం జరిగింది. ఈ ఘటనపై 2023, మర్చి29న నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడి పై పోక్సో యాక్ట్ 2012 క్రింద కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయగా మంగళవారం ఏ డి జె టు కమ్ ఎస్సీ, ఎస్టీ కోర్టు అత్యాచారం పోక్సో కేసుల కోర్ట్ నిందితున్ని దోషిగా నిర్ధారించిందని తెలిపారు. పోక్సో చట్టం ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు 25 వేల జరిమానా, అదేవిధంగా సెక్షన్ 448 ఐపీసీ ప్రకారం1 సంవత్సరం జైలు రూ.5వేల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.సెక్షన్.506 ఐపీసీ ప్రకారం1 సంవత్సరం జైలు రూ.5వేల జరిమానా సెక్షన్ 342 ఐపీసీ ప్రకారం1 సంవత్సరం జైలు రూ.5వేల జరిమానామొత్తం కలిపి 23 సంవత్సరాల జైలు శిక్ష 40 వేల రూపాయల జరిమాన విధించడం జరిగిందన్నారు.బాధితురాలికి రూ.10 లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువడించిందని తెలిపారు.ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డిఎస్పి నరసింహ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి,అలాగే ప్రాసెక్యూషన్ కు సహకరించిన నల్లగొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి,రూరల్ సిఐ రాఘవ రావు, ఎస్ఐ సైదా బాబు,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సిడిఓ దుర్గ రాజు,లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన,లైజన్ అధికారులు పి.నరేందర్,మల్లికార్జున్ లను జిల్లా ఎస్పి అభినందించారు.

## ప్రజల భద్రతకు 'మై ఆటో ఇస్ సేఫ్' కార్యక్రమం

400 మంది ఆటోవాలాలకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సలు పంపిణీ : జిల్లా ఎస్పి కె నరసింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రజల రక్షణ, మహిళల, విద్యార్థినిల రక్షణ, ప్రయాణ సమయంలో మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రారంభించినట్లు జిల్లా ఎస్పి కె నరసింహ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమంలో భాగంగా ఆటోకు క్యూఆర్ కోడ్ ఇవ్వడం, అలాగే 400 మంది డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పి మాట్లాడుతూ మై ఆటో ఇసే సేఫ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో కూడిన రక్షణ సర్టిఫైడ్ కాపిని అందించడం జరుగుతుందన్నారు. దీనిని ఆటోలో అంటించి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని అందులో భాగంగా ఈ కార్యక్రమం అని వివరించారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కినట్లయితే క్యూఆర్ కోడ్ ప్రొవైడర్ ద్వారా సంబంధిత పోలీసు వారికి సమాచారం చేరి పోలీసు వారు అలర్ట్ అయి రక్షణ కల్పిస్తారని చెప్పారు. ఆటో డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చాలా ఉపయోగవంతమైందని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్‌డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఇంచార్జి ఆర్‌టిఓ యంవిఐ జయప్రకాష్‌రెడ్డి, మై ఆటో సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులలో జాప్యం చేయొద్దు

సాగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పి

**ప్రజాపక్షం/నందికొండ:** సాగర్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.100 డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా సమస్యాత్మక ప్రదేశాలను తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఎస్పి వెంట మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, సిఐ శ్రీను నాయక్ ఎస్ఐ ముత్తయ్య ఉన్నారు.

## సాగర్ 14 గేట్ల ద్వారా నీటి విడుదల



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు శ్రీశైలం నుంచి వరద ప్రవాహం గంట గంటకు హెచ్చుతగ్గులతో కొనసాగుతూఉంది గత శుక్రవారం 2లక్షల 50 వేల క్యూసెక్కులకు పైగా వరద కొనసాగుతూ ఉండటంతో రిజర్వాయర్ నీటిమట్టాన్ని నిలకడగా ఉంచుతూ ఆదివారం రాత్రి వరకు 26 గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగించారు. ఆ తరువాత సోమవారం వరద ప్రవాహం క్రమంగా తగ్గుతూ ఉండటంతో గేట్ల సంఖ్యను కూడా తగ్గించారు. అయితే గంట వ్యవధిలో వరద 50 వేల క్యూసెక్కులకు పడిపోవడంతో సోమవారం మధ్యాహ్నం మొత్తం రిజర్వాయర్ గేట్లను మూసివేశారు. అయితే మంగళవారం మధ్యాహ్నం మళ్ళీ అకస్మాత్తుగా వరద ప్రవాహం 1,50,000 క్యూసెక్కుల దాటడంతో మొదట 6 గేట్లను, ఆ తర్వాత 10, సాయంత్రానికి 14 గేట్లను ఐదు అడుగుల మేర పైకి లేపి 111048 క్యూసెక్కుల నీటిని క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే ఈ సీజన్లో మూసివేసిన క్రస్ట్ గేట్లను తెరవడం ఇది ఐదవ సారి కావటం గమనార్హం. ప్రస్తుత రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు గాను మంగళవారం సాయంత్రానికి 588.40 అడుగులుగా ఉన్నది అయితే ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో గా 162318 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతూ ఉండగా అంతే మొత్తాన్ని అవుట్ ఫ్లోగా దిగువకు విడుదల చేస్తున్నారు.

## క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు బంగారం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సూర్యాపేట నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు టోర్నమెంట్, సెలక్షన్ కార్యక్రమాన్ని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే తమ భవిష్యత్తుకు బంగారు బాట అవుతుందన్నారు. చాలా మంది క్రీడల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందారని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించి పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలీ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్‌రెడ్డి, నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, రావుల రాంబాబుపాల్గొన్నారు.

# సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి



**ప్రజాపక్షం/చందంపేట :** నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాంతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్‌లు ఆరోపించారు. ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ చందంపేట మండల సమితి ఆధ్వర్యంలో చందంపేట మండలంలోని ముదుదండ్ల, గన్నేర్లపల్లి, గుంటిపల్లి, పోలేపల్లిలో సిపిఐ ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరవీరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి వెంకటయ్య, సహాయ కార్యదర్శి వెంగలయ్య, మండల కార్యవర్గ సభ్యులు శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీబీనగర్ :** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బీబీనగర్ మండలంలోని బ్రాహ్మణపల్లిలో కుమ్మిడి కోదండరాం రెడ్డి (పెద్దన్న), స్వాతంత్ర సమర యోధులు కొలను శివారెడ్డి విగ్రహాలకు, రాఘవపురం గ్రామంలోని జంగా ఎల్లయ్య, వంగరి సీతయ్య స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, సహాయ కార్యదర్శి సార కృష్ణ, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గనబోయి వెంకటేష్, ఉప్పునుతల నర్సింహా, చీరే అంజయ్య, కడెం బీరప్ప, వడ్డె సాయిలు, చేరే కిష్టయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** తెలంగాణ సాయుధ పోరాటంలో పదిలక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదే అని జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి ఎనగల రాజప్ప, మండల కార్యవర్గ సభ్యులు బుడుమ సంధ్యారాణి, కైరం కొండ ఆనంద్, వల్లపు మల్లేష్, విట్టల్ నాయక్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా మండలంలోని కూరెళ్ళ పల్లెర్ల పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి, కామ్రేడ్ చాకలి (చిట్యాల)ఐలమ్మ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.


**ప్రజాపక్షం/నల్లగొండ :** భూస్వాములకు దోపిడి దారులకు నైజం సర్కారు అండగా ఉండటం వల్లనే నైజాం సర్కారుపై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందని నాటి పోరాటంలో నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి అన్నారు. కనగల్ మండలంలోని చర్లగౌరారంలో అమరజీవి చిలకరాజు మరయ్య, అనచరుడు చింతల అంజయ్య గౌడ్‌ల స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట రాచరికం భూస్వామి వ్యవస్థ మతోన్మాదంపై ఏకకాలంలో సాగిన ఉమ్మడి సమరమది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి,మండల సహాయ కార్యదర్శి దోటి పాండరి, వి.లెనిన్, ఎం .నందం,బి.వెంకటయ్య, కె.నారాయణ, ఆర్ఎస్ రాములు,అమరజీవి చిలకరాజు మారయ్యావారసులు కొమరాజు చంద్రమౌళి, రవి,శ్రవణ్ పాల్గొన్నారు.











# జాతీయం
NATIONAL & GENERAL NEWS


మేఘాలయలో ముఖ్యమంత్రి కాన్రాడ్ కె సంగ్మా తన సంకీర్ణ ప్రభుత్వంలో మంగళవారం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టారు. ఎనిమిది మంది మేఘాలయ శాసనసభ్యులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారని అధికారులు తెలిపారు. ఎన్‌పిపికి చెందిన తిమోతి డి షిరా, బిజెపికి చెందిన సంబోర్ షల్లాయ్, యుడిపికి చెందిన మెట్బా లింగ్డో రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. వైలాద్మికి షిల్లా, సోస్తేనెస్ సోహ్తున్, ఎన్‌పిపికి చెందిన బ్రెనింగ్ ఎ సంగ్మా, హెచ్ ఎస్‌పిడిపికి చెందిన మెథోడియస్ ధఖర్, యుడిపికి చెందిన లహ్కమెన్ రింబుయ్ కూడా మంత్రి మండలిలో చేరారు.కాగా, మంత్రివర్గ విస్తరణ జరగడానికి ముందే సీనియర్ నాయకులు ఎఎల్ హెక్, పాల్ లింగ్డో, అంపరీన్ లింగ్డోతో సహా మొత్తం 12మంది మంత్రులలో ఎనిమిదిమంది రాజీనామా చేసినట్లు తెలిపారు.

### మతమార్పిడి చట్టాలపై 'స్టే విధింపు' కోరుతూ దాఖలైన పిటిషన్లపై...
# రాష్ట్రాల వైఖరిని కోరిన సుప్రీంకోర్టు
### నోటీసులు జారీ
### ఆరు వారాల తర్వాతకు విచారణ వాయిదా



**న్యూఢిల్లీ :** మత మార్పిడి చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం అనేక రాష్ట్రాల వైఖరిని కోరింది. నాయమూర్తులు జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తూ సమాధానాలు అందిన తర్వాత అలాంటి చట్టాల అమలును నిలిపివేయాలనే ప్రార్థనను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. అనంతరం ధర్మాసనం రాష్ట్రాల స్పందనలకు నాలుగు వారాల గడువును ఇచ్చి, అటుపిమ్మట పిటిషన్లు తిరిగి వాదనలు దాఖలు చేసుకోవడానికి అనుమతించింది. అనంతరం ఆరువారాల తర్వాతకు విచారణను వాయిదా వేసింది. ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ప్రస్తుత చట్టంలో చేసిన 'మరింత కఠినమైన' మార్పులను దృష్టిలో ఉంచుకుని, మతమార్పిడి చట్టాలకు వ్యతిరేకంగా పిటిషనర్లలో ఒకరి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది సి.యు. సింగ్‌కు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉత్తర్ ప్రదేశ్ సహా మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, జార్ఖండ్ మరియు కర్ణాటక రాష్ట్రాలు అమలు చేసిన మతమార్పిడి చట్టాల చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. వివాహం లేదా ఇతర మార్గాలలో మత మార్పిడులు జరుగుతున్నాయనే వివాదాస్పద అంశంపై సీనియర్ న్యాయవాదుల వాదనలను విన్నది. ఈ విషయంలో అత్యవసర పరిస్థితి గురించి సీనియర్ న్యాయవాది సింగ్ నొక్కిచెప్పారు. మతాంతర వివాహం చేసుకున్న ఏ వ్యక్తికైనా బెయిల్ అసాధ్యం అవుతుంది అని హెచ్చరించారు. అనేక రాష్ట్రాలు ఇప్పటికే ఈ చట్టాన్ని ఆమోదించాయని ప్రధానంగా ప్రస్తావించారు. ఈ విషయానికి సంబంధించి రాజస్థాన్ తాజాగా చట్టాన్ని ఆమోదించింది అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో థర్డ్ పార్టీలలో ఫిర్యాదులు దాఖలు చేయడానికి సవరణలు ప్రవేశపెట్టబడ్డాయని న్యాయవాది సింగ్ చెప్పారు. దీనివల్ల చర్చి పరిశీలనలతో పాటు మతాంతర వివాహాలలో 'భారీగా వేధింపులకు' దారితీస్తుంది, అంతేకాదు ఇక్కడ గుంపులు జోక్యం చేసుకుంటాయి. స్పెషల్ లీవ్ పిటిషన్ల(ఎస్‌ఎల్‌పి)లో దాఖలు చేసిన సవరణ దరఖాస్తులను అనుమతించాలని సింగ్ కోరారు. మరోవైపు, సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ మధ్యప్రదేశ్ ఆమోదించిన చట్టం కొనసాగించడంపై 'మధ్యంతర స్టే' విధించాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఉత్తర్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలో ఇలాంటి చట్టాలపై స్టే కోసం దాఖలు చేసిన దరఖాస్తులు ఉన్నాయని న్యాయవాది రిందా గ్రోవర్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అడిషనల్ సొలిసిటర్ జనరల్ కె.ఎం.నటరాజ్ మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాల తరపున తాత్కాలిక ఉపశమనాన్ని వ్యతిరేకిస్తూ 'మీరు మూడు నాలుగు సంవత్సరాల తర్వాత అకస్మాత్తుగా స్టే కోసం దాఖలు చేస్తారు. మేం మా సమాధానాలను దాఖలు చేస్తాం' అని అన్నారు. 'ఇది మోసపూరిత మతమార్పిడో, కాదో ఎవరు కనుక్కుంటారు?' అని ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ప్రశ్నించారు. ఈ కేసులో కమ్యూనికేషన్‌ను క్రమబద్ధీకరించడానికి కోర్టు పిటిషనర్ల తరపున న్యాయవాది శ్రిష్టిని నోడల్ కౌన్సెల్‌గా, ప్రతివాద రాష్ట్రాల తరపున న్యాయవాది రుచిరను నోడల్ కౌన్సెల్‌గా నియమించింది.

### 'వంటారా' మాదిరిగానే...
## అన్ని కేసులూ పరిష్కారమవుతాయా?
### 'సుప్రీం'లో కేసు క్లోజ్ చేసిన మరుసటి రోజు కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరామ్ రమేష్ ఎద్దేవా
### రహస్య సీల్డ్ కవర్ వ్యాపారమా? అని ఆశ్చర్యం వ్యక్తం



**న్యూఢిల్లీ :** ప్రత్యేక దర్యాప్తు బృందం క్లీన్ చిట్ ఇచ్చిన తర్వాత జూలాజికల్ రెస్క్యూ, పునరావాస కేంద్రం 'వంటారా'పై కేసును సుప్రీంకోర్టు ము గించిన ఒకరోజు అనంతరం కాం గ్రెస్‌నేత జైరామ్ రమేష్ మంగళవార ం ఆ విషయమై స్పందించారు. ఒక వేళ అన్ని కేసులను కూడా ఇంత త్వరగా, వర్గీకృతంగా పరిష్కరించి ఉండాల్సింది కదా అని వంటారాపై సుప్రీంకోర్టు కేసును ముగించిన తర్వాత ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, మాజీ కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి కూడా అయిన జైరామ్ రమేష్ మాట్లాడుతూ సుదీర్ఘ జాప్యాలకు నిలయమైన భారతీయ న్యాయవ్యవస్థ తనకు నచ్చినప్పుడల్లా శరవేగంతో కదులుతుంది అని సుతిమెత్తటి వ్యాఖ్యలు చేశారు. '2025 ఆగస్టు 25న అత్యున్నత న్యాయస్థానం వంటారా వ్యవహారాలపై ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) నియమించి విచారణకు ఆదేశించింది. జామ్‌నగర్‌లో 'రిలయన్స్ ఫౌండేషన్' ఒక వన్యప్రాణుల సంరక్షణ, పునరావాస కేంద్రం 'వంటారా'ను నెలకొల్పింది. ప్రత్యేక దర్యాప్తు బృందం తన సభ్యులతో వంటారాను పరిశీలించి 2025 సెప్టెంబరు 12న తన నివేదికను సమర్పించారు' అని జైరామ్ రమేష్ చెప్పారు. ప్రత్యేక దర్యాప్తు బృందం తన నివేదికను ఒక సీల్డ్ కవర్‌లో 2025 సెప్టెంబరు 15న సమర్పించింది. కాగా సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందం సిఫార్సులను అంగీకరించి కేసును క్లోజ్ చేసింది. 2025 ఆగస్టు 7న దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం (పిల్) ద్వా రా ఇది ప్రేరేపించబడిందని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరామ్ రమేష్ ఎత్తిచూపారు. ఈ 'మర్మమైన సీల్డ్ కవర్ వ్యాపారం' ! లేకుండానే అన్ని కేసులను ఇంత త్వరగా, స్పష్టంగా పరిశీలించి, పరిష్కరించిఉంటే బాగుండేదని జైరామ్ రమేష్ అన్నారు. సుప్రీంకోర్టు సోమవారం తన ప్రత్యేక దర్యాప్తు బృందం వంటారాకు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని అంగీకరిస్తూ ఇందులో చట్ట ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేసింది.

### వాణిజ్య సమస్యల పరిష్కారంపై
# అమెరికా—భారత్ చర్చలు ప్రారంభం




**న్యూఢిల్లీ:** అమెరికా—భారత్ ప్రధాన వాణిజ్య సంప్రదింపులకర్తల మధ్య మంగళవారం న్యూఢిల్లీలో సంభాషణలు ప్రారంభమయ్యాయి. ఐతే రెండు దేశాలమధ్యా ఇవి ఆరో విడత సంప్రదింపులుగా మాత్రం పరిగణించకూడదని భారత వాణిజ్యమంత్రిత్వశాఖ సీనియర్ అధికారి ఒకరు స్పష్టత ఇచ్చారు. ఇప్పటివరకూ ఉన్నతస్థాయీ వాణిజ్య అధికార ప్రతినిధులు ఐదు విడతల సంప్రదింపులు పూర్తి చేశారు. ఆరో విడత సంప్రదింపులు ఇంకా ప్రారంభం కాలేదు.రెండు దేశాలకు చెం దిన వాణిజ్యశాఖల ఉన్నతస్థాయీ అధికారులు వారం వారం దృశ్యమాధ్యమ పద్ధతి ద్వారా చర్చలు కొనసాగిస్తున్నారని కూడా సీనియర్ అధికారి చెప్పారు. రెండు దేశాలమధ్యా వాణిజ్య సమస్యలను పరిష్కరించుకోవడం అంత కష్టమైన విషయం కాదని ట్రంప్ ప్రకటించిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా సానుకూలంగా స్పందించడంతో ఈ చర్చల పునఃప్రారంభానికి మార్గం ఏర్పడింది. ఉక్రేన్‌లో రష్యా యుద్ధం కొనసాగించడానికి పరోక్ష కారణం, ఆ దేశం నుండి భారత్ ముడి చమురు కొనుగోలు చేయడమేనని అమెరికా ఆరోపించడంతో రెండు దేశాలమధ్యా వాణిజ్య సమస్యలు ప్రారంభమయ్యాయి. ఐతే జాతీయ ప్రయోజనాలు, మార్కెట్ గణాంకాల ప్రాతిపదికపై రష్యా నుండి ఇంధన సేకరణ చేస్తున్నట్లు భారతదేశం తన వైఖరిని సమర్థించుకుంటూ వస్తున్నది. సకల వాణిజ్య ఒప్పందాల ద్వారా దేశ రైతుల ప్రయోజనాలు, పాడిపరిశ్రమ ప్రయోజనాలు, సూక్ష్మ, చిన్న,మధ్యతరమా పరిశ్రమలను సంరక్షించుకోవడంకోసమే లక్ష్యమని భారత్ వాదిస్తున్నది.
దక్షిణ—మధ్యాసియా ప్రతినిధిగా అమెరికా తరపున పనిచేస్తున్న బ్రెండన్ లించ్, భారత్ తరపున ప్రధాన సంప్రదింపులకర్త, కేంద్ర వాణిజ్యమంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఈ సంభాషణల్లో పాల్గొన్నారు. భారీ సుంకాలు భారత్‌పై విధించడంవల్ల సమస్యలు తలెత్తిన నేపథ్యంలో వాటిని పరిష్కరించుకోవడానికి రోజం తా వారిద్దరూ సంభాషణలు చేశారు. భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించిన తర్వాత వాణిజ్య సంభాషణల నిమిత్తం అమెరికా తరపు ఉన్నతస్థాయీ అధికారి భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ట్రంప్ విధించిన యాభై శాతం దారుణ సుంకాలు అన్యా యం, అసంబద్ధంగా భారత్ విమర్శిస్తున్నది. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై సంప్రదింపులు జరపాలని రెండు దేశాల అగ్రనాయకులు తమ కిందిస్థాయీ ఉన్నతాధికారులకు గడచిన ఫిబ్రవరినెలలో ఆదేశాలు జారీ చేశారు. నిర్ణీత ప్రకారం ఈ ఏడాది చివరినాటికి తొలిదశ సంప్రదింపులు ముగించాల్సి ఉంది. ఇప్పటివరకూ ఐదువిడతల సంప్రదింపులు పూర్తి కాగా, ఆరోవిడత వాణిజ్య చర్చలు ఆగస్టు 25 నుండి 29వ తేదీ వరకూ జరగాల్సి ఉన్న తరుణంలో భారత్‌పై భారీస్థాయిలో ట్రంప్ సుంకాల భారం మోపడంతో ఈ చర్చలు వాయిదాపడ్డాయి.

## భక్తుల డబ్బు కల్యాణ మంటపాల నిర్మాణానికి కాదు
### మదురై బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు నిరాకరణ

**న్యూఢిల్లీ :** దేవాలయాలకు భక్తులు సమర్పించే డబ్బులు కల్యాణ మంటపాల నిర్మాణానికి కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆలయ నిధులను ప్రభుత్వ నిధులుగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టుకు చెందిన మదురై బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు నిరాకరించింది. తమిళనాడు లోని ఐదు దేవాలయాలకు చెందిన నిధులతో రాష్ట్రంలోని వివిధ ఆలయాల ప్రాంగణాల్లో కల్యాణ మంటపాల నిర్మాణానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై పిటిషనర్లు మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ తమిళనాడు సర్కారు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కల్యాణ మంటపాల ఏర్పాటు కోసం భక్తులు తమ డబ్బును ఆలయాలకు ఇవ్వరు. ఆలయ అభివృద్ధి వంటి వాటికోసం ఇస్తుంటారు. ఒక ఆలయ ప్రాంగణంలో పెళ్లి జరుగుతుంటే.. అక్కడ అసభ్యకరమైన పాటలు ప్లే చేస్తుంటే.. అది సరైనదేనా? అని ప్రశ్నించింది. ఆ డబ్బును విద్య, వైద్యం వంటి దాతృత్వ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే బాగుంటుందని సూచించింది. తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా వేసింది.

### చొరబాటుదారులపై మోదీ ప్రచారం
# ప్రజాదృష్టి మళ్లింపు వ్యూహమే...
### ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్ ఆరోపణ

**పాట్నా :** బిహార్‌లో చొరబాట్లకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న వ్యాఖ్యలు ప్రజా దృష్టిని మళ్లించేందుకు చేస్తున్న వ్యూహాలను ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బిహార్ అధికార్ యాత్రను ప్రారంభించడానికి పొరుగున ఉన్న జెహానాబాద్ జిల్లాకు బయలుదేరే ముందు యాదవ్ పాట్నాలో విలేకరులతో మాట్లాడారు. సోమవారం పూర్నియాలో జరిగిన ర్యాలీలో ప్రధాని బిహార్‌లో ప్రతిపక్ష పార్టీ చొరబాటుదారులకు రక్షణకవచంగా మారిందని పేర్కొనడంపై మీ స్పందన ఏమిటని తేజస్విని విలేకరులు ప్రశ్నించగా పై విధంగా ఆయన స్పందించారు. బిహార్‌లో చొరబాటుదారులు ఉన్నారని అనుకుంటే మీరు (మోదీ) 11 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు, అంతేకాకుండా, మీరు (బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ) రాష్ట్రాన్ని 20 సంవత్సరాలుగా పాలిస్తున్నారు' కదా చరి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిహార్‌లో పాలక వర్గం ఒక్క చొరబాటుదారుడిని కూడా గుర్తించగలిగిందా అని అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'గత సంవత్సరం జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పుడు వారు ఇదే విధంగా లేవనెత్తిన ఒక మోసపూరితమైన విషయం ఇది అని నేను ఆనాడే చెప్పాను. ఇప్పుడు వారు దాని గురించి మరచిపోయారు' అని యాదవ్ పేర్కొన్నారు. చొరబాటు సమస్యను ప్రజా దృష్టిని మళ్లించేందుకు తెరపైకి తెచ్చారని, మంచి పాలన అందించడంలో, ప్రజలకు ఉద్యోగాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, వారి ఫిర్యాదులను త్వరగా, సమర్థవంతంగా పరిష్కరించడంలో ఎన్‌డిఎ తన వైఫల్యాన్ని గ్రహించిందని మాజీ డిప్యూటీ సిఎం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఎన్‌డిఎ కూటమిని ఓడిస్తుందన్నారు. విద్య, మందులు, ఉద్యోగాలు, ఫిర్యాదుల పరిష్కారం, సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందేశంతోనే తాను బిహార్ అధికార్ యాత్రను ప్రారంభిస్తున్నానన్నారు.

### రూ.1,000కోట్ల విలువైన మద్యం సిండికేట్
# చైతన్య బఘేల్ నడిపినట్లు ఇడి వెల్లడి

**రాయ్‌పూర్:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్‌కేసులోఛత్తీస్‌గఢ్‌మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్ కుమారుడు చైతన్య బఘేల్‌ను ఇడి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తమ దర్యాప్తులో చైతన్య బఘేల్ రూ.1,000కోట్ల విలువైన మద్యం సిండికేట్‌ను నడిపినట్లు గుర్తించామని పేర్కొంది. ఈ సిండికేట్‌ను నిర్వహించడానికి దాని సభ్యులకు అప్పటి ఐఎఎస్ అధికారి అనిల్, వ్యాపారవేత్త అన్వర్ ధేబర్ సహకరించినట్లు ఇడి ఆరోపించింది.సిండికేట్ సేకరించిన అన్ని అక్రమ నిధుల ఖాతాలు, పంపిణీకి సంబంధించిన విషయాలను చైతన్య చూసుకునేవాడని ఇడి ఆరోపించింది. ఇక్కడ వచ్చిన ఆదాయాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు, పార్టీ కార్యకలాపాలకు వినియోగించేవాడని తెలిపింది. మరికొందరు రాజకీయ నేతలకుకూడాఈకుంభకోణంతో సంబంధం ఉందని.. త్వరలో వారిపైనా చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఈ కేసులో మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి నిందితుల మొబైల్ ఫోన్లను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. ఛత్తీస్‌గఢ్‌లో భూపేశ్ బఘేల్ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్న సమయంలో 2019—2022లో రూ.2,500 కోట్ల మద్యం కుంభకోణం జరిగిందని.. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కేసు నమోదుచేసినఇడిఇటీవలమాజీసిఎం నివాసంలో సోదాలు చేపట్టింది. ఆ సమయంలో చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఇడి ఆయనను అరెస్టుచేసింది.

## పాల ఉత్పత్తుల రేట్లను తగ్గించిన మదర్ డెయిరీ

**న్యూఢిల్లీ :** వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్లలో కీలక మార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. జిఎస్‌టిలోని అత్యధిక పన్ను శ్లాబులను కేంద్ర ప్రభుత్వం తొలగించింది. ఇకపై 5, 18 శాతం స్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఈ కొత్త పన్ను రేట్లు ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్నాయి. కేంద్రం నిర్ణయంతో అనేక వస్తువుల రేట్లు తగ్గనున్నాయి.ఇందులోభాగంగానే ప్రముఖ డెయిరీ సంస్థ మదర్‌డెయిరీ తాజాగా కీలక ప్రకటన చేసింది. పాల నుంచి నెయ్యి వరకూ అనేక ఉత్పత్తులపై జిఎస్‌టి మార్పులకు అనుగుణంగారేట్లనుతగ్గించనున్నట్లు ప్రకటించింది. వెన్న, నెయ్యి, మిల్క్ ప్రొడక్ట్స్, మజ్జిగ వంటివి 12 శాతం శ్లాబులో ఉండగా.. దీన్ని తొలగించడంతో ఇవి 5 శాతం శ్లాబులోకి చేరనున్నట్లు కేంద్రం ప్రకటించడంతెలిసిందే. ఇందుకు అనుగుణంగా మదర్ డెయిరీ ప్రకటనచేసింది. పాలు, పన్నీర్, బటర్, చీజ్, నెయ్యి, మిల్క్ షేక్స్ వంటి ఉత్పత్తుల రేట్లను తగ్గించి జిఎస్‌టి బెనిఫిట్స్ ప్రజలకు అందిస్తున్నామన్నది.

### ఆన్‌లైన్ జూదం మోసాల కేసులో
## క్రికెటర్స్ ఉతప్ప,యువరాజ్‌సింగ్, నటుడు సోనూసూద్‌ల విచారణ

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ప్రముఖ ఆటగాళ్ళు రోబిన్ ఉతప్ప (39), యువరాజ్‌సింగ్(43)లతోపాటు ప్రముఖ నటుడు సోనూసూద్(52)లను 1xబెట్ యాప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ డి) వచ్చేవారం విచారణ చేస్తుంది. డిజిటల్ ప్లాట్‌ఫాంపై డబ్బుతో జూదం ఆడటంతోపాటు ధనాన్ని అక్రమ మార్గాల్లో తరలించారన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన దర్యాప్తు పరిధిని విస్తరించింది. ఇందులో భాగంగా ఈనెల 22న ఉతప్పను, 23న యువరాజ్‌సింగ్, 24న సోనూ సూద్‌లను విచారణ చేస్తారు. రాబోయే రోజుల్లో మరింతమంది క్రీడాకారులను, సినిమా నటులను, ప్రజలను ప్రభావితం చేసేవారిని, సెలబ్రిటీలను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ కేసులపై పిలిపించి దర్యాప్తు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.హవాలా, బ్యాం కింగ్ మార్గాల ద్వారా ఈ చెల్లింపులు జరుగుతున్నట్లు గుర్తించారు. భారతదేశంలో ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌లను డబ్బుతో ఆడటం నిషేధం, నేరం అనే విషయాలు అసలు ఈ క్రికెటర్లకు, సినీ నటులకు, సెలబ్రిటీలకు తెలుసా? లేదా? అనే విషయాన్ని ఇ.డి అధికారులు స్పష్టంగా అడగదలచుకున్నారు. వారు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారా? తెలియక చేస్తున్నారా? అనే విషయాలను, కంపెనీ లావాదేవీల గురించి కూడా వారి నుండి ఇ డి అధికారులుసమాచారంరాబడతారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై డబ్బుతో జూదం, సంబంధిత ధనం అక్రమ తరలింపు విషయాలపై ఈ ముగ్గురినీ పిలిపించి ప్రశ్నించినట్లు అధికారులు మంగళవారం చెప్పారు. న్యూఢిల్లీలోని డి కేంద్ర కార్యాలయంలో వరుసగా మూడురోజులపాటు వచ్చేవారంలో వారిని వేరు వేరుగా విచారణ చేస్తారు. 1xబెట్ పేరుతో ఉన్న బెట్టింగ్ ఫ్లాట్‌ఫారమ్‌తో ఈ కేసులు ముడిపడి ఉన్నాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖార్ ధావన్, తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎంపి, నటుడు మిమి చక్రవర్తిలను కూడా ఈ కేసుల దర్యాప్తులో భాగంగా ఇడి అధికారులు గడచిన కొద్ది వారాలుగా ప్రశ్నిస్తున్నారు. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా (36), మంగళవారం ఇ.డి అధికారుల ఎదుట హాజరుకాగా, నటి ఊర్వశీ రౌతెలా (31) కూడా మంగళవారం అధికారుల ఎదుట హాజరుకావాల్సి ఉంది. ఈ నటి 1xబెట్ కు భారత్‌లో అంబాసిడర్‌గా పనిచేస్తున్నారు.

#### దేశంలో 22 కోట్లమంది ఆన్‌లైన్ జూదగాళ్ళు

ఆన్‌లైన్‌లోజూదాన్నిడబ్బుతో ఆడటం నిషేధించడానికి ముం దుగా దేశంలో దాదాపు 22 కోట్లమంది యూజర్లు అనేక రకాల బెట్టింగ్ యాప్‌లను ఉపయోగిస్తున్నారు. వీరిలో 11 కోట్లమంది రోజువాదీ జూదగాళ్ళు. మనదేశంలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ వ్యాపారం మార్కెట్ విలువను దాదాపు 100 బిలియన్ డాలర్లుగా అంచనావేశారు. ఈ మార్కెట్ విలువ 30 శాతం వంతున పెరుగుతోంది. భారత ప్రభుత్వానికి 2022 నుండి ఈ ఏడాది జూన్ వరకూ 1,524 కంపెనీలు వ్యాపారం కోసం దరఖాస్తులు చేసుకున్నాయి.
కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఈ విషయం ప్రకటించింది. సైప్రస్‌దేశాన్ని ప్రధాన కేంద్ర కార్యాలయంగా చేసుకుని పనిచేస్తున్న 1xబెట్ గ్యాంబ్లింగ్ కంపెనీ 2007 నుండీ భారత్‌లో పనిచేస్తూ భారీసంఖ్యలో మధ్యతరగతి,ఎగువమధ్యతరగతి వర్గాలను వ్యసనపరులుగా మార్చింది. యూరప్‌లోని నెదర్లాండ్స్‌దేశంలో అంతర్భాగంగా ఉండే క్యూరాకో అనే ద్వీపదేశం నుండి 1xబెట్ గ్యాంబ్లింగ్ కంపెనీ లైసెన్సు పొంది మనదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.


**పాస్‌పోర్ట్ పోయినది**

నేను, **మహమ్మద్ అజహరుద్దీన్ తండ్రి ఇక్బాల్,** ఇ.నెం. 1-9-61/33/A2/2, విజయ కాలనీ, సూర్యాపేట. నా ఒరిజినల్ **పాస్‌పోర్ట్ నెం. Z2994293.** నేను తేది: 05.09.2025న సూర్యాపేట నుండి హైదరాబాద్‌కు వెళ్లేందుకు విజయకాలనీ నుండి బైక్‌పై హైటెక్ బస్‌స్టాండ్‌కు వెళ్తుండగా మార్గం మధ్యలో నా పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎవరికైనా దొరికినచో పై చిరునామాకు తెలియజేయగలరు. సెల్: 8466982219

ఇట్లు
**మహమ్మద్ అజహరుద్దీన్**
విజయ కాలనీ, సూర్యాపేట.



SHRIRAM Finance **వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03UB 8115 | Naseer Ahmed Shaik | AL GURU 1211 FBT | 2017 |
| 2 | TS03UD 4989 | Suresh Kasarla | APE XTRA LDX BS6 CNG | 2023 |
| 3 | AP15TA 1566 | Anusha Bakki | TATA LPT 2515 TURBO FBT | 2009 |
| 4 | TS03UC 0536 | Naseer Ahmed Shaik | AL E COMET 1214 FBT | 2017 |
| 5 | TS02FI 0542 | Anurdha Merugu | ERTIGA VDI BS4 DIESEL 7 SEATER | 2013 |
| 6 | TS06UC 8193 | Venkanna Alakuntla | TATA LPK 2523 FBT | 2019 |
| 7 | TS09FH 4448 | Ranjith Solthi | ERTIGA VDI BS4 DIESEL 7 SEATER | 2018 |
| 8 | TS03UC 8256 | Ganesh Lunavath | ESCORTS 439 DS PLUS PT | 2020 |
| 9 | TS24TA 1629 | Naseer Ahmed Shaik | EICHER PRO 3018 BS6 FBT | 2023 |

**AUCTION DATE 20-09-2025**
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును
**SHRIRAM FINANCE LIMITED**
D No :19-11-409/3. 1st floor, Beside GMR Gokul Appartments Shambunipet, Warangal - 506002, Cell 9989809938, 9000298883



**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలకు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**టెండర్ నోటీసు నెం. NED/E-19 & 20/2025-26 తేది: 12.09.2025** PUB/1136

www.ireps.gov.in లో ఈ క్రింది ఇ-టెండర్లకు ఆఫర్లు ఆహ్వానించబడ్డాయి.

క్ర.నెం.: 01 **టెండర్ నెం.:** NED/E- 19/2025-26 **పని పేరు:** ముద్ఖేడ్ స్టేషన్-ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్స్ వద్ద 30 పడకల సామర్థ్యం గల కొత్త బహుళ అంతస్తుల రన్నింగ్ రూమ్ ఏర్పాటు. **సుమారు ఖర్చు (రూ.):** 48,15,897.80/- **బిడ్ సెక్యూరిటీ (రూ.):** 96,300/- **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు **పూర్తయిన కాలం:** 12 నెలలు www.ireps.gov.in వద్ద అందుబాటులో ఉంది, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ కింద. ముగింపు తేదీ మరియు సమయం: 06.10.2025 యొక్క 15:00 గంటలు

క్ర.నం.: 02 **టెండర్ నంబర్:** NED/E-20/2025-26 **పని పేరు:** దీనికి సంబంధించి విద్యుత్ ఏర్పాట్ల ఏర్పాటు 1) హిమాయత్‌నగర్ స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫారమ్‌ల మొత్తం పొడవును కవర్ చేయడానికి ప్లాట్‌ఫారమ్ యొక్క విస్తరణ. 2) భోకర్ స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫారమ్‌ల మొత్తం పొడవును కవర్ చేయడానికి ప్లాట్‌ఫారమ్ యొక్క విస్తరణ. **సుమారు ఖర్చు(రూ.):** 60,45,617.50/- **బిడ్ సెక్యూరిటీ (రూ.):** 1,20,900/- **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు **పూర్తికాలం:** 12 నెలలు అందుబాటులో ఉంది: www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ కింద **ముగింపు తేదీ మరియు సమయం:** 06.10.2025 యొక్క 15.00 గంటలు

టెండర్ డాక్యుమెంట్ కోసం, అర్హత ప్రమాణాల వివరాలు, ప్రత్యేక షరతులు మొదలైనవి పైన పేర్కొన్న విధంగా మా వెబ్‌సైట్‌ను సందర్శించండి. ఆఫర్ సమర్పించే ముందు ఆన్‌లైన్‌లో ఏదైనా దిద్దుబాటు ప్రచురించబడిందో లేదో తనిఖీ చేయాలని సూచించబడింది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (Elec.), నాందేడ్**

**నెం.NW/148/WIII/టెండర్ నోటీసు/ 2025-26 తేదీ:15.09.2025.** PUB/1137

ఈ క్రింది పనికి టెండర్లు పిలిచారు. పని వివరాలు ఇక్కడ ఉన్నాయి:

క్ర.నం.: 01 **టెండర్ నం.:** T-202526-3- 062 అథారిటీ: Co-ord **పని వివరణ:** సీనియర్ DEN/W/NED అధికార పరిధిలోని PSC గిర్డర్ బ్రిడ్జిల కోసం క్రెడిల్ టైప్ ఇన్‌స్పెక్షన్ ప్లాట్‌ఫారమ్‌ల ఏర్పాటు. **టెండర్ విలువ:** రూ. 46597474.66 **బయానా డబ్బు:** రూ. 383000.00 **పూర్తి కాలం:** పన్నెండు నెలలు **టెండర్ ఫారమ్ ధర:** రూ.0

క్ర.నం.: 02 **టెండర్ నం.:** T-202526-3- 063 అథారిటీ: Co-ord **పని వివరణ:** బాస్మత్ గూడ్స్ షెడ్‌లో 650x11 చదరపు మీటర్ల అన్ని వాతావరణ COP కేటాయింపు. **టెండర్ విలువ:** రూ. 81107710.04 (బూ) **బయానా డబ్బు:** రూ. 555500.00 **పూర్తి కాలం:** తొమ్మిది నెలలు **టెండర్ ఫారం ధర:** రూ.0

క్ర.నం.: 03 **టెండర్ నెం.:** T-202526-2- 064 అథారిటీ: Co-ord **పని వివరణ:** నాందేడ్ డివిజన్: DEN/NE/NED అధికార పరిధిలో PSC గిర్డ్ వంతెనల కోసం క్రెడిల్ రకం తనిఖీ ప్లాట్‌ఫారముల ఏర్పాటు. **టెండర్ విలువ:** రూ. 73878840.02 **బయానా డబ్బు:** రూ. 519400.00 **పూర్తి కాలం:** ఆరు నెలలు **టెండర్ ఫారం ధర:** రూ.0

క్ర.నం.: 04 **టెండర్ నెం.:** T-202526-2- 065 అథారిటీ: Co-ord **పని వివరణ:** ఆదిలాబాద్‌లో ఆల్ వెదర్ COP, CC అప్రోచ్ రోడ్, లైటింగ్ ఏర్పాట్లు, CCTV మరియు బౌండరీ వాల్, మర్చంట్ & హమాల్ గదులకు మెరుగుదల. (అన్ని వాతావరణ COP మాత్రమే). **టెండర్ విలువ:** రూ. 71433583.94 **బయానా డబ్బు:** రూ. 507200.00 **పూర్తి కాలం:** తొమ్మిది నెలలు **టెండర్ ఫారం ధర:** రూ.0

క్ర.నం.: 05 **టెండర్ నం.:** T-202526-2- 066 అథారిటీ: Co-ord **పని వివరణ:** నాందేడ్ డివిజన్: గూడ్స్ షెడ్ సౌకర్యాలు మరియు అన్ని వాతావరణ COP (650M x 10M ) at GL - 2 at మాల్టెక్డి. (ఆల్ వెదర్ COP మాత్రమే) **టెండర్ విలువ:** రూ. 71433583.94 **బయానా డబ్బు:** రూ. 507200.00 **పూర్తి కాలం:** తొమ్మిది నెలలు **టెండర్ ఫారం ధర:** రూ.0

క్ర.నం.: 06 **టెండర్ నం.:** T-202526-2- 067 అథారిటీ: Co-ord **పని వివరణ:** వాషిమ్ గూడ్స్ షెడ్ వద్ద గూడ్స్ ప్లాట్‌ఫారమ్‌కు ఆనుకొని CC రోడ్డుతో కూడిన మీడియం లెవల్ గూడ్స్ ప్లాట్‌ఫారమ్ ఏర్పాటు. **టెండర్ విలువ:** రూ. 83607842.69 **బయానా డబ్బు:** రూ. 568000.00 **పూర్తి కాలం:** తొమ్మిది నెలలు **టెండర్ ఫారం ధర:** రూ.0

క్ర.నం.: 07 **టెండర్ నెం.:** T-202526-2- 068 అథారిటీ: Co-ord **పని వివరణ:** SWI-నాందేడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని పాత KVS భవనాన్ని కమ్యూనిటీ హాల్‌గా మార్చడం. SWII-డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని సర్వీస్ భవనాలు మరియు DOC కాలనీకి మొత్తం మెరుగుదల, అంటే వెనుక వైపు భవనాల పైకప్పు లీకేజీకి మరమ్మతులు, అల్మారా, కార్యాలయాలలో విభజనలను అందించడం మరియు DOCలో డ్రైనేజీ మరియు మురుగునీటి వ్యవస్థ, ఫుట్‌పాత్‌తో పాటు రోడ్డు మెరుగుదలలు మొదలైనవి. SWIII-రెండు సంవత్సరాల పాటు DOC/NEDలో పచ్చిక మరియు తోట నిర్వహణను ప్రతిపాదించారు. SWIV-నాందేడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ టాయిలెట్లు, కారిడార్లు, సాధారణ ప్రాంతాల నిర్వహణ. **టెండర్ విలువ:** రూ. 38855137.56 **బయానా డబ్బు:** రూ. 344300.00 **పూర్తి కాలం:** ఇరవై నాలుగు నెలలు **టెండర్ ఫారం ఖర్చు:** రూ.0

క్ర.నం.: 08 **టెండర్ నెం.:** T-202526-2- 069 అథారిటీ: Co-ord **పని వివరణ:** మాల్టెక్డి వద్ద GL-2 వద్ద గూడ్స్ షెడ్ సౌకర్యాలు మరియు అన్ని వాతావరణాలకు (650Mx10M) అందించడం- (అన్ని వాతావరణ COP తప్ప) **టెండర్ విలువ:** రూ. 57509863.84 **బయానా డబ్బు:** రూ. 437600.00 **పూర్తి కాలం:** పన్నెండు నెలలు **టెండర్ ఫారమ్ ఖర్చు:** రూ.0

**టెండర్ నం.:** T-202526-3-062, T-202526-3-063, T-202526-2-064, T-202526-2-065, T-202526-2-066 **పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు కోసం):** ఉక్కు తయారీ మరియు నిర్మాణంతో కూడిన ఏదైనా పని: FOB లేదా స్టీల్/కాంపోజిట్ గిర్డర్ వంతెనలు లేదా స్టీల్ కాంపోజిట్ గిర్డర్ లేదా ఇండస్ట్రియల్ షెడ్ లేదా పిఎఫ్ షెల్టర్ (స్టీల్) లేదా మైక్రోవేవ్/హెచ్‌టి టవర్‌తో లేదా కూడిన వంతెనలు లేదా ఆర్‌ఓబి లేదా స్టీల్ మెంబర్ల భర్తీ/ స్టీల్ గిర్డర్ల బ్రిడ్జిలపై మరమ్మతులు లేదా గిర్డర్ల వంతెనలపై స్టీల్ స్లీపర్లు. **టెండర్ నం.:** T-202526-2-067, T-202526-2-068, T-202526-2-069 **పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు కోసం):** ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ పనులు / జోనల్ పనులు మినహా).
పైన పేర్కొన్న అన్ని టెండర్లు 13.10.2025న 15:00 గంటలకు మూసివేయబడతాయి.

**A1437 సీనియర్ DEN/Co-ord/నాందేడ్**

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# మోదీజీ ! ఇన్ని మాటలేల?

ప్రజాపక్షం
17-09-2025, బుధవారం

ప్రధాని నరేంద్ర మోదీ మామూలుగానే వాగాడంబరి; ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలొస్తున్నా ఆర్నెల్ల ముందునుంచే ఆ రాష్ట్రం చుట్టూ ప్రదక్షిణలు చేయటం, నోటికొచ్చిన వాగ్దానాలు చేయటం ఆయనకు అలవాటు. ఇక శిలాఫలకాల (శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు) ఆవిష్కరణ, వేలకోట్ల రూపాయల ప్రాజెక్టుల వాగ్దాన పరంపరలు వెన్నతో పెట్టిన విద్య. గత పదేళ్లుగా చూసుకుంటే ఎన్నికలకు ముందు ఆయన ఏ రాష్ట్రానికెళ్లినా ఆ చేతికి ఎముకే లేదన్నట్లు పదుల వేల కోట్ల రూపాయలు ప్రకటిస్తుంటారు. వచ్చే సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే స్వరాష్ట్రం గుజరాత్‌లో మోదీజీ ఇప్పటినుంచే తీరికలేనని యాత్రలు, వాగ్దానాలు చేస్తున్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్ జాతుల వైషమ్యాలు, ఘర్షణలతో రెండేళ్లుగా అల్లకల్లోలంగా ఉంటే – దేశదేశాలు తిరిగే మీరు మణిపూర్ సందర్శించి ఆ ప్రజలకు ఎందుకు సాంత్వన చేకూర్చారని ప్రతిపక్షాలు ఎన్నిసార్లు ప్రశ్నించినా జవాబు చెప్పని ప్రధాని నాలుగురోజుల క్రితం తీరిక చేసుకుని వెళ్లారు. వెళ్లటం హర్షించదగిందే. కాని ఆ బాధితులకు మాత్రం ఊరట కలిగించలేకపోయారు. అంతకుముందురోజు మిజోరం సందర్శించి అద్భుతమైన రైలుమార్గం ప్రారంభించారు. సంతోషం. అయితే ఆ మార్గంతోనే అభివృద్ధి పలుగులు తీస్తుందనటమే చిత్రం. ఈశాన్య భారత్‌లోని 8మంది అక్కచెల్లెళ్లు (రాష్ట్రాలు) వెనుకబాటుతనంలో ఉండటానికి బాధ్యత అంతా కాంగ్రెస్ పార్టీదేనట. ఎంత సులభంగా నింద వేస్తారు. అస్సోం మొదలు అనేక రాష్ట్రాల్లో ఆదిమతెగల జాతి వైరాలను, సాయుధ తిరుగుబాట్లను శాంతపరిచి ఒప్పందాల సాధన, అమలుకు ఎన్ని సంవత్సరాలు పట్టిందో మోదీజీకి అర్థమై ఉండదు. అధికారం సంపాదించటం ఎలా అనే యావ తప్ప శాంతి, భౌతిక అభివృద్ధి మీద తగినంత దృష్టి లేదు.

ఈశాన్య రాష్ట్రాలతోపాటు తూర్పు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, బిహార్‌లను కాషాయ ఛత్రం కిందకు తెచ్చుకోవటం మోదీ–అమిత్‌షా గేమ్ ప్లాన్. ముస్లిం బూచి పనిచేయటం లేదు. మహారాష్ట్ర, కర్నాటకల్లోలాగా ఎంపికచేసిన నియోజకవర్గాల్లో ఓటరు జాబితాలను తారుమారు చేసే పథకం బిహార్‌లో ఫలప్రదమవుతుందో లేదో చూడాలి. పదుల లక్షల సంఖ్యలో ఓట్ల తగ్గింపు ఐదారు జిల్లాల్లోనే ఉంది. రాహుల్‌గాంధి ముమ్మరమైన ప్రచారాందోళన ద్వారా బిజెపి పనుపున ఎన్నికల కమిషన్ ఆడుతున్న ఓటరు వెన్నుపోటు నాటకాన్ని బట్టబయలు చేశారు. ఠలాయించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ సుప్రీంకోర్టు ముందేకాదు, ప్రజాక్షేత్రంలో కూడా విమర్శలపాలవుతున్నారు. ప్రధానమంత్రి మోదీజీ తాజా బిహార్ పర్యటనలో 'చొరబాటు దారులపై' ధ్వజమెత్తారు. తాను ఎర్రకోట మీదే చెప్పినట్లు, సరిహద్దు రాష్ట్రాల్లో బెడదగా తయారైన చొరబాటుదారులను గుర్తించి, తరలించేందుకు కమిషన్‌ను నియమిస్తానన్నారు. బిహార్, బెంగాల్, అసోంలలో చొరబాటుదారులవల్ల అక్కడిప్రజలు తమ అక్కచెల్లెళ్లు, కుమార్తెలకు భద్రత లేకుండా పోయిందని భావిస్తున్నారని ప్రధాని అన్నారు.

బిహార్‌లో అయితే ఆత్మగౌరవం, గుర్తింపుకు కూడా ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రధాని చెబుతున్న స్థాయిలో చొరబాటుదారులు ఉంటే వారిని దేశంలోనికి రానిచ్చెందెవరు? మోదీగారి బిఎస్‌ఎఫ్, భద్రతా దళాలేకదా? అయినా ఎన్నికల దాకా వారెందుకు గుర్తుకు రాలేదు. ఈ పాపాన్నంతా కాంగ్రెస్, ఆర్‌జెడి నెత్తిన వేసి రాజకీయ లబ్ధిపొందటమే మోదీజీ అసలు ప్రయోజనం. ఆ ప్రతిపక్షాలు చొరబాటుదారుల్ని ఆహ్వానించాయి, ఆశ్రయమిచ్చాయి, ఓటర్ల జాబితాలో చేర్చి ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయన్నది ఆయన నిందారోపణ.

అసోంలో విదేశీయుల గుర్తింపుకోసం దశాబ్దం పైబడి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం పూర్తికాలేదు – ఎప్పటికి పూర్తవుతుందో చెప్పగలిగినవారు లేరు. ఈ మధ్య అసోం, మరికొన్ని హిందీ రాష్ట్రాలనుంచి బెంగాలీ మాట్లాడే ముస్లింలను పట్టుకుని బంగ్లాదేశీయులని పంపించారు. వారిలో కొందరు భారతీయులుగా రుజువు చేసుకుని తిరిగి వచ్చారు. ఇది బెంగాల్‌లో బిజెపికి ఎదురుతన్నింది. అందువల్ల సమస్యలు పరిష్కరించవలసిందే. కాని ఎన్నికలు అందుకు సరైన సమయం కాదు.

# ఆసియా ఖండపు సోక్రటీస్ : పెరియార్



డాక్టర్ దేవరాజు మహారాజు


''ఇంగ్లాండులో బ్రాహ్మణులు లేరు. శూద్రులుగానీ, అస్పృశ్యులు గానీ లేరు. రష్యాలో కులం, మతం, అదృష్టాలు లేవు. అమెరికాలో బ్రహ్మముఖం నుండి గానీ, పాదాల నుండి గానీ పుట్టిన వాళ్లు లేరు. జర్మనీలో దేవుడు ఆహారం తీసుకోడు. టర్కీలో దేవుడు పెండ్లి చేసుకోడు. ఫ్రాన్స్‌లో ఆయన పన్నెండు లక్షల విలువైన ఆభరణాలు ధరించడు. ఈ దేశాలలో ప్రజలు తెలివైన వాళ్లు. బుద్ధిమంతులు. వారు, వారి, ఆత్మగౌరవాన్ని వదులుకోవాలని అనుకోరు. వారి దృష్టి కేవలం హక్కుల సాధన మీద, జాతీయ భద్రత మీద, అభివృద్ధి మీద మాత్రమే ఉంటుంది. మరి, మన దేశానికీ ఎందుకీ హేయమైన దేవుళ్లూ–మత ఉగ్రవాదం''? – అని ఆవేదన చెందారు పెరియార్ రామసామి. జనంలోని అమాయకత్వాన్ని, మూఢ నమ్మకాల్ని, అర్థం లేని సంప్రదాయాల్ని దునుమాడినవాడు. ద్రవిడ ఉద్యమ పితామహుడైన ఇరోడ్ వెంకటప్ప రామసామి (17, సెప్టెంబరు, 1879–24 డిసెంబరు 1973) అందించిన స్ఫూర్తి దేశానికే పరిమితం కాలేదు. అది ఖండాంతరాలకు పాకింది. THE PROPHET OF NEW AGE అనీ, తూర్పు, దక్షిణ ఆసియా ఖండపు సోక్రటీస్ – అనీ యునెస్కో గుర్తించి ఆయనకు ఒక ప్రశంసా పత్రం అందించింది.

1977లో మద్రాస్ హైకోర్టుకు ఒక పిటిషన్ వచ్చింది. తమిళనాడులో పెరియార్ విగ్రహాల కింద రాసిన వాక్యాలు ప్రమాదకరంగా ఉన్నాయనీ, అవి ప్రజల ధార్మిక భావనల్ని దెబ్బతీస్తున్నాయని, అందువల్ల వాటిని వెంటనే తొలగించాలన్న ఆదేశాలు కోర్టు ఇవ్వాలని– ఆ పిటిషన్ సారాంశం! అందుకు కోర్టు స్పందించింది. వాదనలు, ప్రతివాదనలు విన్న తరువాత ఇలా తీర్పిచ్చింది. ఇరోడ్ వెంకటప్ప రామసామి పెరియార్ ఏ ఆలోచనా ధోరణితో ఉండేవాడో, ఆ ఆలోచనలనే ఆయన విగ్రహం కింద చెక్కించి పెట్టారు. అందులో తప్పేముంది? పెరియార్ చెప్పని మాటలు ఆయన విగ్రహం కింద చెక్కించలేదు కదా? ఇష్టమైన వారే చదువుకుంటారు. ఇష్టం లేని వారు మానేస్తారు. అందులో బలవంతం ఏమీ లేదు కదా? ఇంకా అభ్యంతరం ఎందుకూ? అని కోర్టు ప్రశ్నించింది. 'పెరియార్ విగ్రహం కింద చెక్కించి పెట్టిన వాక్యాలు తొలగించనవసరం లేదు' అని కోర్టు తీర్పు చెప్పింది. విగ్రహాల కింద అమర్చిన ఫలకాల మీద పెరియార్ మాటలు ఇలా ఉన్నాయి–

''దేవుడు లేడు–దేవుడు లేనే లేడు! దేవుడు ఉన్నాడనుకుని దేవుణ్ణి సృష్టించిన వాడు మూర్ఖుడు. ఆ భావాన్ని ప్రచారం చేసేవాడు దుర్మార్గుడు. ఇక దేవుణ్ణి పూజించే వాడయితే పరమ నికృష్టుడు.''

దేవుణ్ణి దృష్టిలో ఉంచుకుని పెరియార్ రామసామి ఒక పదిహేను ప్రశ్నలు సంధించాడు. అవి ఆ కాలంలోనే సమాజాన్ని అతలాకుతలం చేశాయి. దేవుణ్ణి అమితంగా ఆరాధించేవారు ఆ ప్రశ్నలు తెలుసుకోకపోవడమే మంచిది. అనవసరంగా వారు, వారి మనోభావాలు దెబ్బ తీసుకోకపోతేనే మంచిది. నిజాల్ని నమ్మేవారు, వాస్తవం తెలుసుకుందామని అనుకునే వారు మాత్రమే పెరియార్ ప్రశ్నల గురించి తెలుసుకోవాలి. ఆ ప్రశ్నలు నిత్య నూతనం – దేవుడికి పెరియార్ సంధించిన ప్రశ్నలు ఇలా ఉన్నాయి.

1. నువ్వేమైనా పిరికివాడివా? ఎవరికీ కనబడకుండా ఎందుకు దాక్కుంటావూ? ఎవరి ముందుకూ ఎందుకు రావూ?
2. రాత్రింబవళ్లు పూజలు, అర్చనలు చేయించుకుంటూ ఉంటావు. పొగిడించుకోవడమంటే నీకు అంత ఇష్టమా?
3. యేం? నీకు అంత ఆకలిగా ఉంటుందా? జనాల నుండి ఎప్పుడూ మిఠాయి, పాయసం, పాలు, నెయ్యి స్వీకరిస్తూనే ఉంటావూ?
4 నువ్వేమైనా మాంసాహారివా? నోరు లేని పశువుల్ని ఎప్పుడూ బలికోరుతూ ఉంటావూ?
5. నువ్వేమైనా బంగారంతో వ్యాపారం చేసేవాడివా? నీ గుళ్లల్లో ఎక్కడికక్కడ లక్షల టన్నుల బంగారం నొక్కేసుకుంటావ్?
6. నువ్వేమైనా వ్యభిచారివా? ఆలయాల్లో దేవదాసీలను ఉంచుకుంటావ్?
7. ఇంత బలహీనుడివా? నీ ఎదుట రోజూ సమాజంలో జరుగుతున్న రేప్‌లు, శారీరక హింసలు ఆపలేకపోతున్నావ్?
8. నువ్వేమైనా మూర్ఖుడివా? ప్రపంచంలో ఇంత పేదరికం ఉంటే, సమయానికి ఇంత ముద్ద దొరకని పేదలుంటే, అన్నీ చూస్తూ కూడా అన్నం, పాలు, నెయ్యి, నూనె అన్నీ నదుల్లో పారబోయిస్తున్నావ్?
9. నువ్వేమైనా చెవిటివాడివా? అకారణంగా చనిపోతున్న మనుషుల ఆర్తనాదాలు, బలత్కారానికి గురి అవుతున్న పసికూనల ఏడ్పులు, పెడబొబ్బలూ వినిపించడం లేదా?



10. నువ్వేమైనా గుడ్డివాడివా? రోజూ ఇన్నిన్ని అపరాధాలు జరుగుతూ ఉంటే – నీకేమీ కనిపించడం లేదా?
11. నువ్వేమైనా టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యావా? ధర్మం పేరుతో ప్రతి రోజూ లక్షల మందిని చంపిస్తున్నావూ?
12. లేక నువ్వే ఓ మతోన్మాదివా? ఉగ్రవాదివా? నిన్ను చూసి అందరూ భయపడుతూ ఉండాని కోరుకుంటున్నావా?
13. నువ్వేమైనా మాటలు రాని మూగవాడివా? ఏ విషయం గూర్చీ ఒక్క మాట కూడా మాట్లాడవు. కోట్ల మంది లక్షల ప్రశ్నలు గుప్పిస్తున్నా, నీ దగ్గర దేనికీ ఒక్క సమాధానమైనా ఉండదా?
14. నేవ్వేమిటీ? అవినీతిలో అంతగా మునిగిపోయావా? పేద సాదలకు ఎప్పుడైనా, ఏమైనా ఇచ్చావా? ఇవ్వక పోగా, వారు పశువుల్లాగా కష్టపడి సంపాదించిందంతా తెచ్చినీ కోసం ఖర్చు చేస్తున్నారే? నీకేమీ అనిపించడం లేదా?
15. నువ్వెంత మూర్ఖుడివో ఇక్కడే తెలుస్తోంది. అసలు నీ అస్థిత్వాన్నే ఒప్పుకోని మాలాంటి నాస్తికుల్ని పుట్టించావ్. మాతో నానా విధాలుగా తిట్లు తింటున్నావ్ –మాతో రకరకాల విమర్శలు చేయించుకుంటున్నావ్?

పెరియార్ సంధించిన ఈ ప్రశ్నలకు దేవుడు ఎలాగూ సామాధానమివ్వలేదు. వకాల్తా పుచ్చుకుని శివాలూగేవారైనా చెప్పాలి కదా? చెప్పలేదు– పెరియార్ కాలం నుండి ఈ నాటిదాకా ఎవరూ ముందుకు రాలేదు. మనోభావాలు దెబ్బతిన్నాయని యాగీ చేయడమో, ప్రత్యర్థుల మీద బూతుల వర్షం కురిపించడమో కాదు కావల్సింది. సంధించిన ప్రశ్నలకు అర్థముందా లేదా? ఉంటే మనం కూడా ఆవిధంగా ఎందుకు ఆలోచించడం లేదూ అని ఆత్మవిమర్శ చేసుకోవాలి. బూజు పట్టిన భావజాలాన్ని మార్చుకునే ప్రయత్నం చేయాలి.

ఆత్మాభిమానం గల హేతువాదిగా పెరియార్. భారతీయ సమాజంలోని నిచ్చెనమెట్ల కులవ్యవస్థను తీవ్రంగా నిరసించాడు. అధిక సంఖ్యాకులు శూద్రులుగా అవమానాలకు గురికావడం, మరికొంత మంది అస్పృశ్యులుగా బానిసలకన్నా హీనంగా బతకడం ఆయన సహించలేక పోయాడు. తన పేరుతో కులాన్ని తెలిపే 'నాయకర్'ను వదిలేశాడు. ఆత్మగౌరవద్రవిడ ఉద్మమానికి రూపకల్పన చేశాడు. 'వివేకం ఏ మాత్రం లేని జంతువుల్లో విభజనలు లేవు. బ్రాహ్మణ కుక్క, శూద్ర కుక్క, పరియ(అస్పృశ్య) కుక్క అని విడివిడిగా లేవే? గాడిదల్లో, కోతుల్లో ఇలాంటి విభజనలు లేవే?' –అని పెరియార్ ఆవేదన చెందాడు. హేతువాదమంటే ఏమిటో తెలియని పక్షుల్లో క్రిమికీటకాల్లో విభజనలు లేవు. మరి మనిషి ఆలోచించగల మేధావి కదా? ఇంత నీచమైన విభజన చేసి, అధిక సంఖ్యాకుల్ని ఎందుకు హింసిస్తున్నట్టూ? బ్రాహ్మణుడికి గౌరవనీయ స్థానమెందుకూ? అతని కాళ్ళు కడిగి ఈ నీళ్ళు తాగడమెందుకూ? పెళ్ళిళ్ళలో, శోభానకార్యక్రమాల్లో, నామకరణం, గృహప్రవేశం–బతుకులో, చావులో బ్రాహ్మణుడికి ఆధిపత్యపాత్ర ఎందుకుందీ? ఎక్కడి నుంచో వలసవచ్చి ఇక్కడి మూలవాసుల మీద, ద్రావిడుల మీద అధికారం వెలగబెడుతున్న ఈ ఆర్య బ్రాహ్మణులు కుట్రలు బట్టబయలు చేయకుండా ఇంకా నిశ్శబ్దంగా భరిస్తూ ఉండాలా? అని ప్రశ్నించాడాయన! బ్రాహ్మణులు చెప్పారనే కదా? వారుచేసిన కుట్రలు గ్రహించకుండా, నిర్జీవ ప్రతిమలకు భజనలు చేస్తూ బతుకు బాగుపడుతుంది – అని అనుకుంటున్నా రు. అలా ఎన్నటికీ జరగదు. పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాల్సిందే!

కొంతకాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెరియార్, అక్కడ బ్రాహ్మణాధిక్యతను భరించలేక బయటికొచ్చాడు. గాంధీతో తీవ్రంగా విభేదించాడు. గాంధీ మోసపూరితంగా హిందూధర్మాన్ని పరోక్షంగా ప్రచారం చేశాడనీ అన్నారు పెరియార్. అస్పృశ్యులు బావుల్లోని నీళ్ళుతాగొద్దంటే, వారికోసం విడిగా బావులు ఏర్పాటు చేయాలన్నాడు. ఆలయ ప్రవేశం కావాలంటే, వారికోసం విడిగా ఆలయాలు నిర్మించాలన్నాడు– గాంధీ. అంతేగాని మనుషులంతా ఒక్కటి అనే భావనలోకి ఆయన రాలేదు. జనాన్ని రానీయలేదు. అందుకే పెరియార్ వేదాల్ని కాల్చేయాలని, విగ్రహాల్ని పగులగొట్టాలని ప్రజలకు సూచించాడు. స్వయంగా తనే వినాయకుడి మట్టి విగ్రహాల్ని తెచ్చి, రోడ్డు మీదికి విసిరికొట్టి –ఇలా చేయడం వల్ల కనీసం రోడ్లయినా బాగుపడతాయని సూచించాడు.

1952లో రాజాజీ 'కుల కల్విథిట్టమ్' అనే పేరుతో ఒక నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాడు. అది కులవారసత్వాన్ని కొనసాగించే ఒక పథకం! అందులో –ఉదయం పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటారు. మధ్యాహ్నం నుండి ఇళ్ళకు వెళ్ళి వారి తల్లిదండ్రుల దగ్గర వారి కుల వృత్తిని నేర్చుకుంటారు. వడ్రంగి –వడ్రంగి పని, కంసాలి–కంసాలి పని నేర్చుకుంటే, బ్రాహ్మణ పిల్లలు మంత్రోచ్ఛారణ నేర్చుకోవాలి. కాలం గడుగుస్తున్న కొద్దీ, విద్యావకాశాలు మెరుగవుతున్న కొద్దీ –పెరియార్ లోగుట్టు గ్రహించాడు. కుల విభజనని సమర్థించే ఈ నూతన విద్యావిధానం అనర్థదాయకమని పెరియార్ తీవ్రంగా వ్యతిరేకంచాడు. రాజాజీయే స్వయంగా 1954లో ఆ విద్యా విధానాన్ని విరమించుకున్నాడు. రాజాజీ తర్వాత ముఖ్యమంత్రిగా వచ్చిన కామరాజ్ ఆ విద్యావిధానాన్ని పూర్తిగా నిషేధించాడు. పెరియార్ జస్టిస్ పార్టీ ప్రారంభించక ముందు 1926–32 మధ్య కాలంలో మలేసియా, యూరోప్, సోవియెట్ యూనియన్ వంటి అనేక దేశాలలో విస్తృతంగా పర్యటించాడు. తను చేపట్టిన ఆత్మగౌరవ ఉద్యమం గురించి, నిరీశ్వరవాదం గురించి ప్రసంగించాడు. 1944లో దానిపేరు ద్రవిడ కజగం–గా మార్చాడు. ఇటీవల సనాతన ధర్మంమీద తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు దేశంలో ఎంతదుమారం లేపాయో మనం చూశాం. అంటే పెరియార్ భావజాలం ఆయన మరణానంతరం కూడా ప్రశ్నలు రేకెత్తిస్తూనే ఉందన్నమాట! మనువాదుల్ని వణికిస్తూనే ఉందన్నమాట!! ఈ అత్యాధునిక కాలానికి కూడా పెరియార్ అవసరం ఇంకా చాలానే ఉంది. యునెస్కో ఆయనను 'దక్షిణ ఆసియా సోక్రటీస్' అని ఊరికే అనలేదు. ఒక సత్యాన్ని సత్యంగా నిరూపించడానికి సోక్రటీస్ ప్రాణాన్ని త్యాగం చేశాడు. పెరియార్ జీవితాంతం అవహేళనకు గురయ్యాడు –సత్యశోధనలో! సత్యస్థాపనలో!!

*(17 సెప్టెంబర్. పెరియార్ జయంతి)*

*(కవి రాజు త్రిపురనేని రామస్వామి జాతీయ పురస్కార తొలిగ్రహీత)*

# ఇది ముమ్మాటికీ తెలంగాణ విలీనమే...

## హైదరాబాద్ సంస్థానం విలీనంలో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి పాత్ర శూన్యం



బండి సుధాకర్ గౌడ్
టిపిసిసి అధికార ప్రతినిధి
99123 71755

1948లో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమయ్యే నాటికి ఇంకా పుట్టనే పుట్టని భారతీయ జన తా పార్టీ ... ఇవాళ ముందుకొచ్చి తెలంగాణ విలీనమా? విమోచనా? అని రచ్చ చేయడమంటే, నిస్సిగ్గుగా, చరిత్రను వక్రీకరించడమే. వాస్తవాలను మరిచి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నాయకులు దేశంకోసం పోరాటాలు చేసి, ఆత్మ బలిదానం చేసిన నాయకుల పేర్లను వాడుకొని వారి ఆత్మఘోషకు కారకులవుతున్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 33ఏళ్లకు ఆవిర్భవించింది భారతీయ జనతా పార్టీ. భారత స్వాతంత్ర్య సమరంలోగానీ, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోగానీ ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిల పాత్ర ఏమీ లేదని చరిత్రను చదివితే తేటతెల్లమవుతున్నది. 1948లో భారతీయ జనతాపార్టీ లేదు, ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ వారెవరూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొనలేదు, వారికి సంబంధమే లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1947 ఆగస్టు 15 తర్వాత దేశమంతటా ఆనందోత్సాహాలు నెలకొన్నప్పటికీ హైదరాబాద్ రాష్ట్రం మాత్రం స్వతంత్రంగానే కొనసాగింది. నిజాం పాలకుడు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తన రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేయకుండా ప్రత్యేకంగానే ఉంచే ప్రయత్నం చేశాడు. దీంతో హైదరాబాద్ రాష్ట్రంలోని ప్రజలంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నిజాం పాలనలో రజాకార్లు ప్రజలపై హింసాత్మక దాడులు చేయడం మొదలుపెట్టారు. ఈ హింసను అరికట్టడంలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నుంచి స్వామి రామానంద తీర్థ తదితరులు, ఆంధ్ర మహాసభ నుంచి మాడపాటి హన్మంతరావు, రావి నారాయణ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, సురవరం ప్రతాప రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, దాశరథి కృష్ణమాచార్య, సూసర్ల శ్రీరామ నర్సింహ, పులిజాల వెంకట రంగారావు, కాళోజీ నారాయణరావు, బత్తిని మొగిలయ్య గౌడ కొండా వెంకట రంగారెడ్డి, వట్టికోట ఆల్వార్ స్వామి, తదితర అనేకమంది వీర తెలంగాణ యోధులు సాయుధ రైతాంగ పోరాటం చేశారు. ఈ సుదీర్ఘ ధిక్కార పోరాటాన్ని గమనించిన ఇండియన్ యూనియన్ ప్రభుత్వం జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో ఒక రాజకీయ పరమైన నిర్ణయం తీసుకున్నది. ఫలితంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో మేజర్ జనరల్ జయంత్ నాథ్ చౌదరి పర్యవేక్షణలో ఆపరేషన్ పోలో సైనిక చర్యను ప్రారంభించి, ఖాసీం రజ్వీ అరాచకాలకు అడ్డుకట్టవేసి, హైదరాబాద్ రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకున్నది. దీంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎదుట నిజాం పాలకుడు మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగిపోగా, హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో భాగంగా కలుపుకొన్నారు. చరిత్ర, వాస్తవాలన్నీ ఇలా ఉంటే,ఆనాటికి ఇంకా పుట్టనే పుట్టని భారతీయ జనతా పార్టీ ... ఇవాళ ముందుకొచ్చి తెలంగాణ విలీనమా? విమోచనా? అని రచ్చ చేయడం వారి దివాళాకోరు తనానికి ఖచ్చితంగా నిదర్శనమే. 1925లో ఏర్పాటైన ఆర్‌ఎస్‌ఎస్ హెగ్డేవార్, సావర్కర్, గోల్వాల్కర్ లు ఏకంగా భారత యువత స్వాతంత్ర్య సమరంలో పాల్గొని తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారంటే ఇవాళ మనందరికీ ఆశ్చర్యం కలగక మానదు. ఇది చరిత్ర చెబుతున్న నిజం. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నాయకులు మాత్రం దేశంకోసం బలిదానం చేసిన నాయకుల పేర్లను వాడుకొంటుంటే వారి ఆత్మలు ఘోషిస్తున్నాయి. 1948లో అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించారు. దీంతో 1951లో జనసంఘ్ పేరుతో పార్టీని తెరపైకి తెచ్చి, దాని రూపాంతరంగా 1980లో భారతీయ జనతాపార్టీని నెలకొల్పారు. దేశంకోసం ఎవరు పనిచేశారో, స్వార్థ రాజకీయాల కోసం ఎవరు పనిచేస్తున్నారో ఇపుడు చెప్పండి. చరిత్ర అంటే చెరిపేస్తే చెరగని సత్యం. దాచేస్తే దాగని నిజం. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి పాత్ర లేకున్నా మతతత్వాన్ని రెచ్చగొట్టి లబ్ధి పొందాలనే బిజెపి ప్రయత్నాలు వృథా ప్రయాసగానే మిగిలిపోతాయి. ఎవరు అవునన్నా, కాదన్నా సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినమే.

# సురవరం... నిత్య సూర్యోదయం..!

ఆయన
అస్తమించారని...
పత్రికలన్నీ..
ప్రధాన శీర్షికల ఉపరితలాన
ఎరుపెక్కిన పద విన్యాసాల
అక్షర ప్రవాహాలై ప్రతిధ్వనిస్తుంటే
నాకు ఆశ్చర్యమేసింది...!


సురవరం సార్...
జన మనసుల విప్లవ గగనాన
సూర్యోదయపు స్ఫూర్తి గీతమై
ప్రజా హక్కుల పోరాటాన
గళమెత్తిన స్వర ప్రభంజనమై..
జీవన తరంగాల
ప్రకాశమంతా కమ్యూ'నిజమై'..
తనువంతా 'గాంధీ ఆసుపత్రిలో'
పరిశోధనా నిమిత్తమై...

ఆస్తి మొత్తం పేద పిల్లల
వైజ్ఞానిక విద్యా ప్రభావితమై..
నవతరపు హృదయాల్లో
లౌకిక తత్వపు అరుణారుణవనమై...
ఇలా...ఇల అంతటా..
ఓ సాహస ఉద్దీప శిఖరమై
ఉద్యమిస్తూనే ఉన్నారు..!
తెలంగాణ నినాదాల
వెలుగుల పద్య కిరణాల కవిత్వమై
అను నిత్యం సామాన్యుని
పక్షాన పోరాడే చైతన్య
తారల సమూహమై
వామపక్ష భావజాల
తత్వపు నవ్య పథాన
దిక్సూచి యంత్రమై
విజయలక్ష్మి గుండె గుడిలో
కామ్రేడ్ సమర రథపు
ప్రేమ చిహ్నమై
సమానతపు కలల తీరాన
నిలువెత్తు నిగ్రహమై
విగ్రహమై నిలిచే ఉన్నారు..!

సుధాకర గాత్ర గాంభీర్యానికి
యువతరపు ప్రేరణ వందేమాతరానికి...
అస్తమయ నీడలంటవు..!
మరణ జ్వాలలు మండవు..!!

అనునిత్యం ఉదయిస్తూనే
మనందరి చిరునవ్వుల
ఇంద్రధనుస్సుగా విప్లవిస్తూనే
మళ్లీ మళ్లీ పుడుతూనే ఉంటారు
మరణం లేకుండానే..!

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536




చలో చండీఘడ్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)

**25వ కాంగ్రెస్**

**21–25 సెప్టెంబర్, 2025**

**చండీఘడ్ (పంజాబ్)**

## 20వ కాంగ్రెస్, (హైదరాబాద్, 2008)

ఈ జాతీయ మహాసభ (కాంగ్రెస్) 2008 మార్చి 23–27 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగింది. యుపిఎ ప్రభుత్వానికి పార్టీ తోడ్పాటు కొనసాగుతున్నప్పటికీ వైరుధ్యాలు పెరుగుతున్నాయి. పార్టీకి స్వతంత్ర ప్రతిష్టను, ప్రజాపునాదిని నిర్మించుకోవటంపై ఎక్కువగా దృష్టి సారించాలని కాంగ్రెస్ వక్కాణించింది. ప్రజా సంఘాల పునాదిని విస్తరించాలని నిర్ణయించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి అనుకూలంగా సిపిఐ నిర్ణయం తీసుకుంది ఈ మహాసభలోనే.

ఎ.బి.బర్ధన్ ప్రధాన కార్యదర్శిగా, సుధాకరరెడ్డి డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ఇదిలావుండగా పార్టీ కాంగ్రెస్ అనంతరం అమెరికాతో అణుశక్తి సహకార ఒప్పందం సమస్యపై యుపిఎ ప్రభుత్వంతో కమ్యూనిస్టులకు భిన్నాభిప్రాయాలు పెరుగుతూ వచ్చాయి. అధిక ధరలు, నిరుద్యోగం తదితర అంశాలను చూపుతూ అమెరికాతో అణు ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ వామపక్ష సంఘటన మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి తోడ్పాటు ఉపసంహరించింది. అయితే అమెరికాతో అణు సహకారం కోసం తన పదవిని ఫణంగా పెట్టటానికైనా సిద్ధపడిన మన్మోహన్‌సింగ్ 2008 జులై 22న లోక్‌సభలో తాను ప్రవేశపెట్టిన విశ్వాసతీర్మానాన్ని 275–256 ఓట్లతో నెగ్గారు. 10మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు. ములాయంసింగ్ సమాజ్‌వాదిపార్టీ తోడ్పాటుతో, భాగస్వామ్యంతో ప్రభుత్వం కొనసాగింది.

యుపిఎ పాలనలో అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్న మధ్యతరగతుల్లో ఈ అణు ఒప్పందం ఘటనతో డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు ఆదరణ పెంపొందగా, కమ్యూనిస్టులకు ప్రజాదరణ తగ్గింది. కమ్యూనిస్టులు ప్రజాసమస్యలపై ముందునుండి పోరాటాలు చేయకుండా, అణు ఒప్పందాన్ని పూర్తిగా వ్యతిరేకించటం ప్రజల మనోభావాలకు వ్యతిరేకమవుతుందని భావించి ప్రభుత్వానికి తోడ్పాటు ఉపసంహారణకు వాటిని కారణాలుగా చెప్పారనే భావన ఏర్పడింది. 2009లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు పూర్తి మెజారిటీ ఇవ్వటాన్ని అణు ఒప్పందంపై తన వైఖరికి ప్రజల మద్దతుగా భావించారు మన్మోహన్ సింగ్. అయితే మరో ఐదేళ్ల తదుపరి ప్రజలు అధికారాన్ని నరేంద్రమోదీ నాయకత్వంలో పచ్చి మితవాద, మతవాద పార్టీ బిజెపికి అప్పగించారు. అది వేరు విషయం.

## 21వ కాంగ్రెస్ (పట్నా, 2012)



సిపిఐ 21వ జాతీయ మహాసభ (కాంగ్రెస్) 2012 మార్చి 27–31 తేదీల్లో పట్నాలో జరిగింది. రాజకీయ తీర్మానం, రాజకీయ సమీక్ష నివేదిక, నిర్మాణ నివేదికలను అది చర్చించింది. సభ్యత్వరుసుము, కార్యదర్శుల పదవీకాలం వగైరా అంశాలకు సంబంధించి పార్టీ నిబంధనావళికి కొన్ని సవరణలు ఆమోదించింది. విస్తృతమైన వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యతకు కృషి చేయాలని నిర్ణయించింది. వామపక్ష ఐక్యత మరింత పారదర్శకంగా ఉండాలని కోరుకున్నది.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎ.బి.బర్ధన్‌కు ఘనంగా వీడ్కోలు పలికిన పార్టీ కాంగ్రెస్, కొత్త ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకరరెడ్డిని ఎన్నుకుంది.

## 22వ కాంగ్రెస్ (పుదుచ్చేరి, 2015)

ఈ కాంగ్రెస్ నాటికి దేశ రాజకీయాలు పూర్తిగా మితవాద మలుపు తీసుకున్నాయి. యుపిఎ రెండవ ప్రభుత్వకాలంలో అవినీతి కుంభకోణాలు, అసమర్థ పాలనపై ప్రజల ఆందోళనల నేపథ్యంలో 2014 ఏప్రిల్–మే నెలల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలను ఓడించి తొలిసారి మతోన్మాద భారతీయ జనతాపార్టీకి పట్టం కట్టారు. ఆ ఎన్నికల్లో బిజెపికి 31శాతం ఓట్లతో 282 లోక్‌సభ సీట్లు లభించగా, ఎన్‌డిఎ కూటమికి 336 సీట్లు లభించాయి. వాజ్‌పేయితో కలిసి పార్టీని ఇంత అభివృద్ధిలోకి తెచ్చిన ఎల్.కె.అద్వానీని పక్కనబెట్టి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీని ప్రధాని అభ్యర్థిగా ఆర్‌ఎస్‌ఎస్ నిర్ణయించింది. 75 ఏళ్లు వయస్సును క్రియాశీల రాజకీయాలనుంచి రిటైర్మెంట్ వయస్సుగా అది ఒక లక్ష్మణరేఖ గీసింది. (అయితే ఈ నెలలో ఆ వయోపరిమితిలో ప్రవేశించిన ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భాగవత్, ప్రధాని నరేంద్రమోదీలను కొనసాగిస్తున్నది – అది వేరు విషయం.)

ఈ అధికార మార్పిడి ప్రజలు ప్రజాస్వామికంగా ఎన్నుకున్న ఒక పార్టీనుండి మరో పార్టీకి మారటం వంటిది కాదని కమ్యూనిస్టుపార్టీ నిర్ధారణకు వచ్చింది. కార్పొరేట్ అనుకూల మితవాద, మతవాద శక్తులను అధికారం నుంచి తొలగించాలని, ప్రజల ప్రత్యామ్నాయాన్ని నిర్మించాలని పార్టీ కాంగ్రెస్ పిలుపు ఇచ్చింది. అది కొత్త 'పార్టీ కార్యక్రమం' ఆమోదించింది. శాశ్వత కార్యక్రమం కమిషన్‌ను నియమించింది.

2015 మార్చి 25–29 తేదీల్లో జరిగిన ఈ 22వ పార్టీ కాంగ్రెస్‌కు 819 మంది డెలిగేట్లు, ప్రత్యామ్నాయ డెలిగేట్లు హాజరైనారు.

ఎస్.సుధాకరరెడ్డి ప్రధాన కార్యదర్శిగా, గురుదాస్ దాస్ గుప్తా డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

## 23వ కాంగ్రెస్ (కొల్లాం, 2018)

సిపిఐ 23వ కాంగ్రెస్ 2018 ఏప్రిల్ 25–29 తేదీల్లో కొల్లాం (కేరళ)లో జరిగింది. 810మంది ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐని సంస్థాగత నిర్మాణం రీత్యా, ప్రజా ఉద్యమాల నిర్మాణం ద్వారా పటిష్టవంతం చేయాలని కాంగ్రెస్ వక్కాణించింది. వామపక్ష ఐక్యతను విశాల ఐక్యతకు పోటీ పెట్టరాదని రాజకీయ తీర్మానం స్పష్టం చేసింది. దేశంలో ఆర్‌ఎస్‌ఎస్–బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ లౌకిక, ఫెడరల్ స్వభావాన్ని దెబ్బతీస్తూ హిందూత్వ ఆధిపత్య స్థాపనకై ఏకపక్ష పోకడలు పోతున్నదని విమర్శించింది. దాన్ని అధికారం నుంచి తొలగించేందుకై లౌకిక, ప్రజాతంత్ర, వామపక్ష శక్తులన్నింటి ఐక్యత ఆవశ్యకతను నొక్కిచెప్పింది.

మహాసభ ఎన్నుకున్న నూతన జాతీయ సమితి సమావేశమై ఎస్.సుధాకర్‌రెడ్డిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నుకుంది. కామ్రేడ్ సుధాకర్‌రెడ్డి అనారోగ్యం కారణంగా 2019 జులైలో జాతీయసమితి సమావేశంలో ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా సమర్పించారు. కామ్రేడ్ డి.రాజా ఆ స్థానంలోకి ఎన్నుకోబడ్డారు.

## 24వ కాంగ్రెస్ (విజయవాడ, 2022)

సిపిఐ 24వ జాతీయ మహాసభ (కాంగ్రెస్) 2022 అక్టోబర్ 14 నుంచి 18వరకు విజయవాడలో జరిగింది. 2019 ఏప్రిల్ – మేలో సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ నాయకత్వంలో నరేంద్రమోదీ రెండవ పర్యాయం ప్రధానమంత్రి పదవి చేబట్టాక – రాజ్యాంగ, ప్రజాస్వామిక, ఫెడరల్ విలువలపై హిందూత్వవాదుల దాడి పెచ్చుపెరిగింది. ఆ ఎన్నికల్లో బిజెపికి లోక్‌సభలో సీట్లు పెరిగి (282 నుంచి 333 సీట్లు; ఓట్లు 2014లోని 31శాతం నుంచి 37.36 శాతం) ఏకపక్ష ఆధిపత్య పరిపాలన మొదలుపెట్టింది. కమ్యూనిస్టు పార్టీలకు అతితక్కువ స్థానాలు (సిపిఐ–ఎం.3, సిపిఐ2) లభించాయి. కాంగ్రెస్ సంఖ్యాబలం 52. మైనారిటీల పట్ల వివక్ష, నిందారోపణలు, ఎస్‌సి, ఎస్‌టి, మహిళల హక్కుల్లోకి చొరబాటు, సమాజంలో మతపరమైన విభజన, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, రాజ్యాంగంపై దాడి తరచూ జరుగుతున్నది. ఇదిలా ఉండగా, 2019 నవంబర్ 9న అయోధ్యలోని రామజన్మభూమి–బాబ్రీమసీదు స్థల వివాదం కేసులో సుప్రీం కోర్టు రామజన్మభూమికి అనుకూలంగా చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ముస్లింలకు వేరేచోట 5ఎకరాలు స్థలం కేటాయించాలని ఆదేశించింది. హిందూత్వ శక్తులు పైశాచికానందంతో పెచ్చరిల్లాయి. గోరక్షణ పేరుతో ముస్లింలపై దాడులు, ద్వేష, దూషణ ప్రసంగాలు పెరిగాయి.

ఈ పరిస్థితుల్లో సిపిఐ స్వతంత్రంగా ప్రచారాందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూనే, వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు కృషి చేసింది.

ఇదిలా వుండగా, వ్యవసాయాన్ని కార్పొరేటీకరించే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం 2020 సెప్టెంబర్‌లో పార్లమెంటు ఆమోదం పొందిన మూడు రైతు వ్యతిరేక చట్టాలపై దేశ రైతాంగం తిరుగుబాటు చేసింది. అఖిలభారత కిసాన్ సంఘర్ష సమితి సమన్వయ కమిటీ ఢిల్లీ సరిహద్దులు దిగ్బంధించి సుదీర్ఘ కాలం సాగించిన నిరవధిక ఆందోళన, 2021 నవంబర్ 19న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ వివాదాస్పద రైతు చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించటంతో అప్పటికి ముగిసింది. అయితే పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ గ్యారంటీ ఇస్తామన్న హామీని ప్రధాని నేటివరకు అమలు చేయలేదు. వివిధ రూపాల్లో రైతు ఆందోళన సాగుతోంది. ఈ రైతు ఉద్యమంలో సిపిఐ మార్గదర్శకంలోని అఖిలభారత కిసాన్ సభ సముచిత పాత్ర పోషించింది. మరోవైపున, నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా 10వ వామపక్ష కేంద్ర ట్రేడ్ యూనియన్‌లు, స్వతంత్ర యూనియన్‌లు, అసోసియేషన్‌లు దఫదఫాలుగా విజయవంతంగా దేశవ్యాప్త ఆందోళన సాగిస్తున్నాయి.

ఈ మధ్యలోనే కోవిడ్ మహమ్మారి దేశంపై దాడిచేసి కల్లోలం సృష్టించింది. లక్షల సంఖ్యలో ప్రజలు చనిపోయారు.

ఈ నేపథ్యంలో 2022 అక్టోబర్‌లో జరిగిన సిపిఐ విజయవాడ కాంగ్రెస్ ప్రజా సంఘాలను పటిష్టం చేయాలని, వివిధ విభాగాల ప్రజారాసులను సంఘటితపరిచి ఉద్యమాలు నిర్మించాలని నిర్ణయించింది. ఆర్‌ఎస్‌ఎస్ – బిజెపి దుష్టపాలనకు వ్యతిరేకంగా వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులను ఒక్కతాటిపైకి తేవాలని నిర్ణయించింది.

కామ్రేడ్ డి.రాజాను పార్టీ ప్రధాన కార్యదర్శిగా జాతీయసమితి తిరిగి ఎన్నుకుంది.

## ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధారణ

### పోలీసు కమిషనర్ సాయి చైతన్య



**ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :** ద్విచక్ర వాహనదారులు విధిగాహెల్మెట్ ధరించాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య కోరారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో వెల్‌నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హెల్మెట్లను వెల్‌నెస్ హాస్పిటల్ సిబ్బందికి, పోలీసు సిబ్బంది, వాహనదారులకు పోలీసు కమిషనర్ అందజేశారు. కార్యక్రమంలో వెల్‌నెస్ హాస్పిటల్ యాజమాన్యం తాళ్ల సుమన్ గౌడ్, బొదు అశోక్, ట్రాఫిక్ ఎసిపి మస్తాన్ అలీ, ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, ఆర్ఐ వినోద్, ఎస్ఐ వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## 9 గేట్ల ద్వారా నిజాంసాగర్ నీటి విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న భారీ వరదల కారణంగా ప్రాజెక్టు 9 గేట్లు ఎత్తివేసి 61,542 క్యూసెక్కుల నీటిని మాంజీరాలోకి వదిలిపెడుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు. ప్రధాన పంటకాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీరు వదిలిపెడుతుండగా 9 గేట్ల ద్వారా వదులుతున్న నీటితో కలుపుకుని మొత్తం 62,542 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నామని అధికారులు వెళ్ళడించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405.00 అడుగులు, 17.802 టిఎంసిలకు గాను ప్రస్తుతం 1404.81 అడుగులు, 17.528 టిఎంసిల నీటి నిల్వతో కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

## నూతన బొగ్గు గనులు ప్రారంభించాలి

### ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకట్‌స్వామి



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** సింగరేణిని పరిరక్షించాలంటే నూతన బొగ్గు గనులు ప్రారంభించాలని ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకట్‌స్వామి అన్నారు. సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, బెల్లంపల్లి, మందమర్రి, ఆర్‌జి 3 ఏరియాలను మూసివేస్తామన్న సిఎండి ప్రకటనను ఆయన ఖండించారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని స్టేషన్ వద్ద, శాంతిఖనిలో ఎఐటియుసి జెండాను ఆ శాఖ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సీనియర్‌పులిపాక స్వామిదాసు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిట్టపల్లి వెంకట్‌స్వామి మాట్లాడుతూ స్థానికులకు తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కొత్త బొగ్గు బావులను ప్రారంభించాలని సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాల వల్లే మనం స్వేచ్ఛా జీవితం కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బొంతల లక్ష్మీనారాయణ, కొంకుల రాజేష్, అక్కెపల్లి బాపు, గుండా చంద్రమాణిక్యం, డిఆర్.శ్రీధర్, మేకల రాజేశం, బొల్లం సోని, గుండా సరోజ, రత్నం రాజం, బొంకూరి రామచందర్, బియ్యాల ఉపేందర్, బియ్యాల భవాని, గోలేటి రాయలింగు, మహేందర్ రెడ్డి, ఉప్పులేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన దినోత్సవం అధికారికంగా జరపాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్



**ప్రజాపక్షం/మందమర్రి :** తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు డిమాండ్ చేశారు. మంగళవారం మందమర్రి యూనియన్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో పట్టణ కార్యదర్శి దుర్గరాజు జెండా ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ పట్టణ నాయకులు భీమనాధుని సుదర్శన్, శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘనత సిపిఐదేనని పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరిపి, అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బండారి రాజేశం, జెట్టి మల్లయ్య, బియ్యాల పద్మ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

### ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రహమాన్ డిమాండ్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎం.రహమాన్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలో మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది రెండు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం డిఆర్ఓ పద్మజారాణికి వినతి పత్రం అందజేసారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు మన్నె శివ శంకర్, గ్రామ పంచాయతీ, యూనియన్, జిల్లా కార్యదర్శి వడ్డే అంజనేయులు ,పెంటయ్య ఏసు, దుర్గయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధుల నిర్వహణ

### ఎస్‌పి పరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం/హత్నూర :** అంకితభావంతో విధుల నిర్వహణతో పోలీస్ సిబ్బందికి గుర్తింపు ఉంటుందని జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం హత్నూర పోలీసు స్టేషన్‌ను ఎస్‌పి పరితోష్ ఫంకజ్‌ను సందర్శించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి డిఎస్‌పితో కలసి స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయలని ఎవరకి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్‌పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. గ్రామపెద్దలతో యువతతో సత్ సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. డ్యూటీ పరంగా, వ్యక్తిగతంగా ఏలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవచ్చని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డుల మెయింటనెన్స్ బాగుందని ఎస్‌హెచ్ఒ శ్రీదర్ రెడ్డి, సిబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. ఎస్‌హెచ్ఒ శ్రీధర్‌రెడ్డి, పటాన్ చెర్వు డిఎస్‌పి ప్రభాకర్, జిన్నారం సిఐ నయీం, సిసి విజయ్ పవార్ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాను వీడని భారీవర్షాలు

### రెండు రోజులుగా కుండపోత వర్షం
### వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
### నీట మునిగిన పంటపొలాలు











**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాను భారీవర్షాలు వీడడం లేదు. రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షంతో జిల్లా ప్రజలు అవస్థలు పడుతున్నారు. మెదక్ జిల్లాలోని రేగోడ్ మండలంలో అత్యధికంగా 7 సెంటిమిటీర్ల వర్షం కురిసింది. మండలంలో 5 సెంటిమిటీర్ల వర్షం పడింది. జిల్లాలోని కోల్చారం, హావేలీ ఘనపూర్, పాపన్నపేట్, నర్సాపూర్, పెద్దశంకరంపేట్ (ఏ), మెదక్ మండలం, అల్లాదుర్గం, శంకరంపేట్ (ఆర్), మెదక్ పట్టణంలో వర్షం దంచికొట్టింది. జిల్లా కేంద్రంలో భారీ వర్షాలలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై మోకాల్లోతు వరద పారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల కారణంగా వరి, పత్తి పంటలు నీట మునిగాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కూరగాయల పంటలు సాగు చేస్తున్నా కర్షకులు తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందుతున్నారు. మెదక్ జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీవర్షాలకు చెరువులు మత్తడి దుంకుతున్నాయి. చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారి అలుగు పోస్తున్నాయి. వర్షాల కారణంగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వస్తున్న వరద ప్రవాహం పెరగడంతో సింగూర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంది. దీంతో ప్రాజెక్టు నుంచి 40 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మంజీరా పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. మంజీరా ఉధృతితో ఏడుపాయల అమ్మవారి ఆలయం ముందు నుంచి గంగమ్మ పరుగులు పెడుతుంది. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లు, కల్వర్టులు, వంతెనలు, దెబ్బతిన్న కెనాల్స్‌కు తాత్కాలిక మరమ్మతులు చేపట్టక ముందే మళ్ళీ భారీవర్షాలు మొదలవడంతో జిల్లా అధికార యంత్రాంగంకు పెద్ద సవాల్‌గా మారింది. భారీ వర్షాల నేపథ్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ శ్రీనివాస్ రావు ప్రజలను, అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తుగా తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ జిల్లా ప్రజలకు అండగా నిలుస్తున్నారు.

**రేగోడ్ :** మెదక్ జిల్లా రేగోడ్ మండలంలో సోమవారం రాత్రి నాలుగు గంటల్లోనే 125 మిల్లీమీటర్ల వర్షం నమోదయినట్లు అధికారులు తెలిపారు. భారీవర్షానికి పత్తి, వరి,పెసర పంటలు నీటమునిగాయి. మంగళవారం మధ్యాహ్నం భారీవర్షం రావడంతో మండలంలోని జగిర్యాల కొండాపుర్ చెరువులు అలుగు పారాడంతో అల్లాదుర్గం రేగోడ్ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. రేగోడ్ చౌదర్పల్లి మధ్య రోడ్డుపై వాగు ఉధృతంగా ప్రవహించిచడంతో రాకపోకలు నిలిచిపోయా యి. రేగోడ్ మర్పల్లి మంబోజి చెరువు అలుగు నుంచి నీరు ప్రవహించింది. మంబోజి చెరువు ఉధృతం గా ప్రవహిస్తుండంతో రెవెన్యూ అధికారులు రోడ్లను మూసివేశారు. భారీవర్షాలతో నష్టపోయిన పత్తి, వరి, పెసర, కూరగాయల రైతులను ప్రభుత్వం అదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఎండి సర్దార్ డిమాండ్ చేశారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంది

### కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/భీమారం/నస్పూర్ :** రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లాలె సాగుకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్‌తో కలిసి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం మండలంలో 14 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించబడిందని, ఈ ఏడాది ఇప్పటికే 11 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని చెప్పారు. అవసరాన్ని బట్టి మరో మూడు నాలుగు రోజుల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో యూరియాను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న ఎరువులను వ్యవసాయానికి మాత్రమే వినియోగించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్న భోజనంలో పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతున్నారో లేదో పర్యవేక్షించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన సరుకులు, తాజా కూరగాయలు వాడాలని, వంట సిబ్బంది పరిశుభ్రత పాటించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. ఈ నెల 17న నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో రాజస్వ మండల అధికారి లోకేశ్వర్‌రావు, పలు శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమానికి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమానికి వచ్చే వారికి తాగునీరు, అల్పాహారం, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భూభారతి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటాదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం సాలూర తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహాతో కలిసి మండలంలో భూభారతి అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. వివరాలను తహసీల్దార్ శశిధర్‌ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా అన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక వైద్యసేవలు

### ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిని తనిఖీ కలెక్టర్ అభిలాష



**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత,శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు సేకరించారు. అనంతరం లాబొరేటరీ, స్కానింగ్ కేంద్రం, ఇన్ వార్డు, అవుట్‌వార్డు, ఆపరేషన్ థియేటర్, ఓపి వార్డు, బాలింతల వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలని ఆదేశించారు. ప్రసవాల సమయంలో ఎటువంట నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులతో మృదువుగా, శ్రద్ధగా వ్యవహరించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపటాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు,సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, వైద్యులు,సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యావ్యవస్థ పటిష్టతకు సహకారం

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ పటిష్టతకు పిఆర్టియు సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం గజ్వేల్‌లో ఉపాధ్యాయుడు మహమ్మద్ గఫార్ పదవీ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, శాసనమండలి పిఆర్‌టియు అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, సంఘ జిల్లా బాధ్యులు ఇంద్రసేనారెడ్డి, శశిధర శర్మలతో కలిసి ఆయన మాట్లాడారు. పాఠశాల విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా ఉపాధ్యాయులు ఆంగ్ల మాధ్యమంలోనే మాట్లాడే విధంగా దృష్టి పెట్టాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల జీవన పరిణామ క్రమాన్ని మార్చిన ఘనత పిఆర్టియు సంఘానికి దక్కుతుందన్నారు. చుక్కా రామయ్య స్ఫూర్తితో ఉపాధ్యాయుడు సమాజహితం కోసం పాటుపడాలని కోరారు. పండగ వాతావరణంలో పదవీ విరమణ పొందుతున్న మహమ్మద్ గఫార్ సంఘ పటిష్టతలో భాగస్వాములు కావాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు ముందుండి పోరాటం చేస్తుందన్నారు. టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు, 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం, సిపిఎస్ రద్దు, ఖాళీ పోస్టుల భర్తీ, పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన తదితర సమస్యల పరిష్కారం కోసం సిఎం రేవంత్‌రెడ్డిపై ఒత్తిడి పెంచుతామని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నిమ్మ రంగారెడ్డి, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, మండల శాఖ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, లింగం గౌడ్, మాజీ అధ్యక్షులు వేమారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు పోలీస్ సేవలు : ఎస్‌పి



**ప్రజాపక్షం/నిర్మల్ :** ప్రజల భద్రతకు, ముఖ్యంగా మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, సైబర్ నేరాలను అరికట్టడానికి కృషి చేయాలని జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో నేరాలను నియంత్రించాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వంటి కొత్త రకం మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైన వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు వివరించారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్‌పి జానకి షర్మిల ఆదేశించారు.

## వంద రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేయాలి

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** వంద రోజుల్లో రోడ్డు పని పూర్తి చేయకపోతే ధర్నా చేపట్టుతామని మెదక్ ఎంపి రఘునందన్‌రావు హెచ్చరించారు. మంగళవారం జిల్లాలోని రామచంద్రపురం బిహెచ్ఇఎల్ చౌరస్తా పక్కన ఉన్న నాలాను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌తో కలిసి మెదక్ ఎంపి రఘునందన్‌రావు పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మెదక్ ఎంపిగా ఏడాది కాలం నుంచి బిహెచ్ఇఎల్ చౌరస్తా నుంచి సుల్తాన్ పూర్ మెడికల్ డివైజ్ పార్కు వరకు రోడ్డు కోసం పేపర్ వర్క్ చేసి జీహెచ్ఎంసి అధికారులు దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. అధికారుల మీన మేషాలతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. నెల రోజులుగా జిహెచ్ ఎంసి కమిషనర్ కర్ణన్ వెంట పడడంతో ఈ రోజు క్షేత్ర స్థాయిలో ఆయనతో కలిసి పర్యటించారు. నాలాతో పాటు రోడుకు ఇరువైపుల ఉన్న ఎన్ క్రోచ్ మెంట్లను తొలగించి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. వంద రోజుల్లో రూ.వంద కోట్లతో రోడ్డు పనులు పూర్తి చేయాలని, లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

## ప్రజాపాలన దినోత్సవానికి సర్వం సిద్ధం

### కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లను మంగళవారం మెదక్ ఆర్‌డిఒ రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, డిఎస్‌పి ప్రసన్నకుమార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరుకానున్నారని తెలిపారు. పోలీస్ గౌరవ వందనం, పతాకావిష్కరణ అనంతరం ముఖ్యఅతిథి సందేశం ఉంటుందన్నారు. పోలీస్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో ప్రజా పాలన దినోత్సవానికి ఎటువంటి లోటు పాట్లు తలెత్తకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ యోగా పోటీలకు కానిస్టేబుల్ శ్రీలత



**ప్రజాపక్షం/రామగిరి :** ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగా విభాగం పోటీలకు పెద్దపల్లి జిల్లా జిడికే2 టౌన్ సర్కిల్ పరిధి కమాన్పూర్ పోలీస్ స్టేషన్ మహిళ కానిస్టేబుల్ కూరపాటి శ్రీలత ఎంపికైంది.8వ కాలనీ నివాసి అయినా కూరపాటి శ్రీలత ఫిబ్రవరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో రెండవ స్థానంలో నిలిచి రజత పతకం పొందారు. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీనకు ట్రైనింగుకు వెళుతున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ శ్రీనివాస్ తో కలిసి అభినందిస్తూ శాలువాతో సన్మానించి, అక్టోబర్ నెల 13 నుండి 17 వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే భారతదేశ స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించి తెలంగాణ రాష్ట్రంతో పాటు పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ పేరు నిలబెట్టాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇండ్ల మంజూరు కోసం ఆందోళన చేయడం సరికాదు



**ప్రజాపక్షం/ముత్తారం :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఆందోళన కార్యక్రమాలు చేయడం సరికాదని, ఇందిరమ్మ గృహాల మంజూరు కోసం అధికారులు విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు మం జూరు చేస్తారని ఎసిపి రమేష్ అన్నారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీ రాంపూర్ గ్రామానికి చెందిన కొంతమందిఇందిరమ్మ గృహాలు మొదటి విడతలో తమ పేర్లు లేవని మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణంలోని వా టర్ ట్యాంక్ ఎక్కి నిరసన కు దిగడం సరికాదని, ఏ మైనా అభ్యంతరాలు ఉం టే సంబంధిత శాఖల అధికారులను కలవాలని గో దావరిఖని ఎసిపి రమేష్ నిరసన కారులకు సూచించారు.

## నారాయణపూర్ నిర్వాసితులకు రూ.23 కోట్లు పరిహారం మంజూరు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర:** ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు. గంగాధర మండలం నారాయణపూర్, మంగపేట గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను గంగాధరలోని ప్రజా కార్యాలయంలో కలిశారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం అందించడానికి ప్రభుత్వం రూ.23 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. త్వరలోనే నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి నిర్వాసితులు ఆందోళనకు గురికావద్దని, అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## మెయిన్ రోడ్డు అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**ప్రజాపక్షం/పెద్దపలి:** పెద్దపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డు అభివృద్ధికి సహకరించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు. మంగళవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో స్థానిక మెయిన్ రోడ్ లోని పట్టణ వర్తక,వ్యాపార దుకాణ యజమానులతో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాభివృద్ధి ద్యేయంగా ఇటీవల కాలంలో అమర్ నగర్ నుండి మజీద్ వరకు,దేవిడి కోట నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు,చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జండా చౌరస్తా వరకు,అలాగే జెండా చౌరస్తా నుండి సుభాష్ విగ్రహం వరకు బిటి రోడ్లతో సుందరీకరించడం జరిగిందని అందులో భాగంగానే జెండా చౌరస్తా నుండి పెద్దమజీద్ వరకు (మెయిన్ రోడ్డు) అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో వ్యాపారుల సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందని ,అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే కామర్స్ ఆఫ్ ఛాంబర్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో చర్చించి అభిప్రాయాలను తెలియజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్ ,వినయ్, కిరణ్,పెద్దపల్లి పట్టణ వ్యాపార,వర్తక దుకాణ యజమానులు పాల్గొన్నారు.


## మత్తుకు ఎవరూ బానిస కాకూడదు

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** యువత మత్తుకు బానిస కాకూడదని, దేశానికి మార్గదర్శకంగా ఎదగాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం రోజున మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పెద్ద ఎత్తున యువతతో మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక ఎం.బి గార్డెన్స్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వామ్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, పెద్దపల్లి డిసీపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, మానసిక వైద్య నిపుణులు వరష్, సిఐలు ప్రవీణ్, అనిల్, ఎస్సైలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, టి.ఎన్.జి.వో అధ్యక్షులు బొంకూరి శంకర్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో సందడిగా బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని వావిలాలపల్లిలో గల ఆల్ఫోర్స్ జెన్ నెక్స్ట్ స్కూల్‌లో మంగళవారం బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై దుర్గామాత చి త్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రతీక బతుకమ్మ పండుగ అని, ప్రకృతి ఆరాధించే టువంటి పండుగ బతుకమ్మ అని గుర్తు చేస్తూ కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ జరుపుకునేటి వంటి పండుగ అని, ఎంతో విశిష్ట గల పండుగ అని వర్ణించారు. బతుకమ్మ పండుగ ద్వారా వివిధ రకాల పూలను కొలుస్తారని, ఆ పూల ద్వారా బతుకమ్మలను పేరుస్తామని చెప్పారు. బతుకమ్మ పండుగ అంటే కష్టం, సుఖం, బంధుత్వం, ప్రేమ, ఆప్యాయత, భయం, భక్తి కలిసి ఉంటాయని గుర్తు చేశారు. ఈ వేడుక దేశ విదేశాల్లో సైతం చాలా వైభవంగా ఆకాశమే హద్దుగా జరుపుకోవాలని ఒక గొప్ప అనుభూతి వస్తుందని, నేటికీ ఎరగని ఉత్సాహంతో పల్లె వాతావరణం అనిపించే ఇధంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన బతుకమ్మ పద్యాలు, పాటలు ప్రత్యేకర ఆకర్షణగా నిలిచాయి. ప్రాంగణాన్ని చక్కగా అలంకరించి పండు శోభ తెచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# వజ్రాయుధం ఆర్‌టిఐ చట్టం

రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ సిద్దిపేట/రాజన్న సిరిసిల్ల :** సమాచార హక్కు చట్టం ఆర్టిఐ 2005ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టం 2005పై పిఓలకు మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టాల కమిషనర్లు పివి శ్రీనివాస్‌రావు, భూపాల్, ఆయోధ్యరెడ్డి,మోహిసిన్‌పర్వీన్, జిల్లా కలెక్టర్లు హైమావతి, సిపి అనురాధ, అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌టిఐ సమాచార హక్కు కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇదే విధంగా కృషిచేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో 17వేల దరఖాస్తులను పరిష్కరించి జిరోగా చేయాలని జిల్లాలో పర్యటిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఒక లక్ష 50వేల మంది రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడుగుతున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని హర్ట్, సాఫ్ట్ కాఫిలేదా నేరుగా చూడటం ద్వారా పొందవచ్చన్నారు. తెల్లరేషన్‌కారుడు ఉచితంగా సమాచారాన్ని పొందగలరని, ఇతరులు 10 రూపాయల, కోర్టు ఫీద్వారా సమాచారాన్ని చెల్లించి సంచారం పొందవచ్చు అన్నారు. 4(1బి) ప్రకారం పౌరసేవలు ఏ సమయంలో అందించాలని, అధికారుల వివరాలను తెలిపే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, జిల్లా సమాచారాన్ని చట్టం ద్వారా పొందే హక్కు కలిగి ఉందని ,వెబ్ సైట్‌లో చట్టానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. 6(1) క్రింద దరఖాస్తు దారుడు కోరిన సమాచారం అందించాలని ప్రతి కార్యాలయంలో పిఐఓ, ఎపిఐఓలు దరఖాస్తులు స్వీకరించి సమాచారం అందించాలని, పబ్లిక్ అడిగిన సంచారం అందించాలని, తెల్ల రేషన్‌కార్డులు గ్రామసమాచారం అడిగినప్పుడు సున్న, మండల సమాచారం అడిగినప్పుడు 5 రూపాయలు చెల్లించవచ్చని తెలిపారు. ఆర్టీఐ చట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరుగాలని లక్ష్యంగా ఆర్టీఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బా ధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టీఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. పిఐఓ ఇచ్చిన సమాచారం,సంతృప్తి చెందని పక్షంలో ఫస్టు అప్పిలేట్ అథారిటీ సంప్రదించేలా అవగాహన కల్పించాలని కోరారు. ఆనంతరం చట్టంపై పిఐఓ.ఎపిఐలకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత , అధికారుల్లో జవాబుదారితనాన్ని పెంచేందుకు సమాచార హక్కు చట్టం 2005 దోహదం చేస్తుందన్నారు. రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ఆధ్వర్యంలో పిఐఓలకు ఆర్టీఐ చట్టంపై కల్పిస్తున్న ఈ అవగాహన కార్యక్రమం చాల ముఖ్యమైందన్నారు. జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర సమాచార కమిషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 170 ఆర్‌టిఐ అప్పిల్ కేసులను కలెక్టరేట్‌లో రాష్ట్ర ఇన్‌ఫర్మేషన్ కమిషన్ ప్రత్యేకంగా హియరింగ్ నిర్వహించి పరిష్కరించనుందన్నారు. సమాచార హక్కు చట్ట కమిషనర్లు ఇవి శ్రీనివాస్, అయోధ్యరెడ్డి, మోహసీనా పర్వీన్, భూపాల్‌లు మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం ప్రజల్లో తీసుకెళ్లెందుకు వారధులుగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయిధం ఆర్టీఐ చట్టం అన్నారు. ప్రతి సమాచార అధికారి ఆర్టీఐ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం సమాచార హక్కు చట్టం అమలులో మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఆర్డీఓలు, ఏసిపిలు, జిల్లాలోవివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్టు అప్పిలేట్ అధికారులు,పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 19న ధర్నాలు

వాసిరెడ్డి సీతారామయ్య



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి లో కుట్ర పూరితంగానే 2024–25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను యాజమాన్యం ప్రకటించడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడి కె 11వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఆగస్టు 24న బోర్డు సమావేశం జరిపిందని, అం దులో జరిగిన విషయాన్ని సెప్టెంబర్ 12 న హైదరాబాద్ లోని సింగరేణి భ వన్‌లో జరిగిన స్ట్రక్చర్ సమావేశం లో కంపెనీ కి వచ్చిన లాభాలను ప్రకటించాలని, 35 శాతం వాటా త్వరగా చెల్లించాలని, అదేవిధంగా గత సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్‌లపై అమలు కోసం సర్క్యులర్‌లు జారీ చేయాలని అడిగితే యాజమాన్యం సరైన సమాధానం చెప్పకుండా దాటవేసిందని, అందుకే అట్టి స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత గుర్తింపు సంఘం టిబిజికెఎస్ హయాంలో ఆరేడు సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని, కార్మిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ఏఐటియుసి సింగరేణి లో కోర్టు కు వెళ్లి ఎన్నికలు పెట్టించి, గెలిచిన తరువాత కార్మికుల పెండింగ్ సమస్యల ను పరిష్కరించాల ని కోరుతూ రెండు సార్లు డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ సమావేశాల్లో , ఒక సారి సిఅండ్ ఎండి స్థాయి జరిగిన సమావేశాల్లో చర్చ జరిగి కొన్ని డిమాండ్ లను అంగీకరించిన యాజమాన్యం ఆరు నెలలు గడిచినా ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్ లు జారీ లేదని ఆయన ఆరోపించారు.

**సాయుధ పోరాటాల గురించి మాట్లాడే హక్కు బిజెపికి లేదు :** సాయుధ పోరాటం వల్లనే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం లభించిందని, సాయుధ పోరాటాల గురించి మాట్లాడే హక్కు బిజెపికి లేదని ఏఐటిసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం రోజున సింగరేణి ఆర్జీవన్ లోని జీడీకే 11వ ఇంక్లైన్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్, నగర కార్యదర్శి కే కనకరాజ్,నాయకులు రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, సిద్ధమల్ల రాజు, సయ్యద్ సోహేల్, గండి ప్రసాద్, ఎం చక్రపాణి, చెప్యాల భాస్కర్, గోసిక మోహన్, కే.కనకరాజ్, ఎం.ఎ. గౌస్, నాయిని శంకర్, గొడిశల నరేశ్, జాన్ కెనడి, రియాజొద్దిన్, మానాల శ్రీనివాస్, బలుసు రవి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, బి.సమ్మయ్య, పొన్నం రంజిత్, ఉప్పులేటి తిరుపతి, దొడ్డిపల్లి రవి, ఆఫీస్ కార్యదర్శి తౌడుపునూరి రమేశ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లస్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ మండలం, శ్రీరాములపల్లి గ్రామ శివారు లోని పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాలను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి మంగళవారం స్వయంగా పరిశీలించి, అక్కడి సమస్యలను తెలుసుకొని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోకు ఫోన్ చేసి మాట్లాడడం జరిగిందన్నారు.ఆర్డీవో సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామన్నారని అన్నారు.అనంతరం కొహెడ మండల తహసీల్దార్ ఆఫీసులో డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర రిటైర్మెంట్ ఈ నెల చివరి వారంలో ఉన్నందున వారిని శాలువతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్య, కిష్టాపురం లక్ష్మ ణ్, బెక్కంటి సంపత్, కొహెడ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, మండల నాయకులు బోనగిరి శంకర్, జాగిరి బాలయ్య, ప్రతాపరెడ్డి, చిట్యాల శేఖర్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో బ్రూవరి నోటిఫికేషన్ రద్దు చేయాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరి ఏర్పాటు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి మైక్రో బ్రూవరి ఏర్పాటు కార్యక్రమాన్ని విరమించుకోవాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఎఐవైఎఫ్ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష క్యార్యదర్శులు ఆరేపల్లి మానస్ కుమార్, మార్కపురి సూర్యలు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో లేని శ్రద్ధ తెలంగాణ ప్రాంతంలో మద్యాన్ని ఏరులై పారించడానికి చిత్తశుద్ధి చూపించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో మద్యం మరియు మత్తు పదార్థాల వల్ల యువత చెడు మార్గాల వైపు పయనిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరి ఏర్పాటు కోసం ఎక్సైజ్ శాఖ ఏర్పాటు చేయడమంటే కార్పొరేష న్ ప్రాంతంలో మరింత మద్యం ఏరులై పారే ప్రమాదం ఉందని సూర్య ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం కార్పొరేషన్ లో ఇప్పటికే గల్లీకో వైన్ షాప్ ఏర్పాటు చేయడంతో పాటు వందల బెల్ట్ షాపులు ఇల్లీగల్ గా నడుస్తున్న ఏటువంటి చర్యలు తీసుకోకుండా అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న ఎక్సైజ్ శాఖ మైక్రో బ్రూవరి విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరి ఏర్పాటు వెనక్కి తీసుకోకపోతే ఎఐవైఎఫ్ ఆధ్వర్యం లో ఆందోళన్న కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆసాల నవీన్, సహాయ కార్యదర్శి మాచర్ల అంజి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని సూచించిన సిఎం

సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ



**ప్రజాపక్షం/ సిద్దిపేట:** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గం పూజల హరికృష్ణ తెలిపారు. హైదరాబాద్ మంగళవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుతో కలసి సిఎం రేవంత్‌రెడ్డిని నియోజక వర్గం ఇన్‌చార్జి హరికృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలపై సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సిఎం స్పందిస్తూ పార్టీలో అంతర్గత విభేదాలను పార్టీ అధిష్టానం చూసుకుంటుందన్నారు. అవేమి పట్టించుకోవద్దని, తాను అండగా నిలబడుతానని హామీనిచ్చినట్లు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేయటంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట నియోజక వర్గంలోక కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని దీమాను వ్యక్తం చేశారు.

## ‘దివ్యదృష్టి’ ఆవిష్కరించిన సిఎం



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ జిల్లా ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులు పాడిన దివ్యదృష్టి వీడియో ఆల్బమ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పిల్లలు దివ్య దృష్టి గల , సుధీర్ఘమైన సంస్కృత సమాసాలతో ఉన్న స్తోత్రాలను అలవోకగా పాడడం అభినందనీయని, బాష సరిగా ఉచ్చరించలేని ఈ కాలంలో ఇంత స్పష్టంగా రాగయుక్తంగా స్తోత్రాలను ఆలపించడం ఆనందాన్నిచ్చిందని అన్నారు. ఎంతో కృషి అభ్యాసం ఉంటే తప్ప ఇది సాధించలేరని, చిన్నారులు వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యారంగంలో చిన్నారులను ప్రోత్సహించడం ఆదర్శనీయమని అన్నారు. వీడియో ఆల్బమ్‌కు దర్శకత్వం వహించిన నంది శ్రీనివాస్, సంగీతాన్ని అందించిన కె.బి.శర్మ, సంగీత ఉపాధ్యాయురాలు సరళ, వీడియోగ్రఫీ చేసిన లక్ష్మీ గౌతమ్‌లను అభినందించారు. కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమంలో చిన్నారి గాయకులు సింధుశ్రీ, శ్రావణి, తిరుమల, అఖిల, నిత్యశ్రీ, జాహ్నవి, కల్పన, ప్రణయ్, సాయిరామ్, మణిదీప్, అక్షయ్, వరుణ్ తేజ్, మణిరతన్, లోహిత్‌లతో పాటు ప్రభుత్వ బదిరుల పాఠశాల విద్యార్థులున్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా బస్సు ఏర్పాటు చేసి పిల్లలను కరీంనగర్ నుంచి హైదరాబాదుకు పంపించి సీఎంచే వీడియో ఆల్బ్ ఆవిష్కరణ చేయించారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి పిల్లలతో కలిసి సచివాలయం సందర్శించారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సైతం పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంటఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల తీరుపై ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, సిబ్బంది సమయపాలన ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

**గ్యాస్ స్టవ్ పైనే మధ్యాహ్న భోజనం తయారుచేయాలి**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీలో కలెక్టర్ పెద్దలింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు? అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి, ఎన్ని ఎల్ఈడీ ప్యానెల్స్ వివరాలను ఆరా తీశారు. తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌలపై మాత్రమే తయారు చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని తెలిపారు.మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు ప్రత్యేక హెల్త్ క్యాంపులు మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ నందు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటు చేయాలని రక్తదానం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, డి ఆర్ డి ఓ శేషాద్రి మెడికల్ సూపర్డెంట్లు జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం , డిపిఓ షరీఫ్ ఉద్దీన్ మున్సిపల్ కమిషనర్లు ప్రోగ్రాం ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం కార్మికులకు చెల్లించాలి

ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి. రావు



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి సంస్థ 2024 25 ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం వాటాను సింగరేణి కార్మికులకు వెంటనే చెల్లించాలని డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు అన్నారు. మంగళవారం ఏఎల్పి ఫిట్ సెక్రెటరీ గంగాధర్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ని ర్వహించగా ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు హాజరై మాట్లాడుతూ స్ట్రక్చర్ కమిటీ, జెసిసి సమావేశం లో యాజమాన్యం ఒప్పుకున్న సర్కులర్లను జారీ చేయాలని, ఎన్ మైనస్ తీసివేయాలని, కొత్తగనులను తెరవాలని, ఏఎల్‌పిలోని జనరల్ అసిస్టెంట్లను ఆర్జిత్రీ వేకెన్సీ నింపాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి. క్రాంతి రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ అడ్ల. రమేష్ , ట్రెడ్మెన్ సెక్రటరీ సంతోష్, బ్రాంచ్ ఆర్గనైజేషన్ సెక్రటరీలు రాజేష్,రంజిత్ సిహెచ్పి పెట్ సెక్రెటరీ జి శ్రీనివాస్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కె. శ్రీనివాస్ మైన్స్ కమిటీ సేఫ్టీ కమిటీ మెంబర్స్ హామీద్ అలీ, చంద్రశేఖర్, సలీం,రూప్ సింగ్, దేవా. రవీందర్ షిఫ్ట్ ఇన్‌చార్జి లింగయ్య, రవీందర్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడ

## చైనా మాస్టర్ సూపర్ టోర్నీ తొలి రౌండ్‌లో
# పి.వి. సింధు శుభారంభం

**షెన్జెన్ :** పేలవ ఫామ్ నుంచి బయటపడి ఇటీవల ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ మెరుగైన ప్రదర్శనతో క్వార్టర్స్ చేరిన భారత స్టార్ షట్లర్ పి.వి.సింధు.. తర్వాత జరిగిన హాంకాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో ఆమె తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టిన సంగతి తెలిసిందే. అయితే, చైనా మాస్టర్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో సింధు శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో 21–4, 21–10తో జాకోబ్సెన్ (డెన్మార్క్)ను వరుస గేమ్‌ల్లో మట్టికరిపించి ప్రి క్వార్టర్స్‌కు చేరింది. కేవలం 27 నిమిషాల్లోనే ఈ పోరు ముగియడం విశేషం. ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించిన సింధు తొలి గేమ్‌ను 10 నిమిషాల్లోపే సొంతం చేసుకుంది. రెండో గేమ్ ఆరంభంలో ప్రత్యర్థి నుంచి ప్రతిఘటన ఎదురైనా సింధు తర్వాత జోరు పెంచింది. ఒక దశలో 11–8తో ఉన్న స్వల్ప ఆధిక్యంలో ఉన్న భారత షట్లర్.. తర్వాత వరుసగా ఆరు పాయింట్లు సాధించింది. కాసేపటికే గేమ్‌ను సొంతం చేసుకుంది.ఇక, పురుషుల సింగిల్స్ ఓపెనింగ్ రౌండ్ మ్యాచ్లో యువ షట్లర్ ఆయుష్ శెట్టి పోరాడి ఓడి టోర్నీనుంచి నిష్క్రమించాడు. 68 నిమిషాలపాటు సాగిన పోరులో ఆయుష్ 19 21, 2112, 1621తో చోతీన్ చెన్ (తైపీ) చేతిలో ఓడిపోయాడు. మిక్డ్స్ డబుల్స్‌లో రుత్విక, రోహన్ కపూర్ జోడీ 1721, 1121 తేడాతో యుచి షిమోగామి, సయాకా హోబారా (జపాన్) చేతిలో ఓటమిచవి చూసింది.





## ఫిడే గ్రాండ్ స్విస్ టైటిల్ గెలిచిన
# భారత గ్రాండ్ మాస్టర్

భారత గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేష్‌బాబు ఫిడే గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌లో చరిత్ర సృష్టించారు. ఆమె తన చివరి గేమ్‌ను మాజీ మహిళల ప్రపంచ ఛాంపియన్ టాన్ ఝోంగ్ యీతో డ్రా చేసుకుని వరుసగా రెండోసారి ఈ టైటిల్‌ను గెలుచుకున్నారు. ఈ విజయం ఒక చారిత్రక ఘనత.. ఎందుకంటే ఈ టోర్నమెంట్‌ను రెండు సార్లు గెలుచుకున్న మొదటి క్రీడాకారిణి ఆమెనే కావడం గమనార్హం. ఈ విజయంతో వైశాలి క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నా రు. కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ తర్వాత క్యాండిడేట్స్ టోర్నమెంట్ కు అర్హత సాధించిన మూడో భారత మహిళా క్రీడాకారిణిగా ఆమె నిలిచారు. ఈ అద్భుత విజయం సాధించిన వైశాలికి భారత ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. ప్రధాని మోడీతో పాటు వైశాలి తమ్ముడు, ప్రముఖ గ్రాండ్ మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద కూడా తన సోదరిని అభినందించారు. ఓపెన్ సెక్షన్‌లో భారత స్టార్ ఆటగాడు అర్జున్ ఎరిగైసి తన చివరి గేమ్‌ను విన్సెంట్ కేమర్‌తో డ్రా చేసుకున్నాడు, దీంతో అతడు క్యాండిడేట్స్‌లో స్థానం దక్కించుకోలేకపోయాడు. ఈ సెక్షన్‌లో అనీష్ గిరి, జర్మన్ గ్రాండ్ మాస్టర్ మథియాస్ బ్లూబామ్ క్యాండిడేట్స్‌కు అర్హత సాధించారు

# టాస్ గెలిచిన బంగ్లాదేశ్..

## గ్రూప్ -బి నుంచి సూపర్ 4 బెర్తు ఎవరిదో?

ఆసియా కప్‌లో గ్రూప్ బీలోని బంగ్లాదేశ్, అఫ్గనిస్థాన్ కీలక మ్యాచ్‌కు సిద్ధమయ్యాయి. తొలి మ్యాచ్‌లో విజయంతో జోరుమీదున్న ఇరుజట్లు అబుదాబీలో సూపర్ 4 బెర్తు కోసం అమీతుమీ తేల్చుకోనున్నాయి. షేక్ జయెద్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లా సారథి లిటన్ దాస్ బౌలింగ్ తీసుకున్నాడు. సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గన్‌కు చెక్ పెట్టేందుకు బంగ్లాదేశ్ ముగ్గురు స్పిన్నర్లతో ఆడుతోంది. సీనియర్ పేసర్ తస్కిన్ అహ్మద్ రావడంతో ఆ జట్టు బౌలింగ్ బలం పెరిగింది. మరోవైపు రషీద్ ఖాన్ సారథ్యంలోని కాబూలీ టీమ్ ఏ మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. హాంకాంగ్‌పై 94 పరుగుల తేడాతో గెలుపొందిన అఫ్గనిస్థాన్.. ఆల్‌రౌండ్ షోతో బంగ్లా సూపర్ 4 ఆశలకు గండి కొట్టాలని భావిస్తోంది. భుజం గాయంతో బాధ పడుతున్న ఆ జట్టు ప్రధాన పేసర్ నవీన్ ఉల్ హక్ టోర్నీ నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

**అఫ్గనిస్థాన్ తుది జట్టు :** సెడిఖుల్లా అటల్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్). ఇబ్రహీం జద్రాన్, మొహమ్మద్ నబీ, గుల్బదిన్ నయీబ్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, కరీం జన్నత్, రషీద్ ఖాన్(కెప్టెన్), నూర్ అహ్మద్, ఏం ఘజన్‌ఫర్, ఫజల్‌హక్ ఫారూఖీ.

**బంగ్లాదేశ్ తుది జట్టు :** తంజిద్ హసన్, సైఫ్ హసన్, లిటన్ దాస్(కెప్టెన్, వికెట్ కీపర్), తౌహిద్ హ్రిదయ్, జకీర్ అలీ, షమీమ్ హొసేన్, నసుమ్ అహ్మద్, నురుల్ హసన్, రిషద్ హొసేన్, ముస్తాఫిజుర్, తస్కిన్ అహ్మద్.




# మహిళ

### ఫోకస్

## పట్టుదలకు మారుపేరు
# అనా విక్టోరియా

చాలా మంది ఎన్నో సాధించాలని అనుకుంటారు. కానీ, దాదాపుగా ఏదీ సాధించకుండా, అనామకంగా ఉండిపోతారు. వైఫల్యాలకు కారణాలు వెతుక్కుంటారు. అయితే, అలాంటి వారికి పూర్తి భిన్నం అనా విక్టోరియా ఎస్పినో డి సాంటియా. పుట్టుకతోనే డౌన్ సిండ్రోమ్ లేదా డౌన్స్ సిండ్రోమ్ వ్యాధి సోకడంతో ఆమె మానసిక ఎదుగుల నెమ్మదించింది. ఇది ఒక జన్యు సంబంధమైన వ్యాధి. ఈ వ్యాధిగ్రస్తులలో క్రోమోజోము 21లో రెండు ఉండాల్సిన పోగులు మూడుగా వుంటాయి. అందుకే దీనిని ట్రైసోమీ 21 అని కూడా పిలుస్తారు. దీనిమూలంగా పిల్లలలో భౌతికమైన పెరుగుదల మందగిస్తుంది. వీరి ముఖంలోని మార్పుల ఆధారంగా గుర్తించవచ్చును. వీరికి తెలివితేటలు చాలా తక్కువగా వుంటాయి. సాధారణ ఐక్యూ స్థాయి 100కాగా, వీరి ఐక్యూ స్థాయి 50కి మించదు. ఇలాంటి బాధాకరమైన పరిస్థితుల్లోనూ అనా విక్టోరియాకు చిన్నతనం నుంచి న్యాయవాది కావాలనే ఆశ ఉండేది. ఆమె తడబడుతూ, అతి కష్టం మీద పదాలు కూడపలుక్కొని ఈ మాటలు చెప్పినప్పుడు చాలా మంది విమర్శించారు. హేళన చేశారు. అసాధ్యం కాబట్టి ఆ ఆలోచన మానుకోవాలని ఉచితసలహాలు ఇచ ఇచాచరు. 'నీకు డౌన్ సిండ్రోమ్ ఉంది. కాబట్టి, న్యాయవాది కావడం నీకు అసాధ్యం' అని తేల్చిచెప్పారు. కానీ, సమాజం చిన్నచూపు చూసినా, అవమానించినా, నిరుత్సాహపరచినా అనా విక్టోరియా పట్టుదల వీడలేదు. 'నేను సాధించి చూపిస్తాను' అనే ఒక్క సంకల్పమే ఆమెను ముందుకు నడిపించింది. ఆమె తన పరిస్థితిని బలహీనతగా కాకుండా, బలంగా మార్చుకుంది. చదువులో ఎన్నో కష్టాలను ఎదుర్కొంది, సమాజపు విమర్శలను తట్టుకుంది. నిద్రలేని రాత్రులు, అనేక పరీక్షలు, నిరంతర ప్రయత్నాలు.. ఇవన్నీ ఆమెకు అడ్డంకులు కాకుండా మెట్లుగా మారాయి. చివరికి, ఆమె కృషి చరిత్రను సృష్టించింది. ప్రపంచంలోనే డౌన్ సిండ్రోమ్‌తో ప్రాక్టీస్ చేసే తొలి లాయర్‌గా ఆమె తన పేరును చెరగని బంగారు అక్షరాలతో లిఖించుకుంది. ఇప్పుడు అనా విక్టోరియా కోర్టులో వాదిస్తూ న్యాయం కోసం పోరాడుతోంది. కాని ఆమె ప్రయాణం ప్రభావం అక్కడితో ఆగిపోలేదు. కోర్టు గోడల బయట కూడా, ఆమె మనుషుల మనసులను మార్చే ప్రయత్నం చేస్తున్నది. సమాజం అసాధ్యమని వేసే ముద్రలకు విలువలేదని నిరూపిస్తున్నది. 'ఆత్మవిశ్వాసం తగ్గడమే అసలైన వైకల్యం' అంటున్న అనా విక్టోరియా జీవితం మనకు ఒక శక్తివంతమైన పాఠాన్ని నేర్పుతుంది. నిజమైన వైకల్యం శరీరంలో ఉండదని, అది మన మనసులో అంతర్లీనంగా ఉంటుందని స్పష్టం చేస్తుంది. మన మీద మనకున్న విశ్వాసం ఎప్పుడూ తగ్గకూడదని, మన కలలు ఎంత పెద్దవైనా, వాటి కోసం పోరాడే ధైర్యం ఉంటే వాటిని సాకారం చేసే శక్తి మనలోనే ఉంటుందని అనా విక్టోరియా నిరూపిస్తున్నది. ఆమె ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఒక ఓ వెలుగుదీపం.





# కేరళ ఆదర్శం..


మహిళలకు ప్రత్యేకంగా వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా కేరళ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను గుర్తించి, దేశంలోనే తొలిసారిగా, రాష్ట్రంలోని 5,415 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో మహిళల కోసం ప్రత్యేక వెల్‌నెస్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నది. 'స్ట్రీమింగ్ హర్ టు ఎన్‌పవర్ ఎథ్రివన్' (స్త్రీ) పేరుతో మంగళవారం (ఈనెల 23న) ప్రారంభమైన ఈ క్లినిక్‌లు మహిళల్లో సాధారణంగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందిస్తాయి. ప్రత్యేకించి అలసట, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి చికిత్సలపై దృష్టి సారిస్తాయి. తిరువనంతపురం పల్లితుర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 'స్త్రీ' క్లినిక్‌లను కేరళ రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జి ప్రారంభించి, ఒక గొప్ప పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో 5,415 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం పూర్తయింది. పలు చోట్ల ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ, పట్టణ స్థాయిలో ఈ సెంటర్లు ప్రజలకు అతి సమీపంలో ఉన్న ఆసుపత్రులుగా మారుతున్నాయి. మహిళలు, పిల్లల కోసం పక్కనే ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో స్క్రీనింగ్ శిబిరాలు, నిపుణుల వైద్యసేవలు అందించడమే ఈ వెల్‌నెస్ క్లినిక్‌ల ముఖ్య ఉద్దేశం. మహిళలు తప్పనిసరిగా హెల్త్ చెకప్‌లు చేయించుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలన్న కేరళ ప్రభు త్వం పిలుపునిస్తోంది. ఈ విధంగా మహిళా వెల్‌నెస్ సెంటర్లు దేశంలోని మిగతా రాష్ట్రాల్లోనూ మొదలైతే, ఎన్నో రకాల అనారోగ్య సమస్యల నుంచి వారు బయటపడతారు.

## సిజేరియన్ తర్వాత కూడా సహజ ప్రసవాలు సాధ్యం!

సిజేరియన్ ప్రసవాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఒకసారి సిజేరియన్ అయిన తర్వాత కూడా మహిళలు సహజ ప్రసవాలు సాధ్యమన్న వార్త ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కానీ, ఇది వాస్తవం. వైద్యపరంగా దీనిని 'వెజినల్ బర్త్ ఆఫ్టర్ సిజేరియన్' (వీబ్యాక్) అంటారు. గర్భిణుల్లో దీని గురించిన అవగాహన పెరగడం అత్యవసరం. సిజేరియన్ తర్వాత సహజ ప్రసవాలు అసాధ్యమన్న అభిప్రాయాన్ని బలంగా నమ్ముతున్న వారు తప్పకుండా అంబాలాకు చెందిన స్తుతి జైన్ గురించి తెలుసుకోవాలి. ఆమె మొదటి సంతానం సిజేరియన్ ద్వారా పుట్టగా, రెండో బిడ్డను సహజ ప్రసవం ద్వారా కనడం 'వీబ్యాక్' అసాధారణం కాదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నది. ఇలాంటి మరో స్ఫూర్తిదాయకమైన కథ ఢిల్లీ వసంత్‌కుంజ్‌కు చెందిన అకాంక్ష లాల్‌ది. ఈ జూన్‌లో ఆమె మూడోసారి తల్లిగా మారారు. 2017లో ఆమె మొదటి సంతానం సిజేరియన్ ద్వారా పుట్టగా, తర్వాతి ఇద్దరు పిల్లలను సహజ ప్రసవం ద్వారా కనడం విశేషం. ఒక ప్రముఖ బహుళజాతి సంస్థలో మార్కెటింగ్ డైరెక్టర్‌గా ఉన్న అకాంక్ష మాట్లాడుతూ, ప్రసవ సమయంలో ఆసుపత్రి అందించిన సహకారం తనకు ఎంతో బలాన్నిచ్చిందని అన్నారు. 2024 జనవరిలో రెండో కూతురికి, ఈ ఏడాది జూన్‌లో కుమారుడికి జన్మనిచ్చినట్టు పేర్కొంది. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన వ్యాయామం, ముఖ్యంగా తల్లి ఉత్సాహం విజయవంతమైన సహజ ప్రసవానికి కీలకమని వైద్య నిపుణులు అంటున్నారు.


నిజామాబాద్..

## సాయుధ పోరాట చరిత్రను
# వక్రీకరించడం సిగ్గుచేటు


సంస్థాన్‌నారాయణపురం..

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ

### సాయుధ పోరాట వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పనిహారం రంగాచారి విగ్రహానికి ఘననివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. 4 వేల మంది తమ ప్రాణాలను అర్పించారని లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకుకమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేశామన్నారు.నిజాంకు వ్యతిరేకంగా పోరాటంలో బీజేపీపాత్ర ఏమి లేదని పైగా పోరాటాన్ని హిందూ ముస్లిం, మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, కంజర భూమన్న,దశరథ్,బాలరాజు,రాజమణి, దేవయ్య, ఈశ్వర్,బాల్‌రాజ్, సాయగౌడ్, హన్మా ండ్లు, సాయిలు, రాజిరెడ్డి, లక్ష్మ ణ్, ప్రవీన్, రాజశేఖర్, సంపత్, రాములు, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

### తెలంగాణ సాయుధ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులే

**నాగర్‌కర్నూల్:** వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికివారసులు కమ్యూనిస్టులేనని భారతకమ్యూనిస్టుపార్టీ సిపిఐ శ్రేణులు సాగించిన మట్టిమనుషుల మహావిప్లవం సాయధపోరాటమని సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు ఎం. బాల్‌నర్సింహ్మ, సిపిఐజిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అన్నారు. సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యాలయం లక్ష్మణాచారిభవనంలో తెలంగాణ రైతాంగసాయుధపోరాటవారోత్సవాలముగింపు సభ జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్. ఆనంద్‌జి, కేశవులు గౌడ్, జిల్లాకార్యవర్గ సభ్యులు నర్సింహ్మ, ఈర్లచంద్రమౌళి, కొమ్ముభరత్, శివశంకర్, బిజ్జశ్రీనివాస్, బండిలక్ష్మి పతి, ప్రేమ్‌కుమార్, మల్లయ్య, బాల మురళి, మర్యాదవెంకటయ్య, కొత్తరామస్వామి, గోపాల్, మధుగౌడ్, ఖాజామైనుద్దీన్ పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ :** తెలంగాణ సాయుధ పోరాటం ఎర్ర జెండా నీడలోనే జరిగిందని, పోరా ట చరిత్రను వక్రీకరించడం సిగ్గుచేటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ మండిపడ్డారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి బద్రి సాయి కుమార్ ఆవిష్కరించారు.ముఖ్యఅతిథిగా కలవేణి శంకర్, సిపిఐ సీనియర్ నాయకులు బద్రి సత్యనారాయణ మాట్లాడారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఆత్మకూరి చిరంజీవి, భోగే ఉపేందర్, పిడుగు శంకర్,రాయిల్లా నర్సయ్య, కోదురుపాక మహేష్, బావునే వికాస్, వర్కోల్ రాకేష్, నాయిని వెంకటేష్, అజయ్, రాజశేఖర్, వి.శ్రీకాంత్, జె. విష్ణు తదితరులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్:** తెలంగాణరైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి వైఖరిని తిప్పికొట్టాలనిసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ విలాస్ అన్నారు. సిపిఐ తాంసి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79వ వార్షికొత్సవాన్ని తాంసి మండలం ఈదుల్ల సవర్గం, గోట్కూరిలలో జరుపుకున్నారు. అమరవీరుల స్థూపాల వద్ద, పార్టీ దిమ్మెల వద్ద నివాళులర్పించి ఎర్ర జెండాను ఎగుర వేశారు. ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ విలాస్ మాట్లాడారు.సిపిఐ జిల్లా కా ర్యవర్గ సభ్యులు చిలుక దేవిదాస్, మెస్రం బాస్కర్, జిల్లా నాయకులు గెడం కేశవ్, గజంగుల రాజు, సీనియర్ నాయకులు, అరుణ్‌కుమార్, సత్యజి, నర్సింగరావు, శ్రీనివాస్, శంకర్, అశోక్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

**రామడుగు:** తెలంగాణ సాయుధ పోరాట చరిత్రనుపాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని గుండి గ్రామం లో రైతాంగ సాయుధ పోరాట అమరులు గుండి దామోదర్‌రావుచిత్రపటానికినివాళులర్పించారు. పంజాల శ్రీనివాస్ మాట్లాడారు. సిపిఐ మండల కార్యదర్శి ఉమ్మెంతుల రవీందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, సిపిఐ సీనియర్‌నాయకులు గంటె రాజేశం, గుండి గ్రామమాజీఉపసర్పంచ్‌మేడి శ్రీనివాస్, ముంజాల ప్రవీణ్ గౌడ్, మేకల నాగరాజు, దీకొండ కుమార స్వామి, మచ్చ నరసయ్య, ఎగుర్ల మల్లేశం, మచ్చ హరీష్, ఎండి అజీమ్, మహబూబ్ ఉన్నారు.

**సంగారెడ్డి:** విలీనోత్సవమే వీరులకు వీర దండలని, రాచరికంరద్దుకైపోరాటమనిసంగారెడ్డిజిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో వారోత్సవాలు నిర్వహించారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి నర్సింలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సయ్యద్ జలాలుద్దీన్‌ప్రసంగించారు.రాజు, సెంట్రింగ్ మేస్త్రీ యూనియన్ డివిజన్ అధ్యక్షులు సుదాకర్, తముజిమ్ ఏఇన్సఫ్ జిల్లా అధ్యక్షులు అశ్వక్, ఊస్సేన్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆఫ్జల్, అజారోద్దీన్,పార్టీ నాయకులు విశ్వనాథ్ పూజ,కళావతి,అమృతమ్మ, అణితమ్మ పాల్గొన్నారు.

**పెద్దపల్లి :** తెలంగాణ సాయధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని,ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాలో సభ సిపిఐ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుమార్కపురి సూర్య, సిపిఐ జిల్లా సమి తి సభ్యులు పూసాల రమేష్ ,ఆరెపల్లి మానస్, కల్లేపల్లినవీన్,చంద్రగిరి ఉదయ్, తిరుమల్, కే శంకర్, ఎల్లయ్య, రాకేష్, పెద్ద ఒక రాయ మల్లు, శివ, రాము పార్టీ ప్రజాసంఘాల నాయకులు మాచర్ల అంజి,బండారి సదానందం పాల్గొన్నారు.

**షాద్‌నగర్ :** ప్రజా పోరాటలతోనే నిరు పేదలకు న్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని పెన్షన్ భవనంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. సిపిఐ రాష్ట సమితి సభ్యుడు పానుగంటిపర్వతాలు, బుద్దుల జంగయ్య, ఎండి షకీల్, గోవింద్, వెంకటేష్, లింగం నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్ పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంమండల కేం ద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవా లు సందర్భంగా అమరవీరుల స్ఫూర్తిని శాసనమండలి సభ్యుడు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డిస్మరించుకున్నారు. మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య, బొమ్మగాని ధర్మ భిక్షం విగ్రహాలకు సిపిఐ సీనియర్ నాయకుడు సాయుధ పోరాట మిలిటెంట్ ఎడ్ల ఆశాలు స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటం కేవలం భూస్వాములకు అణిచివేతకు వ్యతిరేకంగానే కాకుండా స్వాతంత్రం తర్వాత కూడా నిజమైన ప్రజా స్వామ్యం కోసం సాగిన సహాసోపేతమైన అధ్యాయమన్నారు.యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతు కూలీల దౌర్జన్యాలకు దోపిడికి వ్యతిరేకంగా జరిగిన ఈ మహా పోరాటం చరిత్రలోనే ప్రజా ఉద్యమంగా మిగిలిందన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, ప్రజా నాట్యమండలిరాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, మంచాలసైదులు,పొట్ట శంకరయ్య, మంచాల జంగయ్య, సుర్వి నరసింహ, సిపిఐ సీనియర్ నాయకులు దేశిడి నరేందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, ఎర్రోళ్ల లింగ స్వామి, దుబ్బాక సంజీవ, వీరమల్ల యాదయ్య, పందుల యాదగిరి ఉన్నారు.

**చింతలపాలెం:** తెలంగాణ స్వాతంత్ర్య పోరాట దినోత్సవంగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మల్లారెడ్డిగూడెం మండల కేంద్రంలోఅమరవీరుల స్తూపం వద్దసిపిఐ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు.గన్న చంద్రశేఖర్ నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడారు.అనంతరంరైతాంగ సాయుధ పోరాటయోధుడు ఉస్తేల వీరారెడ్డి సతీమణి రాములమ్మ వర్ధంతినిర్వహించారు. వీరారెడ్డి,రాములమ్మ చిత్రపటాలకు నివాళుల్పి ంచారు.మహిళసమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, మండల కార్య దర్శిచింతిరాలరవి,కోటమ్మ,గంధం మంగయ్య,షేక్‌జియాలుద్దీన్,తాళ్లూరి సత్యం, షేక్ అబ్దుల్ బాషా, పాపిరెడ్డి,భీమిశెట్టిసత్యం, తాళ్లూరిశ్రీను, తోకల సైదులు, చిత్తలూరి ధనలక్ష్మి , తేరేజ, యేసు ఉన్నారు.


ఆదిలాబాద్..


నాగర్‌కర్నూలు..


సంగారెడ్డి..


కరీంనగర్..


పెద్దపల్లి..


ఆసిఫాబాద్..


షాద్‌నగర్ (రంగారెడ్డి)


మునగాల.. (సూర్యాపేట)



# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## తెలుగు భాష ఎంతో గొప్పది : ఐటిడిఎ పిఒ

**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలుగు బాష పట్టుకోసం, పవిత్రత కోసం పలు రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా పిల్లల్లో సృజనాత్మకత శక్తి పెంపొందుతుందని, మాతృభాషపై మరింత జ్ఞానం పెరుగుతుందని ఐటిడిఏ పిఓ రాహుల్ అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అన్న తెలుగు కవుల మాటలు అక్షర సత్యం అని వ్యాఖ్యానించారు. తెలుగుభాష దినోత్సవం సందర్భంగా తెలుగులో నిర్వహించిన వివిధ పోటీల నిర్వహణ సందర్భంగా జరిపిన కార్యక్రమానికి ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లలు చేసిన ప్రదర్శనల ద్వారా తెలుగు ఎంత గొప్పదో తెలుస్తోందని, తెలుగు భాషలో అందమైన భావం ఉంటుందని, తెలుగు భాషపై పట్టు కోల్పోతున్న నేటి రోజుల్లో తెలుగు పై నిర్వహించిన పోటీలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. అనతరం పలువురు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిడి మణెమ్మ, అధికారులు విజయలక్ష్మీ, గురుకులం ఆర్‌సిఓ అరుణకుమారి, ఏసిఎంఓ రమేష్, రాములు, ఏటిడిఓలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్ధినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు చక్రాల సైకిల్ వితరణ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు తన వంతు సహాయం చేస్తున్నట్లు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు అన్నపూర్ణ తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రంలో భవన్నపాలెం గ్రామానికి చెందిన కుంచం వెంకట కృష్ణ 5 నెలల క్రితం మధిర రైల్వే స్టేషన్ లో ట్రైన్ ఎక్కుతూ కింద పడి తీవ్రగాయాలు అవ్వగా ఒక కాలును పూర్తిగా తొలగించారు. నడవలేని స్థితిలో ఉన్న తనకి జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ నుండి 12 వేల రూపాయల విలువైన ట్రై సైకిల్ ను అన్నపూర్ణ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1998 సంవత్సర కాలంలో తాను స్కూల్ కి వెళ్లలేక నడవలేని స్థితిలో ఇంట్లో ఉన్న సమయంలో అప్పటి పెనుబల్లి ఎంపిడిఓ గా ఉన్న విద్యా చందన స్కూల్ కి వెళ్లాలి అనే నా కోరికను గుర్తించి ట్రై సైకిల్ ను ఇప్పించారని ఆమె ఇచ్చిన ట్రై సైకిల్ పై వెళ్లి డిగ్రీ వరకు పూర్తి చేసి, ఉద్యోగం సంపాదించి నాలాగా ఇబ్బంది పడుతున్న పేద దివ్యాంగులకు 10 మందికి ట్రై సైకిల్స్, 12 మందికి వీల్ చైర్స్ అందించినట్లు తెలిపారు. ట్రై సైకిల్ అందచేసిన కార్యక్రమంలో చెలికాని నీలాద్రి బాబు, చెక్కిలాల రమేష్, సూరా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోడు సాగుదారులకు రైతు భరోసా ఇవ్వండి

**దొండపాటి రమేష్**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** పోడు భూములు సాగుచేసుకొని పంటలు పండిస్తున్న పోడు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. పోడు రైతులు కష్టపడి పంటలు పండిస్తున్నా పోడు గిరిజన రైతులకు పంటపెట్టుబడి సహాయం అందించడంలో పక్షపాతం ప్రభుత్వాలకు ఉండకూడదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతు భరోసా కల్పించి పోడు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు పోడు సాగుదారుల వివరాలను ప్రభుత్వానికి పంపించి రైతు భరోసా వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దుప్పిని రక్షించిన సింగరేణి సెక్యూరిటీ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** నీలాద్రి అర్బన్ పార్క్ ఆవాసాన్ని వీడి జనావాసాల్లోకి వచ్చిన జింకను కుక్కలు వేటాడాయి. ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో జింక జే.వి.ఆర్ ఓ.సి మెయిన్ గేట్ ప్రాంతానికి చేరింది. అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది జింకపై దాడి చేస్తున్న కుక్కలను తరిమి కొట్టి జింక ప్రాణాలు రక్షించారు. అనంతరం జింకకు ప్రధమ చికిత్స నిర్వహించి ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించారు. అటవీ శాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రధమ చికిత్స అనంతరం జింకను తమ వాహనంలో ఎక్కించుకొని అర్బన్ పార్క్ అడవి ప్రాంతంలో వదిలేశారు. జింకను కుక్కల బారి నుండి విడిపించిన వారిలో యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ బండెల విజేందర్, జోసెఫ్, బాజిత్, సుధాకర్, అయ్యప్ప, ప్రభాకర్, రామకృష్ణ తదితరులున్నారు.

## ప్రతీ బిడ్డకూ పోషకాఆహారం

**ఎసిడిపివో రత్నకుమారి**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** పుట్టిన ప్రతీ బిడ్డ కు పోషక ఆహారం ను అందించాలని ఏసీడీపీవో జె.రత్నకుమారి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం రైతు వేదిక లో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్ల కు మూడు రోజుల పాటు శిక్షణ శిభిరం ను నిర్వహించారు. మంగళవారం ఆమె ప్రారంభించారు. పుట్టిన బిడ్డ కు మంచి పోషక ఆహారం చాలా అవసరం అన్నారు. బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్యా అభివృద్ధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రతీ బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే మన వంతు కృషి చాలా అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల లో అందించే పథకాల గురించి ప్రతీ ఒక్కరికి వివరించాలని సూచించారు. కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కె.రమాదేవి, వై.సువర్చల, పి.నాగమణి, కె.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ పరికరాలు అందజేత




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించిన రక్షణ సామగ్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లకు అందజేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విపత్తు సమయంలో రక్షణకు ఉపయోగించే సామగ్రిని తహసీల్దార్లకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇట్టి సామగ్రిని భద్రపరిచి విపత్తు సమయంలో వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహసీల్దార్లు రాంప్రసాద్, అరుణ, శ్వేత, కలెక్టరేట్ పర్యవేక్షకులు శర్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ సిఇడి

**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ సందర్శించారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదైన పైనంపల్లి తండాను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ కమిటీ ఏర్పాటు చేసి తగిన నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమలో కూనంనేని మాట్లాడారు. పోరాటాలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారాలు చూపామని, ఇప్పుడు మీ అందరి అభిమానంతో ఈ నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా ఎంపికయ్యాయని చెప్పారు. ఈ ప్రాంత సమస్యల కోసం, ప్రజల ప్రయోజనాలు, మేలు కోసం అనునిత్యం తపిస్తున్నామని, అసెంబ్లీలోసైతం ప్రజా సమస్యలను పెద్ద ఎత్తున లేవనెత్తి ప్రాంతాలకు అతీతంగా మాట్లాడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వంతో పలు మార్లు చర్చించి వీలైనన్ని నిధులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆందర్శంగా నిలపాలనే తపనతో పలు రకాల గ్రాంట్లు ద్వారా నిధులు రాబట్టి మౌళిక సదుపాయాల కల్పనకు వెచ్చిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందుదాయని, రాబోయేరోజుల్లో ప్రతీ ఒక్కరికీ మేవు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగా 617 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, మున్నుందు విడతల వారీగా మిగిలిన వారికి కూడా అందిస్తామని చెప్పారు. ఇందులో ఎలాంటి రాగద్వేషాలు లేవని, రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించిన తర్వాతే పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజాప్రతినిధిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, నేను మీ ఇంట్లో ఒకనిగా ఉన్నానని, మీకు కష్టం వస్తే, ఆ కష్టం నాకు కూడా వచ్చినట్లె అని తెలిపారు.మీ పిల్లలను బాగా చదివించాలని, కష్టపడి పిల్లలకు చదువులు చెప్పిస్తే భవిష్యత్‌లో వారు ఉన్న స్థానాలకు చేరుకుంటారని, చదువే మీరు పిల్లలకు ఇచ్చే విలువైన సంపద అని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36 వార్డులు, పాల్వంచ మున్సిపాలిటీలకు చెందిన 24 వార్డులకు చెందిన 617 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, చలిగంటి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, ఆర్‌డిఓ మధు, కొత్తగూడెం తహశిల్దార్లు పుల్లయ్య, డిఎస్‌పి రెహమాన్‌తో పాటు డిఇలు, ఏఇలు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో మాదక ద్రవ్యాలపై పోరాటం

**ఎఐవైఎఫ్ రాష్ర సహాయకార్యదర్శి రామకృష్ణ**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భగత్‌సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. భగత్‌సింగ్ 118వ జయంతి సందర్భంగా స్టాప్ డ్రగ్స్ స్టార్ట్ స్పోర్ట్స్ పేరిట సెప్టెంబర్ నెల అంతట రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన మైక్రో బ్రూవరి, బీర్ షాపుల టెండర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. హైదరాబాద్ చర్లపల్లి ఇండస్ట్రీయల్ ఏరియాలో కోట్ల విలువ చేసే డ్రగ్స్, సంబంధిత కెమికల్స్ పట్టుబడటం సిగ్గు చేటన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థ వైఫల్యమే కారణమన్నారు. బోయినపల్లి స్కూల్‌లో యాజమాన్యం ఒక రూములు డ్రగ్స్ తయారు చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తుందన్నారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న ఇటువంటి స్కూల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత చెడు మార్గాన్ని, అలవాట్లను విడనాడాలని పిలుపునిచ్చారు. అనుమతి లేని కెమికల్, ఫార్మా కంపెనీల పై ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు కటుకూరి సతీష్‌రెడ్డి, రూరల్ మండల నాయకులు మామిళ్ల కిరణ్, ఉపేందర్, సైదులు, అఖిల్, షహీమ్, శేఖర్, మండే నవీన్, సాయి, బెజవాడ వెంకన్న పాల్గొన్నారు.

## ఉద్యమానికి ఊపిరులూదిన బ్రాహ్మణపల్లి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సాయుధ తెలంగాణ పోరాటంలో బ్రాహ్మణపల్లి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉన్నది. బోనకల్ మండలంలో గల బ్రాహ్మణపల్లికి చెందిన అనేక మంది సాయుధ తెలంగాణ పోరాటంలో కీలక భూమిక పోషించడమే కాకుండా ఈ గ్రామం తెలంగాణ ఉద్యమ కేంద్రంగా పని చేసింది. తెలంగాణ సాయుధ పోరాటానికి నేతృత్వం వహించిన అప్పటి ఆంధ్ర మహాసభ నేత రావి నారాయణ రెడ్డి ఈ గ్రామాన్ని పలుమార్లు సందర్శించి ఉద్యమాన్ని ముందుకు నడిపేందుకు కృషి చేశారు. రావి నారాయణరెడ్డి అజ్ఞాత కాలంలో ఈ గ్రామంలోనే పలుమార్లు తలదాచుకున్నారు. ఉద్యమానికి నేతృత్వం వహించిన చండ్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి అనేక మంది ఆనాటి నాయకులు ఈ గ్రామం కేంద్రంగా ఉద్యమాన్ని నడిపించారు. గోపయ్య అనే సాయుధ పోరాట యోధున్ని అప్పటి నిజాం రక్కసి మూకలు హతమార్చిన తీరు అప్పట్లో కథలు కథలుగా చెప్పుకునే వారు. పోలీసులకు పట్టుబడిన నల్లమల గోపయ్యను దళ రహస్యాలు చెప్పమని నాయకుల జాడ కోసం హింసిస్తూ శరీరం నుండి రోజుకో భాగాన్ని తొలగిస్తూ అంతం చేశారని సమాచారం. గాదె మాధవ రెడ్డిది కూడా అదే పరిస్థితి. సాయుధ పోరాటంలో పాల్గొన్న ఆయనను వంచించి పిలిచి చాటు నుండి దెబ్బతీశారని చెబుతుంటారు.

## సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న పాలకులు

**కల్లూరి వెంకటేశ్వరరావు ధ్వజం**



**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలంగాణ సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ చరిత్రను వక్రీకరిస్తూ సొంతడబ్బా కొట్టుకొంటోందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు, రావులపల్లి రవికుమార్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక డివిజన్ పార్టీ కార్యాలయంలో అరుణ పతాకాన్ని రవికుమార్ ఎగురవేశారు. ఆ నాటి మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి అని, ఈ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని బలమైన ఉద్యమాలు నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, జమిందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమైన అలుపెరగని పోరాటాన్ని నిర్వహించారన్నారు. కేంద్రంలోని మోడి సర్కార్ ఈ పోరాటాన్ని హైజాగ్ చేస్తోందని, బిజేపి, ఆర్ఎస్, భజరంగ్ దళ్ వంటి మతతత్వ సంస్థల పాత్ర ఏ మాత్రం లేదన్నారు. ప్రజా,కార్మిక, రైతాంగ,రైతు కూలీల హక్కులు, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు తెలంగాణ సాయుధ పోరాటం ఓ దిక్సూచని, నాటి పోరాట పటిమను పునికిపుచ్చుకుని భవిష్యత్ తరాల్లో చైతన్యం నింపడమే కమ్యూనిస్టు కార్యకర్తల పాత్రని చెప్పారు. ప్రపంచ చరిత్ర లో సువర్ణాధ్యాయంగా నిలిచిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని విలీన దినోత్సవంగా ఎందుకు జరపలేక పోతున్నారో పాలకులు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అమరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలని, సాయుధ పోరాట నాయకుల పేర్లు ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని, వారు డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కన్వీనర్ మారెడ్డి శివాజీ అధ్యక్షతన జరిగిన వెంకటేశ్వరరావు, ఎస్‌విఎస్ నాయుడు, మహేష్, సీతారామరాజు, ఏఐటీయూసి పట్టణ కార్యదర్శి కంభంమెట్టు శ్రీనివాస్, గుంజా రామారావు, చాడ శోభన్‌బాబు, కొక్కిరేణి అశోక్, నారపొంగు ఏసు, ఉమాదేవి, కుమారి, నరేష్ నాయుడు, సూరిబాబు, సంతోష్, కార్తీక్, అజయ్, పవన్, సాయిరామ్, శివ, అనీల్ పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** క్రీడలను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు గుండా బ్రహ్మం పేర్కోన్నారు. మండల కేంద్రం లోని గౌతమి పాఠశాల విద్యార్థులకు దసరా సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందించిన క్రీడా కిట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభ ను వెలికితీసేందుకు అవసరమైన పోటీలకు మంత్రి శ్రీనివాస రెడ్డి సహకరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తో పాటు ట్రస్టు ద్వారా క్రీడలను ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మంత్రి కి రుణపడి ఉన్నట్లు వారు తెలిపారని పేర్కొన్నారు.

## శ్రీనగర్ పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దుతాం

**- రూ.50 లక్షలతో బతకమ్మ ఘాట్**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తి చేసి శ్రీనగర్ పంచాయితీని సుందరంగా తీర్చిదిద్దుతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీ దేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ గ్రామ పంచాయితీలో రూ.14.5లక్షల ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో పూర్తయిన రోడ్లు, డ్రైన్లను కూనంనేని ప్రారంభించారు. అనంతరం రూ.48 లక్షల ఎస్‌సిపి, ఎన్‌ఆర్‌ఇడిఎస్ నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి, రూ.50 లక్షలతో చేపట్టనున్న బతకమ్మ ఘాట్ ని నిర్మాణానికి మంగళవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. , ఇప్పటి వరకు వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు, ప్రధాన రహదారుల నిర్మాణాలు పూర్తి చేశామని, పెండింగ్ పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. అంతర్గత రోడ్ల సమస్యలను ముందుగానే గుర్తించి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని అన్నారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణం విషయంలో గతంలో నిర్లక్ష్యం జరిగిందని, పండుగ వేళ మహిళల ఇబ్బందులను పరిగణలోనికి తీసుకుని ఘాట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులకు సిఫార్సు చేడయం జరిగిందన్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## యూనిట్ల అనుమతులు నిర్ధిష్ట సమయంలోగా ఇవ్వాలి

**-టిజి ఐపాస్ కమిటీ సమావేశంలో కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో యూనిట్ల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి టిజి ఐ పాస్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన 25 యూనిట్లకు సంబంధించి వివిధ రకాల 57 అనుమతుల విషయమై అభ్యంతరాలను శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గ్రానైట్, రైస్‌మిల్లులు, క్రూడ్ పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర యూనిట్లకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందించాలన్నారు. అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా ఇవ్వాలన్నారు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తయితే ఖమ్మం కేంద్ర బిందువు అవుతుందన్నారు. డిగ్రీ కళాశాల, ఐటిఐలలో పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు సంబంధించి శిక్షణకు కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఏఏ పరిశ్రమలలో ఏఏ రకాల ఉపాధికి ఆస్కారం ఉన్నదో ఆ దిశగా మానవ వనరులను తీర్చిదిద్దాలన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల జీఎం సీతారాం, ఏడి మైన్స్ సాయినాథ్, ఆర్టీవో వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరాం, వివిధ శాఖల అధికారులు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్, ప్రధాన కార్యదర్శి గోపాలరావు పాల్గొన్నారు.

## 19న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 19 న కొత్తగూడెంలోని జిఎం కార్యాలయం నందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఏఐటియూసి నాయకులు. మంగళవారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియూసి ఆధ్వర్యంలో సత్తుపల్లి జెవిఆర్ (సమంత) ఫిట్ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌కి ముఖ్య అతిథులుగా ఏఐటియూసి సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరస్వామి, సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్లు హాజరై మాట్లాడారు. సిఅండ్‌ఎండి తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై వెంటనే సర్క్యులర్ విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2024 2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి దానిలో 35% శాతం లాభాల వాటా కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఈ నెల 19 న జిఎం ఆఫీస్ ముందు తలపెట్టిన మహాధర్నాలో సత్తుపల్లి జెవిర్ నుండి కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేవీఆర్ ఓసి జాయింట్ కార్యదర్శి ఆర్.భరణి, జెవిఆర్ ఓసి పిట్ కార్యదర్శి నర్సింహరావు, సీనియర్ నాయకులు బి.సుధాకర్, ఏసుపాదం, విజయ్ పాల్గొన్నారు.



## వైరా మున్సిపాలిటీలో పర్యటించిన శ్రీజ

**డంపింగ్‌యార్డ్‌కు 1.36 కుంటల స్థల సమీకరణ**



**ప్రజాపక్షం/వైరా:** అదనపు కలెక్టర్ వైరా మున్సిపాల్ ప్రత్యేక అధికారిని శ్రీజ మంగళవారం వైరా మున్సిపాలిటీలో పర్యటించారు. వైరా మున్సిపాలిటీకి ప్రతిష్టాత్మకంగా మారిన డంపింగ్‌యార్డ్ సమస్యను కొలిక్కి తీసుకొచ్చినట్లు సమాచారం. . వైరా రిజర్వాయర్ వద్ద తల్లాడ మండలం రెడ్డిగూడెం రెవిన్యూలో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డ్‌ను పరిశీలించి ఆ ప్రాంతం వాహనాలు అనుకూలంగా ఉండదని వైరా నది ప్రవహిస్తుంటే వాహనాలు ఎలా వెళతాయని ఇది అనుకూలంగా లేదని తెలిపారు. వైరా నది ప్రక్కన అస్తవ్యస్థంగా డంపింగ్ చేసిన వ్యర్ధపదార్థాల్లో నుంచి వస్తున్న దుర్వాసన గమనించిన శ్రీజ ఇలా వ్యర్ధపదార్థాలు ఇష్టానుసారంగా డంప్ చేస్తే క్రింద ప్రజలు ఇబ్బంది పడతారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతానికి వెళ్లగానే దుర్వాసన రావడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా వైరా మున్సిపాల్ కార్యాలయం ప్రక్కన ఉన్న హరిత భవనం నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన అదనపు కలెక్టర్ శ్రీజ ఎందుకు నిరుపయోగంగా ఉంచుతుఅన్నరని వివరాలను అడిగి తెలుసుకొని వాడుకలోకి తేవాలని ఆదేశించారు. వైరాకి ప్రభుత్వ పెట్రోల్ బంక్ మంజూరైందని, దానికి సంబంధించిన స్థల సేకరణ చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు.

## అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం/అశ్వాపురం:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లిపాక బంజరలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న అప్క శంకర్‌ని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అశ్వాపురం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పిల్లలకు క్రమ శిక్షణ, విలువలు, నాణ్యమైన విద్యను అందిస్తూ భావి భారత పౌరులకు తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య నారాయణ, కటిబోయినయిన కొండయ్య, ఇర్పా వెంకటేశ్వర్లు, కొమరం రమేష్, కోర్స మల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## గంజాయి నిర్మూలనకు జిల్లాలో ప్రత్యేక బృందాల ఏర్పాటు: ఎస్‌పి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో గంజాయి సహా నిషేధిత మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పికిరణ్ ఖరే తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూఇటీవల మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారం, సాగు విస్తరిస్తున్న పరిస్థితిని పరిగణలోకి తీసుకుని వాటిని అరికట్టేందుకు సమగ్ర వ్యూహరచనతో చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రతి సర్కిల్ పరిధిలో ఒక్కో ప్రత్యేక బృందాన్ని, అదనంగా భూపాలపల్లి టౌన్ పరిధిలో మరొక బృందాన్ని ఏర్పాటు చేసి, మొత్తం ఐదు ప్రత్యేక బృందాలను నియమించారని అన్నారు. ఈ బృందాలు తమ పరిధిలో గంజాయి వినియోగం జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవడం, సాగు జరుగుతున్న పొలాలను వెలికితీయడం, సరఫరా మార్గాలను అడ్డుకోవడం, వ్యాపార వలయాలను చేధించడం, గ్రామాల స్థాయిలో ప్రత్యేక ప్రచారాలు నిర్వహించి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను ప్రజలకు వివరించడం ద్వారా యువతను వాటి బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు కృషి చేయనున్నారని ఎస్పీ తెలిపారు.

## సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తోంది :పెరుగు కుమార్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ సమితి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్తూపాలు మాసభత్తిని వెంకట్ మల్లు, సింగు నరసయ్య, ధర్మారపు లాలయ్య స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని విమర్శించారు. సాయుధ పోరాటం అంటే హిందువులకు ముస్లింలకు జరిగిన గొడవలా చిత్రించి తాము లబ్ధి పొందాలని బిజెపి చూస్తోందని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని పెరుగు కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి పాల్గొంటారని తెలిపారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలి

ఎఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి శరత్




**ప్రజాపక్షం/రాయపర్తి :** ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదేళ్ల శరత్ అన్నారు. రాయపర్తి మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను సర్వే చేయడం తోపాటు మధ్యాహ్నం భోజనంను పరిశీలించడం,అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించడం జరిగింది. ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ మాట్లాడుతూ స్థానిక పాఠశాలలో సమస్య లను పరిష్కరించాలని ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను చేపట్టినప్పటికీ అవి పూర్తి కాలేదని ఆరోపించారు.మౌలిక సందుపాయాలు లేని కారణంగా ప్రభుత్వ పాఠశాలలో మంచినీరు మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు కూడా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/వరంగల్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు జరగబోయే సార్వత్రిక ప రీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్ తన ఛాంబర్‌లో సమన్వ య సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని మట్టేవాడ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్‌సికి సంబంధించి సెంటర్ను, అ లాగే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరేంద్రనగ ర్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9 నుండి 12 గంటల వ రకు ఎస్ఎస్‌సి పరీక్షలు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లనుడిఇఒ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప రీక్ష సెంటర్ల దగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహించాలని చెప్పారు.ఈ స మావేశంలో డి ఆర్ ఒ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి రం గయ్య నా యుడు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, అసిస్టెంట్ ఎక్జామ్ కంట్రోలర్ అరుణ, డీఎం హెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, పోస్టాఫీస్ సూపరింటెండెంట్, పోలీసు, సంబంధిత శాఖల అధికారులుపాల్గొన్నారు.

## ఎఐటియుసిని విమర్శించే అర్హత ఐఎన్‌టియుసికి లేదు: రమేష్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ఎఐటియుసిని విమర్శించే స్థాయి, అర్హత ఐఎన్‌టియుసి సంఘం కు లేదని, కార్మికులకు వాళ్లు చేసింది ఏమీ లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ ఎద్దేవా చేశారు. టికే6 ఇంక్లైన్ లోఎఐటియుసి గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ సెక్రటరీ పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలో కార్మికుల హక్కుల కోసం అనునిత్యం పోరాటం చేస్తూ, సమ్మెలు చేస్తూ, కార్మికుల హక్కులను సాధించిన ఏకైక సంఘం ఎఐటియుసి మాత్రమే అని అన్నారు. ఐఎన్‌టియుసి బైలాస్ లో సమ్మె నోటీసు ఇచ్చే అవకాశం లేని సంఘం కూడా ఎఐటియుసిగురించి మాట్లాడడం విడ్డూరంగ ఉందన్నారు. అలాంటి సంఘాలను కార్మికులు నమ్మరాదని,ఈనెల 22 న లాభాల బోనస్ గురించి మాట్లాడే దాంట్లో ఆహ్వానం లేని ఐఎన్‌టియుసి సంఘం ఎఐటియుసి గురించి మాట్లాడటం సిగ్గుసిగ్గు చేటని, భవిష్యత్తులో ఎఐటియుసి కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాట కార్యక్రమాలలో కార్మిక సోదరులకు భాగస్వాములై హక్కుల సాధనకై ముందుండాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఈనెల 19న జిఎం ఆఫీస్ ముందు జరిగే ధర్నాను కార్మిక సోదరుల ందరూ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, నూకలచంద్ర మౌళి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రాజన్న, మైనింగ్ స్టాఫ్ఇన్‌చార్జ్ టిఎల్ మూర్తి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ లు, షిఫ్ట్ ఇన్‌చార్జీలు, సేఫ్టీ, మైన్స్, టెంపుల్ కమిటీ చైర్మన్లు, కార్మికులు పాల్గొన్నారు.

## కొత్త బజార్ వైపు 4వ లైన్
# రైల్వే ప్లాట్‌ఫాం నిర్మించాలి

మానుకోటలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన
* ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సంఘీభావం




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** కొత్త బజార్ వైపు 4వ లైన్ రైల్వే ప్లాట్‌ఫాం నిర్మించాలని, 2014లో మంజూరైన కొత్త మరో ఆర్‌ఒబి నిర్మించాలని, కొత్త రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని, రైల్వే అండర్ పాస్ లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. అనంతరం సేఫ్టీ కమిషనర్ డిఆర్‌ఎంలను సిపిఐ ప్రతినిధి బృందం అడ్డుకున్నారు. రైల్వే పోలీసులు మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ మురళి ఈ ఆందోళనకు సంఘీభావం తెలిపారు. వాగ్వాదం అనంతరం రైల్వే సేఫ్టీ కమిషనర్ మరియు డిఆర్‌ఎమ్ లకు వినతి పత్రాలు సమర్పించారు. రైల్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కొత్త బజార్ వైపు రైల్వే ప్లాట్ఫారం నిర్మించాలని కొత్త రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని అండర్పాస్లను అభివృద్ధి చేయాలని రైల్వే ఓ వర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ స్థానిక శ్రీనివాస థియేటర్ సెంటర్లో నిరసన ఆందోళన నిర్వహించడం జ రిగింది. ఈ సందర్భంగా స్వయంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆందోళనకు సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానుకోట పర్యటనకు వచ్చిన సేఫ్టీ కమిషనర్ గారికి మరియు డిఆర్‌ఎం గారికి రైల్వే సంబంధిత సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన సిపిఐ బృందాన్ని అక్కడున్న రైల్వే పోలీసులు కలవకుండా అడ్డుకోనగా తీవ్ర వాగ్వాదం జరిగింది. వాగ్వాదం అనంతరం ఎట్టకేలకు రైల్వే సేఫ్టీ కమిషనర్ మరియు డిఆర్‌ఏలకు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా కేంద్రంలో ము ఖ్యంగా కొత్త బజార్ వైపు ప్రయాణికులకు ప్లాట్ఫాం లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన ప్లాట్ఫార్మ్ నిర్మించి కొత్త బజార్ ప్రయాణికులకు ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు మహిళలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెరుగుతున్న జనాభా మేరకు కొత్త ఎక్స్ప్రెస్ రైలకు హాల్టింగ్ ఇవ్వాలని ఎక్స్ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కొరివి రిక్వెస్ట్ దగ్గర ఉన్న అండర్పాస్ మరియు సిగ్నల్ కాలనీ దగ్గర ఉన్న అండర్ పాస్ ను మరమ్మతులు చేసి అభివృద్ధి చేయాలన్నారు 2014లోనే మంజూరైన నూతన ఆర్ఓబిని తక్షణమే నిర్మించాలని కోరారు ఈ సందర్భంగా స్పందించిన డిఆర్ఏ సమస్యలన్నీ పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చ రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, నక్క నాగార్జున , ఎండి మహమూద్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, తోట రమేష్, గార రవిచంద్రబోస్, డి రమేష్, బల్లెం శ్రీకాంత్, తోట రవి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో అభ్యాసన స్థాయి
# మెరుగ్గా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలి

గూడూరులోని మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ



**ప్రజాపక్షం/కమలాపూర్ :** విద్యార్థుల అభ్యాసన స్థాయి తక్కువగా ఉందని, అభ్యాసన స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు లోని పిఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలోని ఏడు, ఎనిమిది, పదో తరగతులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులను గణిత సబ్జెక్టుకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రి మిడ్లైన్ టెస్ట్ పరిశీలించారు. డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నా యా అని ఆరా తీశారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మె రుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పె రిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేరె ం ట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఇఒ శ్రీధర్, తదితరులతోపాటు పాఠశాలప్రిన్సిపల్ అనితా కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం

ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** సింగరేణిలో గతం కంటే రాజకీయ జోక్యం పెరిగిందని, దాంతో కార్మిక సమస్యల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. భూపాలపల్లి ఏరియా లోని కేటీకే 5 ఇంక్లైన్ లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొరిమి రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరిందని, స్ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన ఒప్పందాలకు సర్క్యులర్లు విడుదల చేయడంలో యాజమాన్యం జాప్యం చేస్తుందని మండిపడ్డారు. అట్లాగే స్ట్రక్చర్ మీటింగ్లో ఒప్పుకున్న ఒప్పందాలకు కార్మిక సమస్యలను పరిష్కరించకుంటేనే ఈనెల 12న జరగవ లసిన స్ట్రక్చర్ మీటింగ్ ను గుర్తింపు సంఘం బహిష్కరించిందని తెలిపారు. సింగరేణిలో వచ్చిన లాభాలకు కార్మికుల వాటా 35 శాతం ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి పైరవీలకు తావు లేకుండా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. మారు పేర్ల కార్మికు లకు వన్ టైం సెటిల్మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, సొంత ఇంటి పథకం అతి త్వరలో అమలు చేయాలని, కార్మికులకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ లో గుర్తింపు సంఘం కృషితో ఏర్పాటు జరుగుతుందని అన్నారు. కోల్ ఇండియా మాదిరిగా కార్మికులకు పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని, యాజమాన్యాన్ని గుర్తింపు సంఘం డిమాండ్ చేసిందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న సింగరేణిలో అన్ని జిఎమ్ ఆఫీసుల ముందు ధర్నాలకు పిలుపునిచ్చిందని కార్మికులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ ఎండి ఆసిఫ్ పాషా, రవి కుమార్, టెక్నీషియన్ ఇంచార్జ్, పి.నారాయణమూర్తి, రాజేందర్, కుమారస్వామి, నాగేంద్రబాబు, రాజేందర్, తిరుపతి రెడ్డి, ప్రకాష్, రాయ మల్లు, ఎస్.తిరుపతి, రమేష్, రామచందర్, ప్రవీణ్, శ్రీకాంత్ అఖిల్, వినయ్, రవీందర్ , చుక్కన, పిట్ కమిటీ మెంబర్స్, కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అమాయకులను మోసం చేయడంలో సైబర్ క్రైమ్ ప్రధానమైందని, దీనిని నివారించుటకు మనమందరం ముఖ్యంగా యువత అప్రమత్తంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో సైబర్ క్రైమ్ పై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి సిపి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ వీ రామచంద్రం, సైబర్ క్రైమ్ ఏసిపి కె.గిరి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్ పాల్గొన్న కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ సైబర్ నేరాలకు ఎవరు పాల్పడిన చట్ట ప్రకారం శిక్షించబడతారన్నారు. సైబర్ నేరాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ముఖ్యంగా ఇటీవల ఏఐ సాంకేతిక విధానం ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అమాయకులను దోచుకుంటున్నారన్నారు. యువత అమాయకంగా ఎవరిని నమ్మడం గాని, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు లోను కాకూడదని సిపి అన్నారు. ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ ఆపదలో ఉన్నామంటూ మనకు తెలిసిన ముఖాలు తగిలించుకొని సైబర్ నేరాలకు పాల్పడడం జరుగుతుందని యువత అటువంటి వాటిని ఎదుర్కొనే విధంగా అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు, సైబర్ నేరగాళ్లు మనకు తెలవకుండానే మన యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ తో అనుసంధానం చేసుకొని మనకు తెలవకుండా బ్యాంకులో ఉన్న డబ్బును దోసుకుంటున్నారని. మనకు తెలియని వారు, ఎవరైనా ఫోన్ చేసిన మెసేజ్ పెట్టిన, వెంటనే స్పందించవద్దని ఎవరైనా నేరాలకు పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయని. డ్రగ్స్, మత్తు పదార్థాలకు లోన్ కాకూడదని ప్రొజెక్టర్ ద్వారా సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ మారిన ఆధునిక కాలంలో అత్యంత భయంకరమైన నేరాలు జరుగుతున్నాయని ఇందులో ముఖ్యమైనది సైబర్ క్రైమ్ చాలా ప్రమాదకరమైందని ముఖ్యంగా యువత దీనిపై అవగాహన కలిగి ఉండే విధంగా ఈ సదస్సును ఏర్పాటు చేశామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రెహమాన్, వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, నార్కోటెక్ ఇన్స్పెక్టర్ సతీష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్క రైతుకూ యూరియా అందించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**ప్రజాపక్షం/మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. మంగళవారం మరిపెడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యూ రియా పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అద్విక్ కుమార్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్క రైతుకు యూరియా అందేలా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. వారికి నీడ, మంచి నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. యూరియా అమ్మకాల రిజిస్టర్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని గిరిపురంలో కేజీబీవీ బాలిక వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు హాస్టల్లోని కిచెన్ షెడ్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం సూచించిన విధంగా బ్రేక్ ఫాస్ట్,లంచ్, డిన్నర్, వైద్య పరీక్షలు ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడ సాంస్కృతి విభాగాలలో శిక్షణలో అందించాలని అన్నారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఎడిఎ విజయ్ చందర్,ఏవో వీరా సింగ్ ఉన్నారు.

# సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు



**ప్రజాపక్షం/ములుగు:** నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జునరావు ఆరోపించారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా ఉపాధ్యాయుల రిటైర్డ్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జునరావు హాజరై మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో సాయుధ పోరాటం చేసి నిజాం నియంత పాలన నుండి దొరల, భూస్వాముల అరాచకాల నుండి నాటి తెలంగాణను విముక్తి చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ సామాన్యులే సాయుధులై భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం, రాచరికం, భూస్వామ్య వ్యవస్థ మతోన్మాదంపై ఏకకాలంలో సాగిన ఉమ్మడి సమరమదని, నిజాం నిరంకుశానికి, భూస్వాముల అరాచకానికి రజాకార్ల రాక్షసకాండకు వ్యతిరేకంగా జరిగిన ఉధృత సాయుధ పోరాటం అది, సామాన్యులే సాయుధులై చేసిన ప్రతి ఘటన ఇది, రైతులు ఎదిరించి, విద్యార్థులు ఉద్యమించి, మాతృమూర్తులు నడుం బిగించి, అణిచివేతపై పేదవాడు తన కోపాగ్నినే అంకుశంగా ఎక్కుపెట్టిన చిరస్మరణీయ యుద్ధమదని, సామాన్యులే ఇంత త్యాగాలు చేసిన అరుదైన ఉద్యమమని చరిత్రకారులు చెబుతారు. అందుకే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భారతదేశ చరిత్రలో అపురూపమైన స్థానం దక్కించుకుందన్నారు. బిజెపికు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. నాలుగున్నర వేల కమ్యూనిస్టు అమరుల త్యాగాలతో ఎర్రబారిన తెలంగాణ నేల నిజాం నిరంకుశ పాలనను కూలదోసింది కమ్యూనిస్టులేనన్నారు. పటేల్ సైన్యం కాదు తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయ్యిందని, పటేల్ సైనిక చర్య వలద కాదని, 10లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి 3 వేల గ్రామాలను విముక్తి చేసింది కమ్యూనిస్టులేనన్నారు. పటేల్ చీకటి ఒప్పంద ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి, తెలంగాణ సాయుధ పోరాటాన్ని, అమరవీరులను స్మరించుకుందామన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని, అమరుల జీవిత చరిత్రలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలుగా చేర్చాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆసంట ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గండ రామకృష్ణ, వాజేడు మండల కార్యదర్శి నీలబోయిన రవీందర్, వెంకటాపురం రైతు సంఘం నాయకులు కట్లరాజు,దబ్బకట్ల జనార్ధన్, జి గంగాధర్, పా ల్గొన్నారు.

# రీల్



## నవంబర్ 7న 'జటాధర' విడుదల


సుధీర్ బాబు, బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రధా న పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. ఈ ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. మూవీ మేకర్స్ తాజాగా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. జటాధర సినిమాను నవంబర్ 7న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా తో పాటు దివ్యా ఖోస్లా, శిల్పా శిరోధ్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్ లాంటి అద్భుత తారాగణం స్క్రీన్‌పై కను విందు చేయనున్నారు. ప్రేరణ అరోరా మాట్లడుతూ రుస్తమ్ తర్వాత జీ స్టూడియోస్‌తో మరో సారి కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా గ్లోబల్ లెవెల్‌లో ప్రజెంట్ చేస్తున్నాం. ఇది ఎమోషనల్‌గా , విజువల్‌గా రేర్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది అన్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా ప్రెజెంట్ చేస్తున్న జటాధరను ఉమేష్ కుమార్ బన్సాల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింఘాల్, నిఖిల్ నందా ప్రొడ్యూస్ చేస్తున్నారు. అకాష్ కేజ్రీవాల్, కుస్సుం అరోరా కో ప్రొడ్యూసర్స్. దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్, భావిని గోస్వామి సూపర్‌వైజింగ్ ప్రొడ్యూసర్‌గా వర్క్ చేస్తున్నారు




## చిరంజీవిని కలిసిన రాంగోపాల్ నాయుడు

కీర్తి చక్ర అవార్డు గ్రహీత మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు చిరంజీవిని కలిశారు. ఆయన అసాధారణ ధైర్యసాహసాలకు రాష్ట్రపతి చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. ఆయన తన ఆనందాన్ని, మేజర్ ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు ఆశీర్వాదాలను చిరంజీవి అందించారు.

## ఓజీ' గీతం 'గన్స్ ఎన్ రోజెస్' విడుదల



పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఓజీ సినిమా నుంచి తాజాగా మరో పాటను విడుదల చేశారు. 'గన్స్ ఎన్ రోజెస్' అనే పాటను జన ముందుకు తీసుకువచ్చారు. థమన్ సంగీతం అందించారు. గ్యాంగ్ స్టార్ మాఫియా నేపథ్యంలో తెరెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ ను త్వరలోనే విడుదల చేయనున్నారు. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తోంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు కేవలం పదిరోజుల సమయం మాత్రమే ఉండటంతో ఆఘమేఘాల మీద పోస్ట్ ప్రొడక్షన్ పనులు నిర్వహిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి తదితరులు నటిస్తున్నారు. రవి కె చంద్రన్ , మనోజ్ పరమహంస అద్భుతమైన విజువల్స్, నవీన్ నూలి ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.



ప్రియాంక అరుళ్ మోహన్

## ఖాళీ సమయంలో పవన్ కళ్యాణ్ బుక్స్ గురించే మాట్లాడతారు

పవన్ కళ్యాణ్ సరసన ఓజీ సినిమాలో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్ పాత్రికేయులతో ముచ్చటించింది. ఓజీతో దాదాపు రెండున్నరేళ్ల ప్రయాణం నాది. ఈ ప్రయాణాన్ని ఎప్పటికీ మరిచిపోలేను. పవన్ కళ్యాణ్ తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఓజీ సినిమాలో కణ్మని పాత్ర చేయడం మరింత అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పటిదాకా నేను చేసిన పాత్రల్లో కణ్మని నాకు చాలా ఇష్టమైన పాత్ర. ఈ పాత్రకి నా మనసులో ఎప్పటికీ ప్రత్యేక స్థానముంటుంది. పవన్ కళ్యాణ్ తో పని చేయడం అనేది ప్రతిరోజూ అదృష్టమే. ఆయన నుంచి ఎన్నో నేర్చుకున్నాను. పవన్ కళ్యాణ్ జెంటిల్ మేన్. అందరినీ సమానంగా చూస్తారు. ఆన్ స్క్రీన్ లో ఆఫ్ స్క్రీన్ లో ఆయన రియల్ హీరో. మూవీ అనౌన్స్ మెంట్ అయిన తర్వాత డైరెక్టర్ నాకు ఈ కథ వినిపించారు. కథ నాకు చాలా నచ్చింది. వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించాను. ఇది 198090లలో జరిగే కథ. పాత్రను మలిచిన తీరు కానీ, ఆహార్యం కానీ అప్పటికి తగ్గట్టుగానే ఉంటుంది. కణ్మని ఒక ఇన్నోసెంట్ స్వీట్ గర్ల్. గంభీర పాత్రతో గాఢమైన ప్రేమలో ఉంటుంది. గంభీర జీవితాన్ని మలుపు తిప్పే పాత్ర కణ్మని. 'సువ్వి సువ్వి'నే. ఈ పాటను అందరికీ వినిపించాలని ఎంతగానో ఎదురుచూశాను. విడుదల తర్వాత అందరికీ సాంగ్ నచ్చడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. పవన్ కళ్యాణ్ షూటింగ్ ఖాళీ సమయంలో ఎక్కువగా పుస్తకాల గురించి మాట్లాడతారు. ఆయన చదివిన కథలు, నవలల గురించి చెప్తారు. చరిత్ర గురించి మాట్లాడతారు. అప్పుడప్పుడు సినిమాలు, రాజకీయాల గురించి కూడా మాట్లాడుతుంటారు. ముఖ్యంగా ప్రజల గురించి ఎక్కువ మాట్లాడతారు. సన్నివేశం షూట్ చేయడానికి ముందు దర్శకుడు, నటీనటులతో పవన్ కళ్యాణ్ చర్చిస్తారు. సినిమాకి ఉపయోగపడే పలు గొప్ప సూచనలు ఇస్తుంటారు. నటుడిగా కూడా ఆయన తన పాత్రను చాలా సులభంగా చేస్తుంటారు. పవన్ గారి నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. సినిమాలో యాక్షన్ అనేది ఒక భాగం మాత్రమే. బలమైన కథ ఉంది. ఫ్యామిలీ డ్రామా కూడా ఉంది.సీన్ ఎలా తీయాలి, నటీనటుల నుంచి ఎలాంటి నటన రాబట్టుకోవాలి.. ఇలా ప్రతి విషయంపై ఆయనకు స్పష్టత ఉంది. నా క్యారెక్టర్, లుక్ బాగున్నాయంటే దానికి కారణం సుజీత్ గారే.

## కీరవాణితో పోల్చడం ఆనందాన్నిచ్చింది

మిరాయ్ సంగీత దర్శకుడు హరిగౌర



మిరాయ్ సినిమా సక్సెస్ ఫుల్‌గా నడుస్తున్న నేపథ్యంలో ప్రధానంగా సంగీతానికి, రీ రికార్డింగ్‌కు మంచి పేరు వచ్చింది. ఈ తరుణంలో సంగీత దర్శకుడు హరి గౌర విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు. హనుమాన్ తరువాత మిరాయ్ రెండు బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా హిట్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సక్సెస్ వచ్చినప్పుడు సినిమా కోసం పడ్డ కష్టం మర్చిపోతాం. మా నిర్మాత, దర్శకుడు, హీరో, టీమ్ అందరం చాలా హ్యాపీగా ఉన్నాం.కార్తీక్ చాలా అద్భుతమైన పిక్చర్ తీశారు. ఆ పిక్చర్ నన్ను మ్యూజిక్ ఇవ్వడానికి ఇన్‌స్పైర్ చేసింది. సినిమా చూస్తున్నప్పుడే ఇంటర్నేషనల్ స్టాండరడ్స్‌కి దగ్గరగా ఉందనిపించింది.చాలా కాంప్లిమెంట్స్ వచ్చాయి. ఫోన్ కంటిన్యూగా రింగ్ అవుతూనే ఉంది. అందరికీ మ్యూజిక్ చాలా నచ్చింది. ఆడియన్స్ థియేటర్‌లో గ్రేట్ మ్యూజిక్ ఎక్స్‌పీరియన్స్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.ప్రతి పాత్రకి వెయిటేజ్ ఉం ది. ప్రతి పాత్ర గొప్ప మ్యూజిక్ ఇవ్వడానికి ఇన్‌స్పైర్ చేసింది. ఇందులో మిరాయ్ ఆయుధానికి లార్డ్ శివ్ బ్యాక్‌గ్రౌండ మ్యూజిక్ (బిజి) ఉపయోగించడం జరిగింది. శ్రీ రాములవారి ఆయుధం అయినప్పటికీ దానికి పినాక అనే పేరు ఉంది. ఆస్ఫూర్తితో బ్యాక్ గ్రౌండ మ్యూజిక్ చేయడం జరిగింది.స్టోరీని దృష్టిలో పెట్టుకుని మ్యూజిక్ స్కోర్ కూడా రాయడం జరిగింది. ఈ సినిమా రాములవారి పోర్షన్ చేయడానికి దాదాపు 10 డేస్ పట్టింది. అందు లో చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. అవన్నీ కూడా పవర్‌ఫుల్‌గా ప్రెజెంట్ చేయడానికి టైమ్ పట్టింది. ఈ సినిమా కోసం రకరకాల జానర్స్‌ని వాడడం జరిగింది. ఇంటర్వల్ బ్యాంగ్‌లో నాలుగు జానర్స్‌లో సౌండ్‌ని మిక్స్ చేసి ప్రెజెంట్ చేసే అవకాశం రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. వైబ్ వుంది సాంగ్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.. అది సినిమాలో లేకపోవడం అంటే అంతా టీమ్ డెసిషన్. సినిమాకి ఏది అవసరమో అది చేయడమే కరెక్ట్. మేమందరం కలిసి తీసుకున్న నిర్ణయం అది. కీరవాణి లాంటి లెజెండరీ కంపోజర్‌తో పోల్చడం నాకు ఒక భయాన్ని తీసుకొస్తుంది. భవిష్యత్తులో తెలిసో తెలియక ఏదో ఒక చిన్న తప్పు చేసిన అది నాకు పెద్ద అపవాదాన్ని తీసుకొచ్చి పెడుతుంది. ఆయనతో పోల్చడం ఆనందాన్ని ఇచ్చినప్పటికీ అదే సమయంలో భయాన్ని కూడా ఇస్తుంది. కన్నడలో చార్మినార్‌తో మంచి హిట్ వచ్చింది. అయితే తెలుగులో ప్రూవ్ చేసుకోవడానికి ఇక్కడికి వచ్చాను. తుంగభద్ర, డియర్ మేఘ, గాలివాన అలంటి సినిమాలు చేశాను.ప్రశాంత్ వర్మ హనుమాన్ సినిమాకి పనిచేసే అవకాశం వచ్చింది. ఫస్ట్ పూలమ్మె పిల్ల సాంగ్ ఇచ్చాను. ఆయనకి నచ్చింది. తర్వాత ఆయన సినిమా చూపించారు. నేను చేసిన స్కోర్ చాలా నచ్చింది. ఆ సినిమా విజయం గొప్ప నమ్మకాన్ని ఇచ్చింది.తేజ మళ్లీ మిరాయ్ సినిమా చేసే అవకాశం ఇచ్చారు. ఈ మొత్తం జర్నీలో మెల్లమెల్లగా నమ్మకాన్ని బిల్డ్ చేసుకుని రావడం ఆనందాన్ని ఇచ్చింది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీలోనే నాలుగు ప్రాజెకట్స్ చేస్తున్నాను.

## అంతర్గత స్థానిక తాత్కాలిక బదిలీలకు అనుమతి

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అంతర్గత స్థానిక తాత్కాలిక బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఖాళీగా ఉన్న పోస్టుల్లోనే తాత్కాలిక బదిలీలు చేపట్టనుంది. డిప్యూటేషన్ పద్ధతిపైన రెండు సంవత్సరాలు, ఆ తర్వాత మరో ఏడాది పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిఒ 317, జిఒ 46 అంశాలపైన మంత్రివర్గ ఉప సంఘం పలు దఫలు సమావేశాలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, శాఖాధిపతులతో పలు దఫలు చర్చించారు. మంత్రివర్గ ఉప సంఘం నివేదిక, సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక అంతర్గత స్థానిక బదిలీలకు అనుమతినిచ్చింది. ఈ బదిలీలను శాశ్వత బదిలీలుగా పరిగణించరాదని, కాలపరిమితి ముగిసిన వెంటనే తిరిగి స్వస్థల కేడర్‌కు వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అయితే ఒక ఉద్యోగి ఒక సారి తాత్కాలిక బదిలీ సౌకర్యాన్ని పొందితే మళ్లీ బదిలీలకు దరఖాస్తు చేసుకునే అర్హత ఉండబోదు. పదోన్నతి పొందినవారితో పాటు ఇతర శిక్ష కాలాన్ని ఎదుర్కొన్న వారు కూడా తాత్కాలిక బదిలీల కు అర్హులు కాదని ఉత్తర్వుల్లో పొందుపరిచారు.

## సూక్ష్మ బీర్ల తయారీ యూనిట్ ఏర్పాటు

# నోటిఫికేషన్ రద్దు చేయాలి

### ఎఐవైఎఫ్ డిమాండ్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మైక్రో బ్రేవరీల (సూక్ష్మ బీర్ల తయారీ యూనిట్) ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం డ్రగ్స్ ను కట్టడి చేస్తానంటూనేఇంటి వద్దకే డ్రాఫ్ట్ బీర్ పాలసీ నిర్ణయం తీసుకోవడం సిగ్గు చేటాన్నారు. మైక్రో బ్రేవరీల ఏర్పాటును నోటిఫియేకేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లిలోని అబ్కారీ కార్యాలయంలో రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జాయింట్ కమిషనర్ ఖురేషికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్రలు మాట్లాడుతూరాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టిసియూఆర్)తోపాటు కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ , ఆదిలాబాద్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధి.....టిసియూఆర్ పరిధిలోని జిహెచ్‌ఎంసితో పాటు బోడుప్పల్, జవహర్ నగర్, ఫీర్జాదిగూడ, నిజాంపేట, బడంగ్ పేట, బండ్లగూడ జాగీర్, మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్లలో ఎక్సైజ్ శాఖ ద్వారా మైక్రో బ్రేవరీల ఏర్పాటు నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.మైక్రో బ్రేవరీల ఏర్పాటు వల్ల విద్యార్థులు, యువతపై సామాజిక ప్రభావం, మద్యం అధిక వినియోగం, హింస, అశాంతి, నియంత్రణ లేకపోవడం, ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికే రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు ఉన్నాయని, మైక్రో బ్రేవరీలు కార్పొరేషన్ స్థాయిలో ఏర్పాటు అయితే ఇప్పటికే గల్లీకో వైన్ షాప్, వందలాది బెల్ట్ షాపులు ఉన్న పరిస్థితుల్లో ఈ బీర్ల తయారీ వల్ల చిన్న చిన్న కిరాణా షాపుల్లో సైతం బీర్ల అమ్మకాలు జరపడంతో పాటు దుకాణాదార్లు అత్యాశకు పోయి బీర్లను కల్తీ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఈ లీజుదార్లు సిండికేట్‌గా మారి ఆయా ప్రాంతాల్లో వీళ్లు తయారు చేసే బీర్లనే అమ్మే విధంగా అక్రమ రిటైల్ షాప్ లను నడిపే అవకాశాలు ఉన్నాయని,దీంతో తెలంగాణలో మద్యం ఏరులై పారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. . ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రెవెన్యూ కోసం ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టే ఈ మైక్రో బ్రేవరీల నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాల కృష్ణ,శివకుమార్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, కళ్యాణ్,మధుకర్, వెంకటేష్, రాజ్ కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నాటికి ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

64.475 హెక్టార్ల భూమిలో టౌన్‌షిప్ ప్రాజెక్ట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని అని ఆయన అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో విజయన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను సమన్వయం చేయడానికి కలెక్టర్ చైర్‌పర్సన్‌గా, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ టౌన్‌షిప్ ప్రాజెక్ట్ కన్వీనర్‌గా జిల్లా సమన్వయ కమిటీని ఏర్పాటు చేసినట్లు సిఎం తెలిపారు. ముఖ్యమంత్రి విపత్తు సహాయ నిధులను వయనాడ్ పునరావాసం కోసం ఉపయోగించలేదనే ఆరోపణలపై ప్రతిపక్షం అడిగినప్పుడు, విజయన్ అలాంటి వాదనల గురించి తనకు తెలియదని అన్నారు. తాము జనవరి 2026 నాటికి ఇళ్లను అప్పగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. గత సంవత్సరం జులై 30న వయనాడ్‌లోని ముందక్కై, చూరల్‌మల ప్రాంతాలలో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు. రెండు ప్రాంతాలు దాదాపు తుడిచిపెట్టుకుపోయాయి.

## ఆలోచించండి

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీలు వేస్తున్నారని, ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ శాసనసభ నియోజకవర్గంలోని తిరుమల గిరి ( సాగర్) మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించామని, ఈ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేశామని, మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా, అందులో 12 వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించామని వివ రించారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూల ంగా ఉండగా, 4 వేల ఎకరాలు పాసు పుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎ కరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి, వారి పాసు పుస్తకాలను రద్దు చేశామని, అలాగే వీరికి రైతు భరోసా, రైతు భీమా కూడా రద్దు చేశామని తెలిపారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఆదిలాబాద్ నాయకులు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ నాయకుల ఘర్ వాపసి షురూవైంది. మంగళవారం హైదరాబాద్‌లో పలువురు ఆదిలాబాద్ జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీమార్కెట్ కమిటీ ఛైర్మన్ సంజీవరెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరారు. టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ విలీన దినోత్సవేడుకలను జరుపుకోవడం కాంగ్రెస్ పార్టీ గర్వపడుతుందని టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎప్పటీ మాదిరిగానే గాంధీభవన్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో విలీన దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నామని ఆయన వెల్లడించారు. . విలీనదినోత్సవంపై బిజెపి ప్రజలను అయోమయానికి గురి చేసి రాజకీయ లబ్ది పొందేందుకు యత్నిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడింది కాంగ్రెస్ పార్టీ అని ఆనాడు బిజెపిలు, బిఆర్‌ఎస్‌లు ఎక్కడ ఉన్నాయని, వాళ్లకు మాట్లాడే అధికారం ఎక్కడిది అని ప్రశ్నించారు. నెహ్రూ సారథ్యంలో పటేల్ ఆపరేషన్ పోలో నిర్వహించి తెలంగాణ ను భారతదేశలో కలిపారన్నారు. బిజెపి బిఆర్‌ఎస్‌లు ప్రతి దానిలో రాజకీయ లబ్ధి పొందాలనుకునే పనిలో ఉన్నాయని, వారు ఎన్ని కుయుక్తులు పన్నిన ప్రజలు నమ్మరనిమహేశ్ కుమార్ పేర్కొన్నారు.

## త్వరలో కిషోర బాలికా సంఘాలు : మంత్రి సీతక్క




**ప్రజాపక్షం/హైదరాబాద్:** మహిళా స్వయం సహాయక బృందాల తరహాలోనే త్వరలోనే 'కిశోర బాలిక' సంఘాలను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రకటించారు. కౌమార బాలిక సంఘాల ఏర్పాటుతో ఎన్నో సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చన్నారు. 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ దశలో సరైన మార్గదర్శకం చేస్తే కౌమార బాలికలు సమాజానికి దారిదీపమవుతారన్నారు. హైదరాబాద్‌లోని జ్యోతి రావు పూలే ప్రజా భవన్‌లో ' కౌమార బాలికల భద్రత, ఆరోగ్యం, పోషణ, సాధికారత అంశాల'పై ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమాన్ని మంత్రి సీతక్క మంగళవారం ప్రారంభించారు. సర్ప్, మహిళాశిశు అభివృద్ధి శాఖ, యూనిసెఫ్ ఆధ్వర్యంలో డిఆర్‌డిఒలు, అదనపు డిఆర్‌డిఒలు, డిడబ్ల్యుఒల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బాల్యవివాహాలు, చదువు మానేయడం,రక్తహీనత, పోషక లోపం, వేధింపులు వంటి అనేక సవాళ్లను కౌమార దశలో బాలికలు ఎదుర్కొంటున్నారని ఆవేనద వ్యక్తం చేశారు. ప్రతి బాలికకు అవకాశాలు కల్పించడమే నిజమైన సాధికారత అని స్పష్టం చేశారు. డిఆర్‌డిఒలు, డిడబ్ల్యుఒలు ఈ సంఘాల ఏర్పాటులో భాగస్వాములు కావాలని, ఇలాంటి సంఘాల ద్వారా బాలికల సమస్యలను గుర్తించి, అవగాహన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాల బాలికల సమస్యలు వేర్వేరుగా ఉంటాయని, వాటి స్వభావానుసారం నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా అధికారులు ఈ సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్ప్ సిఇఒ దివ్య దేవరాజన్, అదనపు సిఇఒ కాత్యాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జి.సృజన, యూనిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్, కౌమార,యువజన అభివృద్ధి అధికారి ఎం. మురళీకృష్ణ, తరుణి సంస్థ చైర్‌పర్సన్ మమత రఘువీర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 5.15 లక్షల మంది కౌమార దశ బాలికలను గుర్తించారు.

## పోరాటంగా చిత్రీకరణ

(మొదటి పేజీ తరువాయి)

మారలేదని విమర్శించారు. మానవ సంబంధాలు విధ్వంసం అవుతుండడం ఆందోళనకారమన్నారు. పాశం యాదగిరి మాట్లాడుతూ హోం మంత్రి అమిత్ షాకు తెలంగాణ పోరాట చరిత్ర తెలియదన్నారు. వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ.. భూస్వాములు, నిజాం అరాచకాల పైన బడుగువర్గాలు జరిపిన పోరాటం మరువలేనిదన్నారు. శ్రమ దోపిడీపైన అసమాన పోరాటం జరిపారని గుర్తు చేశారు. సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. హైద్రాబాద్ పై నిష్పక్షపాతమైన చరిత్రను రాయాల్సి ఉందని, బందగీ చరిత్రను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ కందుకూరి రమేష్ మాట్లాడుతూ మరుగున పడుతున్న చరిత్రను యువతకు అందించేందుకు ఎఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం పునః సమీక్ష పేరిట సెమినార్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆక్టివిస్ట్ అచ్యుత సునీత మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. అంతకు ముందు సంగిశెట్టి శ్రీనివాస్ రాసిన ' సింగార వేలు ' పుస్తకాన్ని వారు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కొండా నాగేశ్వర్ రావు, ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్, ఎఐఎస్‌ఎఫ్ ఓయూ అధ్యక్షులు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య, రైతు స్వరాజ నాయకులు కన్నెగంటి రవి, వివిధ విద్యార్థి సంఘాల నేతలు ఆర్.ఎన్. శంకర్, కాంపల్లి శ్రీనివాస్, ఆర్.ఎల్. మూర్తి, ఎస్. నాగేశ్వర్ రావు, బట్టు వెంకటేశ్వర్లు, తాళ్ల అజయ్, కలకోటి ఉదయ్, ఎన్ సుమంత్, నామ సైదులు, వేదాంత్, అశ్వన్, ఆన్సర్, రాకేష్, మొగిలిపాక నవీన్, పరిశోధక విద్యార్థులు సునీల్, చరణ్, వినోద్, దుబ్బ రంజిత్, బండి శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, నిఖిల్, వెంకటేష్, విద్యార్థులు సుశాంత్, నెల్లి శివ, జీల మహేష్, భాను, కార్తీక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president Palla Venkat Reddy, Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, Editor : Makkena Subbarao, E-mail : editorprajapaksham@gmail.com